ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

మంగళవారం 28, ఏప్రిల్ 2026 16 పేజీలు

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త : పెట్రోల్, డీజిల్ కొరత కారణంగా వాహనదారులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. అయినప్పటికీ అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుంది. గత మూడు రోజులుగా ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పెట్రోల్,డీజిల్ కొరత కారణంగా ప్రజలు ఇబ్బందులు గురవుతున్నా ఆ సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు

2వ పేజీలో...

డీజిల్, పెట్రోల్ కొరతతో.. ఇక్కట్లు!

బంకుల ముందు కిలోమీటర్ల కొద్దీ నిలిచి ఉంటున్న వాహనాలు

ఖమ్మం నగరంతోపాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అనేక ప్రాంతాలలోని బంకులలో పెట్రోల్, డీజిల్ కొరకు వాహనదారులు కిలోమీటర్ల కొద్దీ కిలో నిలుచుని ఉంటున్నారు. వాహనాలను బంకుల ముందు నిలిపి ఉంచుతున్నారు.

ఆందోళన వ్యక్తం చేస్తున్న ప్రజలు, వాహనాల యజమానులు

డీజిల్ కొరత కారణంగా చార్జీలను పెంచుతున్న ఆటోవాలాలు

అత్యవసరమైతే తప్ప వాహనాలను బయటకు తీయని ప్రజలు

కృత్రిమ కొరతే నంటున్న అధికారులు

ప్రత్యామ్నాయ చర్యలు చేయని వైనం

పాలక ప్రభుత్వాలపై మండిపడుతున్న సాధారణ ప్రజానికం

డీజిల్, పెట్రోల్ కొరతతో నిత్యవసర ధరలు పెరుగుతాయని భయాందోళనలో ప్రజలు

నిరుపేదకు దన్నుగా.. జలగం రంగ ప్రవేశం

పేరుకున్న దశాబ్దాల సమస్యలపై స్పందన

పరిష్కార దిశగా క్షేత్రస్థాయి పర్యటన

పాలకులు ప్రజా సమస్యలపై స్పందించాలి

అశ్వారావుపేట భూపట్టాల పంపిణీ ప్రధాన ఎజెండా

చెక్‌డ్యాంల్లో ఇరిగేషన్ అవినీతిపై అధ్యయనం

పెదవాగు పునరుద్ధరణ కోసం సంఘటిత పోరు

ఆయన రాకకోసం అంతా ఎదురుచూపులు

2వ పేజీలో...

స్వామినారాయణ్ స్థలాలకోసం జగన్‌తో జలగం(ఫైల్)

అశ్వారావుపేట/ప్రభాతవార్త

సరిగ్గా ఇప్పటికి మఫ్ఫయ్యేళ్ళు దాటాయి. యుగమొక క్షణంలా కాలం గిర్రున తిరిగింది. అది 1994 సంవత్సరం. ఆ ఏడాది నవంబర్లో జరిగిన సాధారణ ఎన్నికల తర్వాత మాజీ మంత్రి జలగం ప్రసాదరావు దాదాపు ప్రత్యక్ష రాజకీయాలకు దూరమయ్యారనే చెప్పాలి. డైనమిక్ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు తనయునిగా

ఖమ్మం జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన దివాకర

ఖమ్మం ఏప్రిల్ 27, ప్రభాత వార్త :

ఖమ్మం జిల్లా కలెక్టర్ గా దివాకర టి.ఎస్. సోమవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన

2వ పేజీలో...

డీజిల్, పెట్రోల్ కొరతతో ఇక్కట్లు

మొదటి పేజీ తరువాయి..

అనేక రకాలుగా ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కిలోమీటర్ల పొడవున వాహనాలు నిలిచి పోయాయి. బంకుల ముందు బారులు తీరిన వాహనాలు. పెట్రోల్ డీజిల్ కొత్త కారణంగా ప్రజలు ఆందోళన చెందుతున్నారు ఇరాన్, అమెరికా యుద్ధం కారణంగా ఇప్పటికే గ్యాస్ కొరత ఏర్పడింది.దాని వలన ప్రత్యక్షంగా ఇబ్బందులు పడుతున్న ప్రజలకు పెట్రోల్, డీజిల్ రూపంలో మరో ఇబ్బందులు ఏర్పడ్డాయి ముఖ్యంగా డీజిల్ దొరకకపోవడంతో ప్రతి పెట్రోల్ బంక్ ముందు లారీలు, అంబులెన్స్ లు,ప్రైవేటు బస్సులు కార్లు,ఆటోలు బారులు తీరి ఉంటున్నాయి. అదేవిధంగా పెట్రోల్ కొరత కారణంగా ద్విచక్ర వాహనాలు, కార్లు కిలోమీటర్ల కొద్దీ బంకులు ముందు బార్లు తీరి ఉన్నాయి పెట్రోల్, డీజిల్ ఎప్పుడు వస్తుందో తెలియక గంటల కొద్దీ వాహనదారులు వేచి చూస్తున్నారు. గ్రానైట్ వాహనాలు ఇతరత్రా వస్తువులను రవాణా చేసే లారీలు పెద్ద సంఖ్యలో ఖమ్మం బైపాస్ రోడ్ లో బార్లు తీరి ఉన్నాయి. ఈ పరిస్థితి ఎప్పటి వరకు ఉంటుందో నని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు ఎన్ని రకాలుగా ఇబ్బందులు పడుతున్న కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కానీ రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి సర్కార్ గాని ఎలాంటి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ముఖ్యంగా వాహనదారులు తీవ్రస్థాయిలో ఆగ్రహం చెందుతున్నారు ఒకవైపు మండుతున్న ఎండలు మరోవైపు డీజిల్ పెట్రోల్ కొరత కారణంగా ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు.జిల్లా అధికార యంత్రాంగం కూడా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు ఉన్నవి కొన్ని బంకులలో పెట్రోల్,డీజిల్ అందుబాటులో ఉందనే విషయం తెలిస్తే చాలు వందల సంఖ్యలో వాహనాదారులు అక్కడికి వెళ్తున్నారు. వాహనాలు కిలోమీటర్ల పొడవు ఉండటం ఒక భాగం అయితే క్యాన్లు,బాటిలలో పెట్రోల్, డీజిల్ ను నిల్వ ఉంచుకోవడం కోసం మరికొంతమంది ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు తద్వారా కూడా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.ఇది ఇలా ఉండగా పెట్రోల్, డీజిల్ లేని కారణంగా వాహనాలు రోడ్లపైనే నిలిచిపోతున్నాయి. దీంతో కూడా సంబంధిత వాహన యజమానులు నరకయాతన పడుతున్నారు. మరి కొంతమంది అయితే ద్విచక్ర వాహనాలను బయటకు తీయడం లేదు. కార్లను కూడా అత్యవసరమైతే తప్ప రోడ్లపైకి తీసుకురాని పరిస్థితి ఉంది , మరోవైపు ఇది కేవలం కంపెనీల యాజమాన్యాలు కొరత మాత్రమేనని ప్రచారం జరుగుతున్నది. పెట్రోల్, డీజిల్ ధరలను పెంచే ఉద్దేశంతో ఆయా కంపెనీలు కృత్రిమ కొరతను సృష్టిస్తున్నాయని, వాటి నివారణకు చర్యలు తీసుకుంటున్నామని ప్రభుత్వ పెద్దలు చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో మాత్రం మార్పు కానరావడం లేదు.ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో తీవ్రమవుతున్న ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులు డిమాండ్ చేస్తున్నారు. అయినప్పటికీ పాలక ప్రభుత్వాలకు చీమకుట్టినట్లయినా లేదని వారు మండిపడుతున్నారు. పెరుగుతున్న చార్జీలు..ఆందోళనలో ప్రజలు.. డీజిల్ కొరత కారణంగా ఆటో చార్జీలు పెరిగాయి. కొంతమంది ఆటో డ్రైవర్లు తమ ఇష్టానుసారంగా అధిక చార్జీలను వసూలు చేస్తున్నారు. మూడు రోజుల క్రితం వరకు ఆటో చార్జీ 20 రూపాయలు ఉంటే ఇప్పుడు 40 నుండి 50 రూపాయలు వసూలు చేస్తున్నారు ఇదేమి అని అడిగితే డీజిల్ దొరకట్లేదని సమాధానం చెబుతున్నారు. ఇష్టమైతే ఎక్కండి లేదంటే వెళ్ళండి అనే ట్రైపులో ఆటో డ్రైవర్లు మాట్లాడుతున్నారని పలువురు పేర్కొంటున్నారు. మరోవైపు గ్యాస్ కొరత కారణంగా హోటల్లో టిఫిన్ చధరలను పెంచారు. వీటి కారణంగా ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఈ అధిక చార్జీలు మరో భారం అవుతున్నాయి అంతేకాకుండా ప్రైవేటు వాహనాల యజమానులు కూడా తమ ఇష్టానుసారంగా అధిక ధరలను ప్రజల నుండి ముక్కు పిండి వసూలు చేస్తున్నారు.హైదరాబాద్, వరంగల్ లాంటి ఇతర ప్రాంతాలకు వెళ్లాలంటే ప్రైవేటు వాహన యజమానులు వందల రూపాయలను వసూలు చేయడం జరుగుతుంది. మరోవైపు ప్రైవేట్ అంబులెన్సుల యజమానులు కూడా అధిక అధిక మొత్తంలో పెంచారు. పెట్రోల్,డీజిల్ ప్రభావం మిగిలిన అన్ని రంగాలపై పడుతుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదే పరిస్థితి మునుముందు కొనసాగితే నిత్యవసర సరుకులు ధరలు ఆకాశాన్ని అంటుతాయని, తద్వారా ప్రజలు అనేక రకాల ఇబ్బందులు గురికావాల్సి ఉంటుందని పలువురు పేర్కొంటున్నారు ఈ పరిస్థితి కి వెంటనే పులిస్టాప్ పెట్టేలా ప్రభుత్వాలు వ్యవహరించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

నిరుపేదకు దన్నుగా.. జలగం రంగ ప్రవేశం

మొదటి పేజీ తరువాయి..

ప్రసాదరావు తనదైన ప్రత్యేక శైలిని ప్రజలమనసుల్లో శాశ్వతంగా నిలిపారు. గిరిజన,బడుగు,బలహీన వర్గాల శ్రేయస్సు కోసం అహర్నిశలూ పరితపించిన ఆ "మేరుపర్వతానికి" నేటికీ ప్రజాదరణ ఇసుమంతైనా తగ్గలేదంటే అతిశయోక్తి కాదు. అధికారానికి దూరంగా.. రాజకీయపర అజ్ఞాతమైనా అనేక గ్రామాల్లో అనేకమంది కీలకమైన ప్రభుత్వసంబంధ పనుల కోసం ఆయనమీదే ఆధారపడుతుంటారు. ప్రతిఫలాపేక్ష చూడకుండా గిరిజనుల విద్యుత్ కనెక్షన్లు, బోరుబావుల నిర్మాణం, వెంగళరావు ట్రస్ట్ ద్వారా మోటార్ల పంపిణీ.,ఇలా ఒకటేమిటీ నిష్పక్షపాత సేవలెన్నో ఆయన ఈరోజుకీ చేస్తూనే ఉన్నారు. ముఖ్యంగా వారి తండ్రి హయాంలోనైతేనే ఈయన పదవీకాలంలోనైతేనే.,నిర్మించిన ఇరిగేషన్ ప్రాజెక్టుల పట్ల ప్రసాదరావు చూపించే మమకారం అనిర్వచనీయం. పెదవాగు ప్రాజెక్ట్ వరదలపాలై ఆనవాళ్ళే కనిపించకుండా పోయే బాధాకర స్థితి ఎదురవుతుంటే చలించిపోయారు. తనవంతుగా ఏదోటి చేయాలనే ఆతృతతో "జాతీయ ఎస్‌టి కమీషన్" ని రప్పించారు. ఆంధ్రప్రభుత్వ పెద్దలతోనూ సంప్రదింపులు జరిపారు. ఇంతకన్నా ఏం చేయగలరు. ఆయన కష్టానికి ఇప్పటికీ ఫలితమైతే కనిపించలేదు గానీ.,ఏమో మంచిరోజులు రాకపోతాయా అనే ఆశమాత్రం మిగిలే ఉంటుంది. ప్రతిష్టాత్మక స్వామి నారాయణ విద్యాసంస్థల ఏర్పాటుకవసరమైన భూసేకరణ విషయంలో ఆయన చేసిన కృషిని వర్ణించడానికి అక్షరాలు చాలవు. ఖమ్మంలో 100 ఎకరాలు, అలానే ఆంధ్రాలోనూ ఇదే సంస్థ ఏర్పాటుకోసం నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ని కలిసి సాధించిన విజయాలు ఇలా చెప్పుకుంటే పోతే గ్రంధాలు



రాయచ్చు. ఇదంతా పొగడ్త కాదు. ఓ సమర్థవంత లీడర్ వల్ల కాస్తోకూస్తో సమాజానికి మేలు జరిగినందున గుర్తుచేసుకుని మనసులోనే కృతజ్ఞత చెప్పుకోవాల్సిన గురుతర నైతికత మాత్రమే అనేది ఆయన అభిమానుల ఉవాచ. ఇంతకీ ఈ ఉపోద్ఘాతమంతా దేనికంటే.,ఇన్నాళ్ళూ లోపలే ఉండిపోయిన ఈయన ఇప్పుడు సమస్యల పరిష్కారాన్వేషణకు నడుం బిగించి.,క్షేత్రస్థాయి పర్యటనలకు శ్రీకారం చుట్టడమనేది ఆహ్వానించదగ్గ పరిణామమనే అంతా భావిస్తున్నారు. మొన్నీమధ్యన ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఈవిషయాన్ని ధృవీకరించారు. "తాను ఇంకనుంచీ జనబాహుళ్యంలోకి వస్తానని" ప్రకటించారు. దీంతో అంతా వారి రాకకోసం ఎదురు చూస్తున్నారు.

ఎంఎల్ఏ జారె మంచి కళాకారుడు

అశ్వారావుపేట ఎంఎల్ఏ మంచి గాయకుడూ.,నాట్యకారుడూ.,అందుకు ఆయనకు అభినందనలు.,అయితే అదే సమయంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు విషయంలో కూడా తన సమర్థతని ప్రదర్శించాల్సి ఉంటుందని ఒక సందర్భంలో జలగం ప్రసాదరావు ప్రభాతవార్తతో అన్నారు. మండలంలోని మల్లాయగూడెం భూవివాదం రావణకాష్టంలా రగులుతున్నా.,ఏళ్ళతరబడి అక్కడి గిరిజనులకు కనీస పరిష్కారం చూపించలేకపోవడం బాధాకరమని నొచ్చుకున్నారు. రెవెన్యూ భూమిని అటవీశాఖ ఖాతాలో చూపిస్తుంటే.,అసలు వాస్తవాలేమిటో అమాయక గిరిజనులకు చెప్పకుండా ఎన్నాళ్ళిలా మభ్యపెడుతూ హింసిస్తారని నిగ్గతీశారు. అదే విధంగా అశ్వారావుపేట రెవెన్యూలోని సర్వే నెంబర్: 911 లో 2018లో 250 ఎకరాలకు పైగా అప్పటి తహశీల్దార్ బ్లాక్‌లిస్ట్‌లో పెట్టిపారేస్తే ఇప్పటిదాకా దిక్కూదివాణం లేదని దుయ్యబట్టారు. గడచిన సాధారణ ఎన్నికల్లో వీటన్నింటిమీదా స్పష్టమైన హామీ ఇచ్చి ఓట్లు వేయించుకున్న విషయాన్ని మరచిపోరాదన్నారు. అసలు మీవల్ల అవుతుందా లేదా అనేది కూడా తేల్చిచెప్పాలని డిమాండ్ చేశారు. ఒక్క ఈ అశ్వారావుపేట మండలంలోనే 40వేల ఎకరాల భూమికి సంబంధించి నిరుపేదలకు పట్టాలిచ్చే మహత్తరకార్యం ముందుకు సాగడంలేదని.,తాను ప్రత్యేకించి ఇదే అంశంమీద త్వరలో క్షేత్రస్థాయి పర్యటనలు చేసి.,సమస్యకుగల మూలాలను అన్వేషించి, ప్రభుత్వాన్ని కదిలించేందుకు పాటుపడతానని ఈ సందర్భంగా జలగం ప్రకటించడం ముదావహం.

ఖమ్మం జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన దివాకర టి.ఎస్

మొదటి పేజీ తరువాయి..

బదిలీలలో భాగంగా ములుగు జిల్లా కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న దివాకర టి.ఎస్. ఖమ్మం జిల్లా కలెక్టర్ గా బదిలీ అయిన సందర్భంగా సోమవారం ఉదయం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. ఖమ్మం కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ ను అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి.శ్రీజ, పి.శ్రీనివాస్ రెడ్డి, డిఆర్ఓ పద్మశ్రీ, ఆర్డీఓ శ్రీనివాస్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, కలెక్టరేట్ వివిధ సెక్షన్ ల పర్యవేక్షకులు, సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపి స్వాగతం పలికారు.

పంట అవశేషాలను కాల్చొద్దు

ఏ.ఓ.హరి ప్రసాద్ బాబు

గీసుగొండ ఏప్రిల్ 27 ప్రభాతవార్త

గీసుగొండ గ్రామపంచాయతీ కార్యాలయములో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా, రైతు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం స్థానిక సర్పంచ్ వీరగోని రాజకుమార్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ నేల ఉత్పాదకతను పెంచడానికి రసాయన ఎరువులను మోతాదుకు మించకుండా, సమతుల్యంగా వాడాలని సూచించారు. అధునాతన సాంకేతికతతో రూపొందించిన నానో యూరియా, డి.ఏ.పి. లను వాడకం వల్ల పెట్టుబడి ఖర్చు తగ్గడమే కాకుండా, పర్యావరణానికి మేలు జరుగుతుందని వివరించారు. రసాయనాల వాడకాన్ని తగ్గించి, జీవ నియంత్రణ కారకాల ద్వారా తెగుళ్ల నివారణ చేపట్టాలని కోరారు.పొలాల్లో పంట కోసిన తర్వాత మిగిలిన వ్యర్థాలను తగులబెట్టడం వల్ల విలువైన సేంద్రియ కార్బణం వృధా అవుతుందని హెచ్చరించారు. దీనివల్ల భూమిలోని మిత్ర పురుగులు చనిపోవడం, వాయు కాలుష్యం పెరుగుతుందని, భూసారం దెబ్బతింటుందని, కావున పంట వ్యర్థాలు భూమిలో కలిసిపోయి సేంద్రీయ ఎరువుగా తయారయ్యే విధంగా చూడాలని రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజకుమార్ మాట్లాడుతూ, రైతులు నేల ఆరోగ్యానికి మేలుచేసే నానో ఉత్పత్తులను పెద్దఎత్తున వాడాలంటే విస్తరణ అధికారులు ఫీల్డ్ డెమో ల ద్వారా నిరంతరం అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో తినివీ కావ్య, కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్ గీసుగొండ గ్రామ రైతులు పాల్గొన్నారు.

ఎస్సీ స్మశాన వాటికలో మౌలిక సదుపాయాల కల్పనకు వినతి

కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన మచ్చాపూర్ గ్రామస్థులు

గీసుగొండ ప్రభాతవార్త.

వరంగల్ జిల్లా గీసుగొండ మండలం మచ్చాపూర్ గ్రామ ఎస్సీ కాలనీకి చెందిన స్మశాన వాటికలో మౌలిక సదుపాయాలు కల్పించాలని సోమవారం కలెక్టరేట్ గ్రీవెన్స్ లోవరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద కు కాలనీ వాసులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు నమిండ్ల రవి, నమిండ్ల సారయ్య మాట్లాడుతూ గతంలో స్థల సమస్య కారణంగా అంతిమ సంస్కారాలకు తీవ్ర ఇబ్బందులు పడేవారమని, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీ మాజీ సర్పంచ్ అల్లం బాలిరెడ్డి లకు తెలుపగ వారు స్పందించి, తమ సొంత నిధులతో తలా 20 గుంటల చొప్పున ఒక ఎకరం భూమిని కొనుగోలు చేసి దానంగా ఇచ్చారని వారు పేర్కొన్నారు. దాతల సహకారంతో స్థల సమస్య తీరినప్పటికీ, ప్రస్తుతం అక్కడ కనీస వసతులు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. స్మశాన వాటికలో నీటి సౌకర్యం కోసం బోరు బావి, మినీ వాటర్ ట్యాంక్, స్నానాలు చేయడానికి రెండు స్నానపు గదులను నిర్మించాలని, స్మశాన వాటిక కు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లారు. ఈ పనులను త్వరితగతిన చేపట్టడానికి నిధులు మంజూరు చేయాల్సిందిగా మచ్చాపూర్ వాసులు కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. మచాపూర్ ఎస్సీ కాలనీ వాసులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ యువ నాయకుడు కుల్ల యకాంతంను పరామర్శించిన ఎమ్మెల్యే

వర్ధన్నపేట/ఏప్రిల్ 27 ప్రభాత వార్త

వర్ధన్నపేట మండలం వెంకట్రావుపల్లె గ్రామ సర్పంచ్ కుల్ల పావని యాకాంతం శస్త్ర చికిత్స చేసుకొని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు సోమవారం రోజు సాయంత్రం వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు.

బీరోలు పెట్రోల్ బంక్ లో ఘోరం!

యజమాని నిరక్ష్యమే కారణం!?

"నో స్టాక్ బోర్డు"కు బాదులుగా, కంటికి కానరాని వైర్ ఉపయోగం!

తాడుకు ఎటువంటి రంగుల టేప్ లేనికారణంగా ప్రమాదం!!

తిరుమలాయపాలెం, ఏప్రిల్ 27(ప్రభాత వార్త)

ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ లో పెట్రోల్ కొరకు వెళ్లిన ద్విచక్ర వాహనదారుడు తీవ్రంగా గాయపడి దావఖానలో చికిత్స పొందుతున్న ఘటన సోమవారం చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని బచ్చోడు గ్రామానికి చెందిన నందిపాటి ఉపేందర్ అనే వ్యక్తి ఆదివారం రాత్రి 8 గంటల సమయంలో బీరోలు గ్రామంలో ఉన్న ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ లోకి!!!పెట్రోల్ కొరకు తన నడుపుతున్న

ద్విచక్ర వాహనాన్ని బంకులోకి వెళ్తుండగా బంకు యజమాని నిరక్ష్యంగ్లతో బంకు లోనికి ప్రవేశించకుండా అడ్డుగా సన్నటి ప్లాస్టిక్ వైర్ ను కట్టాడు. దీనితో అతని మెడకు ఆ తాడు తగిలి తీవ్ర గాయమైంది. దీంతో అతనిని హుటాహుటిన ప్రవేట్ దవఖానకు తీసుకెళ్లి వైద్యం అందిస్తున్నారని వారు తెలిపారు. బంకుల్లో పెట్రోల్ లేదా డీజిల్ అయిపోయిన యెడల కలర్స్ రేడియం తో ఉన్న "నో స్టాక్" బోర్డులు ఏర్పాటు చేయకుండా ఇలా చౌకగా దొరికే ప్లాస్టి క్లవైరులను కట్టి నిరక్ష్యంగ్లగా వ్యవహరించడమే కాకుండా, తీవ్రంగా గాయపడి ప్రాణాపాయ స్థితిలో కొట్టుపిట్టులాడుతున్న ఉపేందర్ ప్రమాదానికి కారణమయ్యాడని వారు మండిపడుతున్నారు. ఇట్టి ఘటనపై నిరక్ష్యంగ్లగా వ్యవహరించిన పెట్రోల్ బంక్ యజమానిపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్టు వారు పేర్కొన్నారు.గతంలో కూడా పెట్రోల్ కొరకు వెళ్లిన వాహనాదారులపై నిరక్ష్యంగ్లగా వ్యవహరిస్తూ, గంటలకొద్ది పెట్రోల్ కొట్టకుండా కాలక్షేపం చేసేవాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. తక్షణమే యజమానిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాల్సిందిగా పలువురు డిమాండ్ చేస్తున్నారు.

ఐదు టన్నులకు పైగా పిడిఎఫ్ బియ్యం మూటలు

వదిలి వెళ్ళిన గుర్తు తెలియని వ్యక్తులు

కల్లూరు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

మండల పరిధిలోని ముగ్గ వెంకటాపురం గ్రామంలో మూడు రోజుల క్రితం జరిగిన సివిల్ సప్లై అధికారుల దాడులలో 7 టన్నుల పిడిఎఫ్ బియ్యం ట్రాక్టర్ సీజ్ చేయగా అదే తరహాలో కుప్పెన కుంట్ల టు ముగ్గ వెంకటాపురం వాగు దగ్గరలో పిడిఎఫ్ బియ్యం మూటలు గుర్తుతెలియని వ్యక్తులు వదిలి వెళ్లారు. ఈ సందర్భంగా జిపిఓ నాగరాజు విశ్వసనీయ సమాచారం మేరకు అట్టి వాటిని సీజ్ చేసి గ్రామపంచాయతీ ట్రాక్టర్ తో ఉన్నతాధికారుల సమక్షంలో సివిల్ సప్లై గూడెంకు తరలించినట్లు ముగ్గ వెంకటాపురం గ్రామ సర్పంచ్ స్వరాజ్యలక్ష్మి మీడియాకు తెలిపారు.

యువతిని గాయపరిచిన కేసులో వ్యక్తికి జైలుశిక్ష

భద్రాచలం, క్రైమ్ ప్రభాతవార్త:

యువతని కొట్టిగాయపరిచిన కేసులు చింతల చెరువు మధు అనే వ్యక్తికి ఆరు నెలల జైలుశిక్ష, రూ.1000 జరిమాన విధిస్తూ సోమవారం భద్రాచలం ప్రథమశ్రేణి న్యాయాధికారి శివనాయక్ తీర్పు వెల్లడించారు. సృజన అనే అవివాహిత ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా మార్చి 8 2025న భద్రాచలం పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చుసి చార్జిషీటు కోర్టులో దాఖలు చేశారు ఈ క్రమంలో ముద్దాయికి శిక్ష ఖరారు చేస్తూ న్యాయాధికారి తీర్పు వెల్లడించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి ఇద్దరికీ తీవ్ర గాయాలు

మితిమీరిన వేగం భారీ మూల్యం

వైరా టౌన్ ఏప్రిల్ 27 (ప్రభాత వార్త)

మితిమీరిన వేగంతో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో చికిత్స పొందుతూ ఒకరు చనిపోయిన సంఘటన సోమవారం వైరాలో చోటుచేసుకుంది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వైరా పాత బస్టాండ్ సెంటర్ కాంగ్రెస్ కార్యాలయం ఎదురుగా వైరా నుండి

ఖమ్మం వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనదారుడు మహాలక్ష్మి అమ్మ దేవాలయం నుండి రోడ్డు దాటుతున్న స్కూటీ వ్యక్తిని వేగంగా ఢీకొనడంతో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ముగ్గురిని 108 లో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ వైరా మండల ముసలమడుగు గ్రామానికి చెందిన వేల్పుల చందు (16) మృతి చెందాడు కుటుంబ సభ్యుల సహకారంతో మృతిని కళ్ళను ఖమ్మం ఐ కేర్ కు దానం చేశారు. వైరా ఎస్ఐ కాలనీకి చెందిన బానోతు శ్రీను, తల్లాడ మండలం పాత పినపాక గ్రామానికి చెందిన పునుకొల్లు వివేక్ కు తీవ్ర గాయాలు కావడంతో వివేక్ ను ప్రవేటు ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం బానోతు శ్రీను ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సంఘటన స్థలాన్ని పరిశీలించిన వైరా ఎస్ఐ పుష్పాల రామారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బావిలో పడి విద్యార్థి మృతి

విషాదాన్ని నింపిన వేసవి సెలవులు

కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న బాధిత కుటుంబం

కారేపల్లి ఏప్రిల్ 27 ప్రభాతవార్త

వేసవి సెలవుల్లో ఎంతో సరదాగా గడపాల్సిన సమయంలో తన తల్లితో కలిసి మేకల కాసేందుకు వెళ్లిన ఐదవ తరగతి విద్యార్థి శ్రీనాథ్ అనుకోకుండా జరిగిన ప్రమాదంలో బావిలో పడి మృతి చెందిన సంఘటన సింగరేణి మండలం లో సోమవారం చోటు చేసుకుంది.వేసవి సెలవులు ఆనందంగా గడపాల్సిన సమయంలో విషాదం నెలకొంది.స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం, పేరుపల్లి గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ వెంకన్న దంపతులకు ఇద్దరు కుమార్తెలు కుమారుడు కలరు. కుమారుడైన దీవక్ శ్రీనాథ్ ప్రభుత్వ పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్నాడు. పాఠశాలకు వేసవి సెలవులు ఉండటంతో తల్లితో కలిసి సోమవారం మేకలు కాసేందుకు వెళ్లాడు. ఎండ వేడిమి అధికంగా ఉండటంతో ఒక చెట్టు కింద కుమారుని కూర్చోమని తల్లి చెప్పింది. కొంత సమయం అయిన తర్వాత పిల్లగాడు కనబడట్లేదని పరిసర ప్రాంతాల్లో తల్లి తాలింపు చర్యలు చేపట్టారు అయితే ఈ క్రమంలో

మల్లన్నగూడెం మూలమలుపు సమీపంలో ఉన్న బావి వద్ద ప్రమాదం ఉంటుందని గుర్తించారుఆడుకుంటూ లేదా స్పృహ కోల్పోవడంతో బావిలో జారి పడిన బాలుడు అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. ఘటనపై కారేపల్లి పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు తెలిసింది. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకు న్నాయి.చిన్నారి మృతితో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కన్నీరుమున్నీరయ్యారు.

తాళం వేసిన ఇళ్లే లక్ష్యం..

రాత్రులు దొంగతనం

దొంగ అరెస్టు. ఆభరణాలు స్వాధీనం కారేపల్లి ఎస్సై గోపి

కారేపల్లి ఏప్రిల్ 27 ప్రభాతవార్త

రాత్రి సమయాల్లో దొంగతనాలకు పాల్పడుతుతాళం వేసిన ఇళ్లే లక్ష్యంగా దొంగతనాలకు పాల్పడుతున్న దొంగను సిసిఎస్, కారేపల్లి

పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై బైరు గోపి తెలిపారు. నిందితుడు నుండి నుంచి సుమారు మూడు తులాల బంగారు, 20 తులాల వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సోమవారం కారేపల్లి ఎస్సై వెల్లడించిన వివరాల ప్రకారం ఖమ్మం ఖిల్లా బజార్ నివాసి అయిన యండి.మతిన్ ఆరు కేసుల్లో ప్రధాన నిందుతుడని, కారేపల్లి పోలీస్ స్టేషన్ లో మూడు చోరి కేసులు నమోదు కాగా మధిర, బోనకల్, పెద్దపల్లి జిల్లాలో ఒక్కొక్క కేసు నమోదు అయినట్లు తెలిపారు. ఆయా కేసుల్లో సాంకేతిక పరిజ్ఞానంతో దర్యాప్తు చేసి నిందితుడిని ఈరోజు కారేపల్లి ఆటో స్టాండ్ వద్ద గుర్తించి అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

ఘోర రోడ్డు ప్రమాదం.

వ్యక్తి మృతి,ఇద్దరి పరిస్థితి విషమం,

పలువురికి తీవ్ర గాయాలు.

పినపాక్ప్రభాతవార్త,ఏప్రిల్ 27.

మండల పరిధిలోని గొట్టెల్ల ఐలపురం మధ్యలోని ప్రధాన రహదారిపై సోమవారం ఘోర ప్రమాదం జరిగింది.ఇ బయ్యారం ఎస్సై సురేష్ తెలిపిన వివరాల ప్రకారం సోమవారం గొట్టేల్లా గ్రామ సమీపంలో ఆటో లారీ

ఎదురేదురుగా ఢీ కొనగా ఆటోలో ప్రయాణిస్తున్న వారిలో కిష్టపురంలో పెళ్ళికి హాజరు అయ్యేందుకు వెళ్తున్న ఈసాం గోపాల్ తీవ్ర గాయాలు అయ్యి మరణించాడు.భార్యతో పాటు మరో ఏడుగురికి గాయాలు అయ్యాయి.క్షతగాత్రులను అంబులెన్స్ లో మణుగూరు అస్పత్రి తరలించారు.మెరుగైన వైద్య సేవలకు వారిని భద్రాచలం,కొత్తగూడెం ప్రధానస్పత్రులకి పంపించడం జరిగిందని అన్నారు.మృతుని తల్లి పోషక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు ఎస్సై సురేష్ తెలిపారు.

రెండు సంవత్సరాలుగా తప్పించుకు తిరుగుతున్న నిందితుడు అరెస్ట్.

టౌన్ ఏసిపి రమణమూర్తి.

ఖమ్మం క్రైమ్, ప్రభాత వార్త.

లోన్లు ఇప్పిస్తానంటూ పలువురు నుంచి చెక్కులు తీసుకొని నగదును తమ సొంత అకౌంట్లోకి మార్చుకుని మోసాలకు పాల్పడిన ఓ వ్యక్తి బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అతనిపై కేసు నమోదు చేయగా రెండు సంవత్సరాలుగా తప్పించుకు తిరుగుతున్న సదరు నిందితుడిని ఖమ్మం పోలీసులు సోమవారం అరెస్టు చేసినట్లు టౌన్ ఏసిపి రమణమూర్తి తెలిపారు.భద్రాచలంకు చెంది కొంగర రామకృష్ణ అనే వ్యక్తి గతంలో ఖమ్మంలోని ఇండస్ఇండ్ బ్యాంక్ మేనేజర్, వైరా రోడ్ బ్రాంచ్ లో విధులు నిర్వహిస్తూ తన వద్దకి స్టూడెంట్ లోన్ కావాలని వచ్చే కస్టమర్ల తో ఇండస్ఇండ్ బ్యాంకులో అకౌంట్ ఓపెన్ చేయించి, తన బ్యాంకులో కస్టమర్ల కు స్టూడెంట్ లోన్ ఇప్పించకుండా నాన్ ఫైనాన్షియల్ బ్యాంక్ అయిన క్రెడిల్ల లో లోన్ ఇప్పించేవాడు. క్రెడిల్ల నుంచి కమిషన్ ని స్టార్ పవర్ ఏజెన్సీ ద్వారా తన భార్య అకౌంట్ కి ట్రాన్స్ఫర్ చేయించుకునేవాడు. కస్టమర్ల కి స్టూడెంట్ లోన్ ఇప్పించేటప్పుడు వారి వద్ద నుండి సంతకాలు చేసిన కాళీ చెక్కులని తీసుకునేవాడు. ముద్దాయి షేర్ మార్కెట్లో పెట్టుబడులు పెట్టడానికి డబ్బు కోసం, కస్టమర్లకు తెలియకుండా వారి చెక్కులను వాడుకొని డబ్బులను తన అకౌంట్ కి, తన భార్య అకౌంట్ కి మరియు ఇతర వ్యక్తులకు ట్రాన్స్ఫర్ చేసి వాడుకున్నాడు. నిందితుడు ఇలా చాలామంది కస్టమర్ల వద్ద నుండి సుమారు మూడున్నర కోట్ల రూపాయల ధనాన్ని కాజేశాడు. నిందితుడు ఇట్టి ధనంలో కొంత భాగాన్ని షేర్ మార్కెట్లో పెట్టుబడి పెట్టి పోగొట్టుకోగా మిగిలిన ధనాన్ని తన అవసరాలకు వాడుకున్నాడు. దీనికి సంబంధించి ఫిర్యాది కేతిరెడ్డి జయచంద్ర రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఖమ్మం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నందు Cr No: 129/2024 U/S 409, 403, 420 IPC లో కేసు రిజిస్టర్ కాబడి ఉన్నది. కేసు రిజిస్టర్ కాబడిన రోజు నుంచి ముద్దాయి రెండు సంవత్సరాలుగా పరారీలో ఉన్నాడు. సోమవారం నిందితుడు ని ఖమ్మం వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కర్ణాకర్, సిబ్బంది నిందితుడిని అరెస్టు చేసి, జ్యుడీషియల్ కస్టడీ నిమిత్తం కోర్టుకు పంపించారని ఏసీపీ రమణమూర్తి తెలిపారు తెలియజేశారు.

గిరిజనులు అందజేసే సమస్యలను సానుకూల దృక్పదంతో పరిష్కరించాలి

- భద్రాచలం ఐటీడీఏ పీవో జనరల్ డేవిడ్‌రాజు

భద్రాచలం,ప్రభాతవార్త: ఆదివాసి గిరిజన గ్రామాల నుంచి గిరిజన దర్బార్లో తమ సమస్యల గురించి విన్నవించుకోవడానికి వచ్చే గిరిజనుల దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందించే విధంగా సంబంధిత యూనిట్ అధికారులు కృషి చేయాలని సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు. భద్రాచలంలోని ఐటీడీఏలో సోమవారం యూనిట్ అధికారుల సమక్షంలో వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుంచి వచ్చిన గిరిజనుల నుంచి ఆయన అర్జీలు స్వీకరించి సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని యూనిట్ అధికారులకు ఆదేశించారు. గిరిజన దర్బార్ లో వచ్చిన అర్జీలు పొడు భూముల సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, భూ సమస్యలు, స్వయం ఉపాధి పథకాల రుణాల కొరకు, పట్టా భూములకు రైతుబంధు రుణాల కొరకు, జీవనోపాధి పెంపొందించుకోవడానికి ఆర్థిక సహాయం కొరకు, దీర్ఘకాలిక రోగాలకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక వేసులుబాటు కల్పించుట కొరకు దరఖాస్తులు వచ్చాయన్నారు. ట్రైకార్ రుణాలు, పై చదువులు చదవడానికి ఆర్థిక సహాయం కొరకు, వ్యవసాయ భూములకు కరెంటు బోరు మోటార్ ఇప్పించుట కొరకు, పొడు పట్టాలలో పేర్లు మార్పు కొరకు, నూతనంగా మత్స్యకార సొసైటీలు ఏర్పాటుకు దరఖాస్తులు వచ్చాయన్నారు. సోలార్ ద్వారా విద్యుత్ సౌకర్యం కల్పించుట కొరకు, తమ పొలాలలో బోరు బావులు తవ్వించుటకు అనుమతి కొరకు మరియు ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు దరఖాస్తులు చేసుకున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, ఎస్ డి సి ఆనంద్ కుమార్, ఏవో సున్నం రాంబాబు, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీ నారాయణ, ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్,డి టి ఎల్ టి ఆర్ నాగేశ్వరరావు, పి వి టి జి అధికారి గన్యా నాయక్, మేనేజర్ ఆదినారాయణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ అనసూయ, హౌసింగ్ ఏఈ హేమంత్, మిషన్ భగీరథ ఏ ఈ ఈ నారాయణరావు పాల్గొన్నారు.

మే డే సందర్భంగా జరిగే ర్యాలీని, సభను జయప్రదం చేయండి..

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి..

భద్రాచలం,క్రైమ్ ప్రభాతవార్త: కార్మిక కర్షక ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న పాలకవర్గాలకు కనువిప్పు కలిగేలా కార్మికులు కర్షకులు ఐక్యంగా మేడే ఉత్సవాలను నిర్వహించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి లు పిలుపునిచ్చారు. సిపిఎం పార్టీ పట్టణ స్థాయి జనరల్ బాడీ సమావేశం వై వెంకట రామారావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 140 ఏళ్ల క్రితం అమెరికా దేశంలో చికాగో నగరంలో కార్మికుల హక్కుల కోసం జరిగిన నిరసన ర్యాలీపై ప్రభుత్వం జరిపిన దమనకాండ ఫలితంగా ప్రాణాలు కోల్పోయిన కార్మికుల రక్తం నుండి పుట్టినది ఎర్ర జెండా అని ఆ జెండా నీడలోనే కార్మికుల హక్కులు సాధించబడ్డాయని అన్నారు. అనేక పోరాటాలు ఉద్యమాలు ఫలితంగా సాధించుకున్న హక్కులను నేడు దేశాన్ని పాలిస్తున్న పాలకులు కాలరాస్తున్నారని ఆ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు కర్షకులు సమస్త ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు. నేడు దేశంలో పెట్టుబడిదారులే రాజకీయ నాయకులుగా చలామణి అవుతూ ప్రభుత్వాలను శాసిస్తున్నారని, పెట్టుబడి దారుల ప్రయోజనాలకు అనుగుణంగా శాసనాలు చేయబడుతున్నాయని దుయ్యబట్టారు. నాటి మేడి అమరవీరుల స్ఫూర్తితో పాలకవర్గాలు అనుసరిస్తున్న కార్పొరేట్ పెట్టుబడిదారుల విధానాలకు వ్యతిరేకంగా ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే వాడవాడలా పెద్ద సంఖ్యలో కార్మికులు కర్షకులు ప్రజలు పాల్గొని పాలకవర్గాలకు కనువిప్పు జరిగేలా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మే డే సందర్భంగా సిపిఎం కార్యాలయంలో జరిగే సభను ర్యాలీని జయప్రదం చేయాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి సంతోష్ కుమార్ డి సీతాలక్ష్మి సీనియర్ నాయకులు బిబిజి తిలక్,పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి,యు జ్యోతి,ఎన్ నాగరాజు, జీవనజ్యోతి, కుంజా శ్రీనివాస్,అజయ్ కుమార్, కోరెడ శ్రీనివాస్ , కొలగాని రమేష్,డి. రాఘవయ్య,20వ వార్డు మెంబర్ ఇరప అనసూయ, ఎస్ డి ఫిరోజ్ ఏ.రత్నం,భూపేంద్ర, జోన్ కన్వీనర్ డి రామకృష్ణ శాఖా కార్యదర్శులుఎస్. వేణు,కాకా రమణ, వై పూర్ణిమ, రమాదేవి, పిల్లా వెంకన్న,తదితరులు పాల్గొన్నారు..

శాస్త్రవేత్తల సూచనలతో రైతులకు మార్గదర్శనం

- అధిక దిగుబడుల కోసం శాస్త్రీయ సాగు పద్ధతులపై అవగాహన

బూర్గంపహాడ్, ప్రభాతవార్త: రైతుల అభివృద్ధి, ఆధునిక సాగు పద్ధతుల విస్తరణ లక్ష్యంగా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని కొత్తగూడెం కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) సౌజన్యంతో రైతులతో ఇష్టాగోష్టి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు పాల్గొని రైతులకు సమగ్ర మార్గదర్శనం అందించారు.ఈ సందర్భంగా రైతులకు యూరియా సమర్థ వినియోగం, పంట మార్పిడి ప్రాముఖ్యత, సాగులో పాటించాల్సిన మెలుకువలు వివరించారు. పంటల దిగుబడిని పెంచేందుకు నేల పరిస్థితులకు అనుగుణంగా పద్ధతులు మార్చుకోవాలని సూచించారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై నేరుగా చర్చించి, వారి సందేహాలకు సమాధానాలు ఇచ్చారు.కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ భరత్ మాట్లాడుతూ, ఫార్మ్ స్థాయిలో సమగ్ర వ్యవసాయ విధానాలు, అంతర పంటల సాగు, కాలానుగుణ పంటల ఎంపిక ద్వారా అధిక దిగుబడులు సాధ్యమవుతాయని తెలిపారు. రైతులు ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవాలని సూచించారు.జిల్లా వ్యవసాయ అధికారి వి. బాబురావు మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితుల్లో పంట నూర్పిడి సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎరువుల సమతుల్య వినియోగం, పచ్చి ఎరువులు, జీవ ఎరువుల ప్రాధాన్యతపై విపులంగా వివరించారు. సమగ్ర పోషక నిర్వహణ ద్వారా భూమి సారాన్ని కాపాడుకోవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొర్రా సుభద్ర, ఉప సర్పంచ్ పొక్కుల రవి, ఏడిఏ తాతారావు, మండల వ్యవసాయ అధికారి ఆర్. శంకర్, రైతులు కైపు సుబ్బిరామిరెడ్డి, గాదె నర్సిరెడ్డి, కామిరెడ్డి పద్మ, ఏఈవోలు శృతి ,నాగవైష్ణవి ,పవన్ కుమార్, పలువురు రైతులు పాల్గొన్నారు.

దుమ్ముగూడెం మండలంలో ఫైర్ స్టేషన్ నిర్మించాలి

- సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా ప్రజావాణిలో

వినతి పత్రం సమర్పణ

దుమ్ముగూడెం ప్రభాతవార్త: దుమ్ముగూడెం మండలంలోని 37 గ్రామ పంచాయతీల సర్పంచులు మండలంలో నెలకొన్న సమస్యల శాశ్వత పరిష్కారం కోరుతూ సంయుక్త తీర్మానం చేసి అట్టి వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి సంబంధిత ఉన్నతాధికారులకు సమర్పించారు దుమ్ముగూడెం మండల సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం వివిధ శాఖల అధికారులకు ప్రజాప్రతినిధులకు కలిసి మండలంలో నెలకొని ఉన్న సమస్యలను వివరించారు భద్రాచలం నియోజకవర్గం శాసనసభ్యుడు డాక్టర్ తెల్లం వెంకట్రావు భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్ సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ ఐటీడీఏ పీవో రాహుల్ డివిజనల్ ఫైర్ స్టేషన్ అధికారికి వినతి పత్రం సమర్పించారు ఈ వినతిపత్రంలో అగ్నిప్రమాదాల వల్ల చాలా మంది ఇండ్లు కోల్పోయి నిరాశ్రయులయ్యారని మండల కేంద్రంలో ఒక ఫైర్ స్టేషన్ నిర్మించాలని ఒక అంబులెన్స్ ఏర్పాటు చేయాలని అదేవిధంగా విద్యుత్ సమస్య మిషన్ భగీరథ మంచి నీటి సమస్య మీద శాశ్వత పరిష్కారం కోరారు ఏజెన్సీ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని కోరారు మండలంలో సంపూర్ణ మద్యపాన నిషేధం కూడా చేయాలని వినతి పత్రంలో వారు పేర్కొన్నారు వినతి పత్రం పరిశీలించిన ఉన్నతాధికారులు సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని సర్పంచులకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండలం సర్పంచులు మట్టా వెంకటేశ్వరరావు శ్యామల రవివర్మ కల్లూరి ఆదినారాయణ సరియం రాజమ్మ పొడియం సుబ్బారావు లింగరాజు కుర్సం రవి జగిడి పాలమ్మ సారక్క విజయశ్రీ శైలజా కొర్సా అర్జున్ సోడె శ్రీనివాసరావు శాంతమ్మ కంగాల వెంకటేష్ ధనలక్ష్మి లలిత పాయం వెంకటేష్ నూప నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

భద్రాద్రి రామయ్య పురుషోత్తపట్నం భూముల్లో వ్యవసాయ పనులకు దేవస్థానం సానుకూలత

- గత పదేళ్ల ఆక్యుపేషన్ చార్జీలు రైతులు చెల్లించాలని ఆదేశం

- వ్యవసాయ భూముల్లో బోర్లువేయడం, సాగుకు అనుమతించిన భద్రాద్రి దేవస్థానం ఈవో



భద్రాచలం, టౌన్ ప్రభాతవార్త: భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంకు చెందిన ఏపీలోని యటపాక మండలం పురుషోత్తపట్నం గ్రామంలో ఉన్న భద్రాద్రి రామయ్య భూముల్లో ఇప్పటికే వ్యవసాయం సాగు చేసుకుంటున్న రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దేవస్థానం సానుకూల నిర్ణయం తీసుకుంది. భద్రాద్రి దేవస్థానం చరిత్రలో తొలిసారి ఆక్రమణదారులకు అనుకూలంగా నిర్ణయం తీసుకోవడం సంచలనంగా మారింది. దేవస్థానం, పురుషోత్తపట్నం గ్రామ రైతుల మధ్యలో దశాబ్దాలు కాలంగా జరుగుతున్న పరిణామాలు అన్నిటిని ప్రస్తుత ఈవో దామోదర్ సానుకూలంగా పరిష్కరించారని పురుషోత్తపట్నం గ్రామస్తులు తెలిపారు. అలాగే పురుషోత్తపట్నం రామలయ భూముల్లో వ్యవసాయం చేస్తున్న గ్రామ రైతులు గత సంవత్సరాలుగా కట్టకుండా ఆగిపోయిన ఆక్యుపేషన్ చార్జెస్ ని తక్షణమే చెల్లించాలని ఆదేశించారు. దీంతో పలువురు రైతులు సోమవారమే ఆక్యుపేషన్ చార్జీలు చెల్లించగా కొందరు రైతులు ఆక్యుపేషన్ చార్జీలు చెల్లించేందుకు కొంత సమయం అడిగారు. అలాగే ఆ భూములను వారే వ్యవసాయం చేసుకునేలా, బోర్లు వేసుకోవడానికి అనుమతి ఇస్తున్నట్లు రైతులతో ఈవో పేర్కొన్నారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వారికి సమస్య లేకుండా, దేవస్థానానికి ఆక్యుపేషన్ చార్జెస్ ను కట్టించగలిగిన ప్రస్తుత ఈవో దామోదర్ రావు ను పురుషోత్తపట్నం గ్రామస్తులు పుష్పగుచ్ఛం ఇచ్చి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా పురుషోత్తపట్నం రైతులు మాట్లాడుతూ గతంలో ఉన్న పలువురు దేవస్థానం ఈవోలు ఏనాడు కూడా రైతులను పిలిపించి వారి యొక్క సమస్యలు వినే ప్రయత్నం కూడా చేయలేదని, కానీ ప్రస్తుత ఈవో దామోదర్ రావు మాత్రం రైతుల యొక్క సమస్యలను, దేవస్థానం నకు కూడా ఇబ్బంది లేకుండా చేసినందుకు ఆయనకు పురుషోత్తపట్నం రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా బీఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవం

భద్రాచలం,టౌన్ ప్రభాతవార్త:

భద్రాచలంలో సోమవారం బీఆర్ఎస్ పార్టీ 26 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ జెండా ఆవిష్కరణ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం అహర్నిశలు కలిఇస పోరాడి రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా పరజలను మోసం చేసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మానె రామకృష్ణ, కోటగిరి ప్రబోద్‌కుమార్, రేపాక పూర్ణ, ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలి

దుమ్ముగూడెం ప్రభాతవార్త :

గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని విజ్ఞప్తి చేస్తూ నరసాపురం గ్రామంలోని చిన్న అరుణాచల క్షేత్ర వ్యవస్థాపకుడు శివనాగస్వామి ఆధ్వర్యంలో సోమవారం దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్ కు ఒక వినతి పత్రాన్ని సమర్పించారు జయ గోమాత గో రక్షణ అభియాన్ ద్వారా దేశంలో ఉన్న అన్ని మండలాలలో అధికారులకు వినతి పత్రాలు సమర్పణలో భాగంగా దుమ్ముగూడెం మండల తాసిల్దారు కు ఒక వినతి పత్రాన్ని ఆయన అందించారు గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని గో హత్యలను నిరోధించాలని గోమాతను రక్షి ంచాలని వినతి పత్రంలో వారు పేర్కొన్నారు దుమ్ముగూడెం మండలం ప్రజల సంతకాల సేకరణ పత్రాలను తహసిల్దార్ కు అందించారు

ఈ కార్యక్రమం లో శ్రీ ద్వాదశ జ్యోతిర్లింగ మహాక్షేత్రం చిన్న అరుణాచలం ఆలయ వ్యవస్థాపకులు శివ నాగ స్వామి అరుణ సేవాగణాలు శ్రీకాంత్ రాజ్యం రమాదేవి రూపా లలిత తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాలు బంద్ చేసిన వ్యాపారస్తులు

దుమ్ముగూడెం ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎరువుల దుకాణాలు బంద్ కు ఎరువుల వ్యాపారస్తుల సంఘం పిలుపు మేరకు దుమ్ముగూడెం మండలంలో సోమవారం ఎరువుల దుకాణాల వ్యాపారస్తులు బందును పాటించాయి ఆ సంఘం దుమ్ముగూడెం మండల ప్రెసిడెంట్ పాలడుగు శివరామకృష్ణ వాకచర్ల బుజ్జి ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా ఎరువుల దుకాణాలు బంద్ నిర్వహించారు ఎరువుల కంపెనీలు మందు కట్టలకు లింకులు లేకుండా మందు కట్టలు ఎఫ్ ఓ ఎల్ పద్ధతి ద్వారా ఇవ్వాలని పలు డిమాండ్లతో రాష్ట్రవ్యాప్తంగా బంధ్ నిర్వహించడంతో దుమ్ముగూడెం మండలంలో

ఎరువుల దుకాణాల వ్యాపారస్తులు బంద్ ను పాటించి నిరసన తెలిపారు.

ఘనంగా బీఆర్ఎస్ 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

జూలూరుపాడు, ప్రభాతవార్త, ఏప్రిల్ 27:

భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల కేంద్రంలో పార్టీ శ్రేణుల మధ్య అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో సోమవారం నాయకులు జరుపుకున్నారు. పార్టీ సీనియర్ నాయకులు యల్లంకి సత్యనారాయణ నివాసం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పార్టీ జెండాను ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా యల్లంకి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే ఏకైక లక్ష ్యంగా కేసీఆర్ పార్టీని స్థాపించి, అన్ని వర్గాల ప్రజలను ఏకం చేసి ఉద్యమాన్ని నడిపిన తీరును కొనియాడారు. స్వరాష్ట్రం సిద్ధించిన తర్వాత అభివృద్ధి, సంక్షేమ పథకాలతో తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలిపిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని ఆన్నారు. రాబోయే రోజుల్లో పార్టీని మరింత పటిష్టం చేసేందుకు కార్యకర్తలంతా సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ

కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు చాపలమడుగు రామ్మూర్తి, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు యదళపల్లి వీరభద్రం, మాజీ సొసైటీ డైరెక్టర్ భూక్యా జవాహర్ లాల్, గుండెపుడి ఉప సర్పంచ్ బాదావత్ నరేష్, తాళ్లూరి రామారావు, బుడిపుడి ప్రభాకర్, ఇల్లంగి తిరుపతి, పోతురాజు రామారావు, పురస్తపురవు రామకృష్ణ, బండారి వెంకయ్య, బుడిపూడి ప్రతాప్, పోతురాజు కృష్ణ, ఈసాల వెంకటేష్, ముఖేష్, చందు ముఖ్య నేతలతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలంటే బిఆర్ఎస్ తోనే సాధ్యం

- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ధారా వెంకటేశ్వరరావు

- మండల వ్యాప్తంగా ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- గ్రామ గ్రామాన ఎగరేసిన గులాబీ జెండా

చంద్రుగొండ ప్రభాతవార్త : రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉన్నారంటే, అది బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ తోనే సాధ్యమైందని చంద్రుగొండ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ధారా వెంకటేశ్వరరావు (బాబు) అన్నారు. భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని మండల వ్యాప్తంగా ఉన్న 14 గ్రామపంచాయతీల్లో ఉన్న పార్టీ దిమ్మెలకు కొత్త రంగులు వేసి ఆయా గ్రామ శాఖల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ జెండాలను ఆవిష్కరించారు. చంద్రుగొండ మండల కేంద్రంలో నిర్వహించిన ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో మండల అధ్యక్షుడు ధారా వెంకటేశ్వరరావు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ అరవై యేండ్ల గోసను తీర్చటానికి కేసీఆర్ నాయకత్వంలో 27 ఏప్రిల్ 2001లో హైదరాబాద్ జలదృష్యంలో (టిఆర్ఎస్) ప్రస్తుతం బిఆర్ఎస్ పార్టీ ఆవిష్కృతమైందన్నారు. స్వరాష్ట్ర ఉద్యమ పార్టీగా బిఆర్ఎస్ 14 సంవత్సరాలు అవిశ్రాంతం పోరాటంతో అహింసా మార్గంలో కేసీఆర్ నాయకత్వంలో సకల జనులను ఏకం చేసి స్వరాష్ట్రం సాధించుకోవడం జరిగిందన్నారు. త్యాగాలతో సాధించుకున్న రాష్ట్రాన్ని

అన్ని రంగాల్లో ముందు నిలబెట్టి దేశంలోనే మొదటి స్థానంలో నిలిపారని అన్నారు. బిఆర్ఎస్ కేసీఆర్ పాలనలో అభివృద్ధి, సంక్షేమం, జోడు గుర్రాల వలె పరుగు ఎత్తించి, రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండేలా చేశారన్నారు. రైతులకు రైతుబంధు, రైతు బీమా, వృద్ధులకు ఆసరా పెన్షన్, కళ్యాణ లక్షి ్మ, షాదీ ముబారక్, కేసిఆర్ కిట్, ఫీజు రియంబర్స్మెంట్, బతుకమ్మ చీరలు, రంజాన్ తోఫా, క్రిస్మస్ కానుకలు, అందజేశారన్నారు. ప్రజలకు కరెంట్ కష్టాలు తీర్చి, రైతులకు సాగు నీరు కొరతను తీర్చి వ్యవసాయం పండుగ చేసారని. అందుకే రాష్ట్ర ప్రజలు తిరిగి కేసీఆర్ ముఖ్యమంత్రిగా రావాలని కోరుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కొనగండ్ల వెంకటరెడ్డి, జిల్లా నాయకులు గుంపెన సొసైటీ మాజీ వైస్ చైర్మన్ మేడా మోహన్ రావు, మాజీ వైస్ ఎంపీపీ నరుకుల్ల సత్యనారాయణ, చంద్రుగొండ గ్రామ శాఖ అధ్యక్షుడు, వార్డు సభ్యుడు సూర వెంకటేశ్వర్లు, ఉద్యమ నాయకులు గాదె లింగయ్య, నాయకులు అప్పాజీ, కొలిపాక అభి, జానకి రాములు, చోటు, కన్నయ్య, బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

అన్నపురెడ్డిపల్లి మండలంలో గులాబీ జెండాల గుబాళింపు

- బిఆర్ఎస్ గెలుపుబావుటకు కృషి చేయాలని సుధాకర్ రావు పిలుపు

- కార్యకర్తలు నాయకులుతో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు

అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 27,ప్రభాతవార్త :

భారత రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భావ దినోత్సవంను అన్నపురెడ్డిపల్లి మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో నాయకులు కార్యకర్తలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. బిఆర్ఎస్ పార్టీ అన్నపురెడ్డిపల్లి మండలాధ్యక్షుడు బోయినపల్లి సుధాకర్ రావు ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం జరిగింది. బిఆర్ఎస్ పార్టీ అధికారిక జెండాలను ఆవిష్కరించి.రెపరెపలాడించారు. తెలంగాణా ఉద్యమ చరిత్రను గుర్తుచేసుకుంటూ కల్వకుంట్ల చంద్రశేఖర రావు నాయకత్వంలో రానున్న రోజుల్లో తెలంగాణ శోభాయమానంగా విరాజిల్లుతుందనే ఆశా భావాన్ని పలువురు నాయకులు వ్యక్తం చేశారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపుబావుటకు అందరూ ఐక్యతగా కృషి చేయాలని. మండలాధ్యక్షుడు బోయినపల్లి సుధాకర్ రావు పిలుపునిచ్చారు.జై తెలంగాణ... జైజై కెసిఆర్ అంటూ నినాదాలతో గులాబీ సైనికులు హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో అన్నపురెడ్డిపల్లి మండల ఉపాధ్యక్షుడు కొత్తూరు వెంకటేశ్వరావు,పెంట్లం సర్పంచ్ కారం శివ, నర్సాపురం ఉపసర్పంచ్ నర్సారెడ్డి, భూపతి నరసింహారావు, మామిళ్ళపల్లి లక్ష ్మణరావు, మామిళ్ళపల్లి రామారావు, పెద్ద గౌండ్ల పుల్లారావు, బాణావత్ వెంకన్న, పానుగంటి రాఘవులు, చల్లా రాంబాబు, కొండేటి నరసింహారావు, బాణావత్ కృష్ణ, చల్లా రమేష్, రుంజా శ్రీను, పర్సా మాధవ్, వడ్డేపల్లి వెంకటేశ్వర్లు, బత్తుల వెంకటేశ్వరావు, నసరుద్దీన్, వ్యాసవరపు వెంకటేశ్వర్లు, షర్బుద్దీన్, యాదాల జమలయ్య, లాకావత్ వెంకటేశ్వర్లు,తేజావత్ శివ,ఓరుగంటి హుస్సేన్, బిక్షం, బత్తుల వెంకట్రావు, భూక్య బాలాజీ, సడియం వెంకటేశ్వర్లు, పలువురు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఆధునిక వ్యవసాయంతో రైతులకు అధిక ఆదాయం సాధ్యం..

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

- గ్రామ స్థాయికి శాస్త్రవేత్తలు - రైతులకు ప్రత్యక్ష మార్గదర్శకం

ఖమ్మం అర్బన్,ప్రభాతవార్త,ఏప్రిల్ 27:

ఆధునిక వ్యవసాయంతో రైతులకు అధిక ఆదాయం సాధ్యం అవుతుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.సోమవారం రఘునాథపాలెం మండలం రైతు వేదికలో నిర్వహించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తో కలిసి పాల్గొన్నారు.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లాకు కొత్తగా వచ్చిన కలెక్టర్ దివాకర టి.ఎస్.తో కలిసి మొదటి కార్యక్రమంగా రైతుల కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతుల ప్రయోజనం అందించేందుకు శాస్త్రవేత్తలు గ్రామ స్థాయికి వెళ్లేలా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నా మని తెలిపారు.రైతులు ఏ పంటలు సాగు చేయాలి, ఎంత ఎరువు వాడాలి, తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి ఎలా సాధించాలి వంటి ఆధునిక వ్యవసాయ సాంకేతికతలను తెలుసు కోవాలని సూచించారు. వచ్చే మే నెలలో గోద్రేజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం కానుందని, గోద్రేజ్ సంస్థ ఖమ్మం జిల్లాలో ఆయిల్ పామ్ నర్సరీ స్థాపించేందుకు ఆసక్తి చూపుతోందన్నారు. గత పది సంవత్సరాల్లో యాంత్రీకరణకు తగిన ప్రాధాన్యత ఇవ్వలేదని, ప్రస్తుత ప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణకు నిధులు కేటాయించడానికి సిద్ధంగా ఉందని, ఆ నిధులను ఎలా వినియోగించుకోవాలో రైతులే సూచనలు ఇవ్వాలని కోరారు.రఘునాథపాలెం మండలం తెలంగాణకు ఆదర్శంగా నిలవాలని, రైతులు ఆయిల్ పామ్ వంటి లాభదాయక పంటలను సాగు చేయాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగు చేస్తే నాలుగేళ్ల పాటు 51 వేల సబ్సిడీ ప్రభుత్వం ఇస్తుందని, ఈ పంట 40 సంవత్సరాల పాటు ఆదాయం ఇస్తుందని తెలిపారు. ఆయిల్ పామ్ మధ్యలో పత్తి, మిర్చి, పప్పుధాన్యాలు, మొక్కజొన్న వంటి పంటలను అంతర పంటలుగా సాగు చేయవచ్చన్నారు. ఈ పంటకు మార్కెట్ సమస్యలు, కోతుల సమస్యలు ఉండవని తెలిపారు.రైతులు వక్క, జాజి, కోకో వంటి పంటలపై కూడా దృష్టి పెట్టాలని, మంచి ఆదాయం వచ్చే పంటలను ఎంచుకోవాలని సూచించారు. రైతుల సందేహాలకు ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నిపుణులు సమాధానాలు ఇస్తారని తెలిపారు. కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ.. రాబోయే రోజులలో ఆహార భద్రత చాలా కీలక అంశంగా మారనుందని, పెరుగుతున్న జనాభా, భూసారం తగ్గడం వంటి సమస్యలు కీలకం కానున్నాయని అన్నారు. వ్యవసాయం సరైన పరిజ్ఞానంతో చేయగలిగితే ఎకరానికి రెండు నుంచి మూడు లక్షల వరకు సంపాదించే అవకాశం ఉంటుందని అన్నారు.రైతులు యూరియా వాడకం వీలైనంత వరకు తగ్గించాలని అన్నారు. మన వ్యవసాయ శాఖ మంత్రి కూడా స్వయంగా రైతేనని, ఆయన పంట పొలాలలో యూరియా వినియోగించడం జరగదని, ఆర్గానిక్ ఫార్మింగ్‌తో మంచి లాభాలు ఉంటాయని అన్నారు.రసాయనాలతో పండించిన పంటలు తినడం వల్ల ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్నారని అన్నారు. మనం తినే ఆహారం కలుషితం కావద్దని, నేడు రైతులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించేందుకు ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం నుండి వచ్చిన మేధావులు వచ్చారని, రైతులకు ప్రాక్టికల్ పరిజ్ఞానం అందించే దిశగా చర్యలు చేపట్టామని అన్నారు.ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు,అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

పూర్తి పారదర్శకతతో క్వార్టర్స్ కేటాయింపు...

- ఉద్యోగులకు క్వార్టర్స్ అలాట్‌మెంట్ ఆర్డర్ల అందజేసిన జీఎం

రుద్రంపూర్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:

ఉద్యోగుల సంక్షేమం, నివాస సౌకర్యాల మెరుగుదల కోసం సింగరేణి సంస్థ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. క్వార్టర్స్ కేటాయింపు ప్రక్రియను పూర్తి పారదర్శకతతో, అర్హత, సీనియారిటీ మరియు కేటగిరి ప్రామాణికంగా నిర్వహించినట్లు ఏరియా జీఎం షాలేంరాజు వెల్లడించారు. ఈనెల 23న నిర్వహించిన ఎన్ని క్వార్టర్స్ కౌన్సెలింగ్‌కు సంబంధించి సోమవారం సూపర్వైజ్ స్టాఫ్‌కు హౌస్ అలాట్‌మెంట్ కమిటీ, యూనియన్ ప్రతినిధుల ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ ద్వారా క్వార్టర్స్ పొందిన కొంతమంది ఉద్యోగులకు క్వార్టర్స్ అలాట్‌మెంట్ ఆర్డర్లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ... సంస్థ కల్పించిన ఈ అవకాశాన్ని ఉద్యోగులు సద్వినియోగం చేసుకొని, విధుల పట్ల మరింత



నిబద్ధతతో పనిచేస్తూ సంస్థ ఉత్పత్తి వృద్ధికి తమ వంతు సహకారం అందించాలని కోరారు. అర్హులైన ఉద్యోగులకు న్యాయబద్ధంగా క్వార్టర్స్ కేటాయించడం ద్వారా సంస్థ ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజు, ఏజీఎం (సివిల్) రామకృష్ణ, ఏరియా ఇంజనీర్ కే సూర్యనారాయణ రాజు, ఏజీఎం (పర్సనల్) మోహన్‌రావు, ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ గట్టయ్య, ఐఎన్టీయూసీ రీజినల్ జనరల్ సెక్రటరీ ఆల్బర్ట్, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

యాచకులకు అన్నదానం...

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:

జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,కొత్తగూడెం నియోజకవర్గ సమస్యలపై నిరంతరం పోరాడుతున్న యెర్రా కామేష్ పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని రైల్వే స్టేషన్, బస్టాండ్ ప్రాంతాల్లో యాచకులకు అన్నదానం చేసినట్టు జేబీపి జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు తెలిపారు. ఈసందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ.... కొత్తగూడెం ప్రాంత ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లే ధైర్యం ఉన్న ప్రశ్నించే గొంతుక,సామాజిక న్యాయం, సమానత్వం కొరకు అంబేద్కర్ ఆలోచన విధానంతో ముందుకు వెళుతూ తనకంటూ ఒక గుర్తింపు సంపాదించుకున్న బహుజన నాయకుడు యెర్రా కామేష్ అని, జైభీమ్ రావ్ భారత్ పార్టీ తెలంగాణ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ప్రజా సమస్యలపై పోరాడే నాయకుడిగా, అంతేకాకుండా ఈ ప్రాంతంలో క్రీడాకారులను ప్రోత్సహించే వ్యక్తిగా,కరోనా వంటి విపత్కర పరిస్థితులలో ప్రజలకు నిత్యావసర వస్తువులు, కూరగాయలు పంపిణీ చేసిన సామాజ సేవకుడిగా, ఈ ప్రాంత ప్రజల మన్ననలు అందుకున్న

నాయకుడని,పేదలకు న్యాయవాదిగా సేవలు అందించడమే కాకుండా, బహుజన వర్గాల హక్కుల కోసం పోరాడుతున్న కామేష్ ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని రాజకీయాలలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, రానున్న కాలంలో ప్రజా ప్రతినిధిగా ఈప్రాంత ప్రజలకు సేవలు అందించాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వీరు నాయక్, వినయ్, నియోజకవర్గ అధ్యక్షులు నాగుల రవికుమార్, బంటు నరేందర్, సోనూ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత హోమియో వైద్య శిబిరం - మానవసేవే మాధవసేవగా మాస్టర్ ఈకే సేవలు: కొత్వాల

పాల్వంచ టౌన్ ,ఏప్రిల్ 27,ప్రభాతవార్త: మానవసేవే మాధవసేవ అనే సూత్రంతో మాస్టర్ ఈకే సేవలు కొనసాగుతున్నాయని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మాస్టర్ ఈకే (ఎక్కిరాల కృష్ణమాచార్య) ఆధ్యాత్మిక సేవా సంస్థ శతాబ్ది మహోత్సవాల సందర్భంగా గ్రామసేవా యజ్ఞంలో భాగంగా సోమవారం పాత పాల్వంచలో ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహించారు.46వ డివిజన్ మైసమ్మతల్లి దేవాలయం ప్రాంగణంలో నిర్వహించిన ఈ శిబిరాన్ని 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవాలయంలో హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కొత్వాల శ్రీనివాసరావు మాట్లాడుతూ, "వైద్యో నారాయణ హరి" అన్న భావంతో మాస్టర్ ఈకే సేవలు అందరికి ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ప్రజలు ఉచిత హోమియో వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా కొత్వాల దంపతులు మాస్టర్ ఈకే ట్రస్ట్

నిర్వాహకులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ టీ. రవికాంత్, కె. శ్రీనివాసరావు, వి. ఖాదేంద్రబాబు, రెడ్డి రామారావు, తాటిపల్లి ధనలక్షి ్మ, అలాగే శిబిర నిర్వాహకులు గడదాసి విజయలక్షి ్మ, ఎం. రంగమ్మ, కె. సీతమ్మ, వెంకటలక్షి ్మ, రజిత, వంగా రమేష్, మసనం శరత్, బూసి శ్రీను, కరుకుల సతీష్, చిన్న పండు, గోవిందరావు, మాదిరాజు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

జగన్నాధపురంలో మహిళలు, పిల్లల భద్రతపై అవగాహన కార్యక్రమం

పాల్వంచ టౌన్, ఏప్రిల్ 27,ప్రభాతవార్త:

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో జగన్నాధపురంలో మహిళలు మరియు పిల్లల భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాల్వంచ డీఎస్పీ ఆర్. సతీష్ కుమార్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పిల్లల రోజువారీ కార్యకలాపాలను గమనిస్తూ, చెడు అలవాట్లకు దూరంగా ఉంచాలని, ముఖ్యంగా మత్తు పదార్థాల బారిన

పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. అదేవిధంగా మహిళలు తమపై జరుగుతున్న నేరాలపై అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని, మహిళలు మరియు పిల్లలపై ఎలాంటి నేరాలు జరిగినా వెంటనే పోలీసులకు సమాచారం అందిస్తే తగిన రక్షణ, సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ సీఐ సతీష్, రూరల్ ఎస్ఐ సురేష్, జగన్నాధపురం సర్పంచ్, స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పెట్రోల్, డీజిల్ కొరత లేకుండా సరఫరా చేయాలి

- పాల్వంచలో పలు పెట్రోల్ బంక్‌లను సందర్శించిన కొత్వాల

పాల్వంచ, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:

ప్రస్తుత తరుణంలో ప్రతి ఒక్కరికీ పెట్రోల్, డీజిల్, గ్యాస్ నిత్యావసరాలు అయ్యాయని, అధికారులు, బంక్ యజమానులు ప్రజలకు పెట్రోల్, డీజిల్, గ్యాస్ కొరత లేకుండా సరఫరా చేయాలనీ రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పెట్రోల్, డీజిల్ కొరత దృష్ట్యా పాల్వంచ పట్టణంలోని పాత పాల్వంచ, రిలయన్స్, ఏపీ

స్టీల్స్ పెట్రోల్ బంక్ లను సోమవారం కొత్వాల సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా బ్యాంకు యజమానులతో కొత్వాల మాట్లాడారు. రిలయన్స్ పెట్రోల్ బంక్ వద్దకు వచ్చిన పట్టణ పోలీస్ ఎస్సై నాగరాజుతో మాట్లాడారు. పెట్రోల్ బంక్ యజమానులతో మాట్లాడారు. పెట్రోల్, డీజిల్ కృత్రిమ కొరత సృష్టించవద్దన్నారు. పౌర సరఫరాల అధికారులు పెట్రోల్, డీజిల్ కొరత లేదని, అన్నీ బంక్ లలో సరిపడా ఇంధనం సరఫరా అవుతుందని అంటుండగా, బంక్ యజమానులు పెట్రోల్ కొట్టకపోవడం మంచి పద్ధతి కాదన్నారు. పెట్రోల్ బంక్ ల వద్ద స్టాక్ వివరాలను పెట్టాలని, పెట్రోల్ లేకపోతె నోస్టాక్ బోర్డు పెట్టాలన్నారు. ఫోన్‌పే లేదని అంటున్నారని, ఓన్లీ కాష్ పేమెంట్ అనే బోర్డు పెట్టాలని అన్నారు. ఆయిల్ పోస్ట్ పవర్ రావడం లేదని, పంపిణి ఆపుతున్నారని అన్నారు. ఇప్పటికైనా

జిల్లా కేంద్రంలో ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

- పార్టీ జెండాను ఆవిష్కరించిన మాజీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు దిండిగల

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:

కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, జిల్లా పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు దిండిగాల రాజేందర్ పార్టీ నాయకులతో కలిసి బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అంతకు ముందు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పార్టీ శ్రేణులకు బిఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. "ప్రజాస్వామ్య ప్రక్రియ ద్వారా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరగాలని ఉద్యమ నేత, రథసారథి కేసీఆర్ బీఆర్ఎస్‌ను స్థాపించారు. ఎన్నో ఏళ్ల పోరాటంతో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం లక్ష ్యం నెరవేరింది. అధికార గర్వంతో ఉన్న ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచి రాష్ట్ర సాధన కోసం కృషి చేయాల్సి వచ్చింది. కుట్రలు, ప్రలోభాలతో ఉద్యమాన్ని ఆపాలని ప్రయత్నించినా, ప్రజల సంకల్పం గెలిచింది.రాష్ట్రం ఏర్పడిన తరువాత కేసీఆర్ నాయకత్వంలోనే అభివృద్ధి సాధ్యమైంది. గత 10 ఏళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సమస్యలను పరిష్కరించింది. ప్రజల గుండెల్లో బీఆర్ఎస్ ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. కేసీఆర్ ఆధ్వర్యంలో అలుపెరుగని పోరాటంతో తెలంగాణను సాధించుకోవడంతో పాటు అభివృద్ధి, సంక్షేమంలో రాష్ట్రాన్ని దేశంలోనే ముందు వరుసలో నిలిపాం. ఉద్యమం నుంచి పుట్టిన పార్టీకి ప్రజలే బలం.. ప్రజలే భవిష్యత్తు అని పేర్కొంటూ, బీఆర్ఎస్ పార్టీ 26 ఏళ్ల సేవలను స్మరించుకుంటూ, భవిష్యత్తులో మరింత శక్తివంతంగా ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మంతపురి రాజుగౌడ్, కొట్టి వెంకటేశ్వరరావు, సంకుబాపన అనుదీప్, లక్కినేని సురేందర్, మాజీ చైర్మన్ కావు సీతాలక్షి ్మ, మాజీ ఎంపిపి బాదావత్ శాంతి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, టీబీజీకేఎస్ నాయకులు కావు కృష్ణ, కార్పొరేటర్లు సింధు తపస్వి, మల్లోతా సాగర్, మండల పార్టీ అధ్యక్షులు ముత్యాల రాజేష్, సత్యనారాయణ నాయక్, వరప్రసాద్, మైనార్టీ సెల్ నాయకులు మునీర్, ఎండి హుస్సేన్ యువజన నాయకులు కన్ని, చింతలపూడి జగన్ దాసరిసురేష్ యాదవ్ జగడం కిరణ్ అఖిల్ మహర్షి బానోతు రాము సంఘపు రాము టేకులపల్లి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

పెట్రోల్, డీజిల్ కొరత లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో ..బక్ యజమానులు, వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

వల్లభిలో బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ముదిగొండ ప్రభాతవార్త: ముదిగొండ మండలం వల్లభి గ్రామంలో భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు పోట్ల వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం గ్రామ కేంద్రంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పోట్ల వెంకట ప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమ నాయకుడు కె. చంద్రశేఖర రావు(కేసీఆర్)ను మళ్లీ ముఖ్యమంత్రిగా చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ అభివృద్ధి కోసం ప్రతి కార్యకర్త శక్తి వంచన లేకుండా కృషి చేయాలని ఆయన కోరారు.భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ తెలంగాణ రాష్ట్ర హక్కుల సాధన, అభివృద్ధి లక్ష్యంగా ఏర్పడి ప్రజల

మద్దతుతో రాష్ట్రంలో కీలక రాజకీయ శక్తిగా ఎదిగింది. గ్రామీణ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో పార్టీ ప్రధాన పాత్ర పోషించిందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారీ స్థాయిలో బిఆర్ఎస్ కార్యకర్తలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణ సాధనలో టిఆర్ఎస్ పాత్ర కీలకం

- తెలంగాణ చరిత్రపై నేటి యువతకు అవగాహన అవసరం
- పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో లింగాల కమల్ రాజు

మధిర ఏప్రిల్ 27 ప్రభాతవార్త: తెలంగాణ చరిత్ర ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ఉద్యమం ప్రస్తుత పరిస్థితులపై నేటితరం యువతకు అవగాహన అవసరమని జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజ్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం పట్టణంలోని పార్టీ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో తెలంగాణ ప్రాంత ప్రాముఖ్యత ప్రాధాన్యత ఘనమైనదన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు పోరాటం నిర్వహించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర ఆకాంక్షల నెరవేర్చి పదేళ్లపాటు రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రజల సంక్షేమం కోసం కృషి చేశారని అన్నారు. తెలంగాణ ఉద్యమ పోరాటాలు జరిగినప్పుడు నేటి యువత చిన్న పిల్లలని అవగాహన తోనే ఈ ప్రాంత భవిష్యత్తు యువత నిర్దేశించగలుగుతారని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ఆకాంక్షల నెరవేర్చడంలో తెలంగాణ రాష్ట్ర సమితి (టిఆర్ఎస్) పుట్టుక మలిదశ ఉద్యమానికి నాందిగా నిలిచిందని ఈ చరిత్రలో కేసీఆర్ పాత్ర టిఆర్ఎస్ ఉద్యమ పోరాట బాట నిలిచిపోతుందన్నారు.ఈ కార్యక్రమంలో మధిర

బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పల్లపోతు వెంకటేశ్వరరావు అరిగె శ్రీనివాసరావు మధిర మున్సిపాలిటీ 19 వ వార్డు కౌన్సిలర్ యన్నంశెట్టి వెంకట అప్పారావు మధిర మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు చిత్తారు నాగేశ్వరావు, మధిర పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు బిక్కి కృష్ణ ప్రసాద్, మాజీ కౌన్సిలర్ ధీరావత్ మాధవి , బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆళ్ల నాగబాబు, పరిస శ్రీనివాసరావు, చీదిరాల రాంబాబు, అబ్దుల్ కురేషి వేల్పుల శివ, చారు గుండ్ల వెంకట లక్ష్మీ నరసింహారావు, మార్త అప్పారావు, సూర్యదేవర శ్రీనివాసరావు, పెదపూడి సుధాకర్ (చంటి), ఏరువ నాగరాజు, షేక్ జాన్ సైదా, కోట కోటేశ్వరరావు, బత్తుల శ్రీనివాసరావు, ఆరుద్ర కొండలరావు, వీరంశెట్టి సీతారామయ్య, ఆవుల నాగేశ్వరావు రంజిత్ కుమార్ మల్లెల లింగయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

క్రీడాకారులు వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

- మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత

మధిర ఏప్రిల్ 27 ప్రభాతవార్త:

విద్యార్థులు యువకులు క్రీడాకారులు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత కోరారు. సోమవారం పట్టణంలోని గ్రీన్‌ఫీల్డ్ మినీ స్టేడియంలో డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కబడ్డీ, షటిల్ వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్ వేసవి క్రీడా శిక్షణ కేంద్రాలను మున్సిపల్ కమిషనర్ అరిగెల సంపత్ కుమార్ వైస్ చైర్ పర్సన్ కోన ధనికుమార్ స్థానిక కౌన్సిలర్ రమణ నాయక్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రత్యేక నైపుణ్యం కలిగిన క్రీడ శిక్షకులతో వివిధ క్రీడాంశాలలో వేసవి సెలవులను దృష్టిలో పెట్టుకొని స్పోర్ట్స్ అథారిటీ నిర్వహిస్తున్న ఈ శిబిరాలు మధిర పట్టణ పరిధిలోని విద్యార్థిని విద్యార్థులకు యువతకు దోహదపడతాయన్నారు. ఆసక్తి కలిగిన

క్రీడాంశాలలో ఆసక్తి కలిగిన యువత తమ క్రీడలను ప్రత్యేకమైన మెలకువలను నేర్చుకోవడం ద్వారా జిల్లా స్థాయి రాష్ట్రస్థాయి జాతీయస్థాయి పోటీలలో ప్రతిభను కనపరిచే అవకాశాలు ఉంటాయని అన్నారు. శిబిరాల నిర్వహణ పద్ధతులు చేపడుతున్న వారు ప్రతి ఒక్క క్రీడాకారుడికి తర్ఫీదునిచ్చేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్టేడియం ఇన్‌చార్జ్ కమ్ అడ్మినిస్ట్రేటర్ వై. చిన్ని, షటిల్ బ్యాడ్మింటన్ కోచ్ సునీల్ , కబడ్డీ కోచ్ ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మిర్యాల రమణ గుప్త, కాంగ్రెస్ నాయకులు సామినేని రామనాథం డివిజన్ అధ్యక్షులు రాజేందర్ యువ క్రీడ కారుడు రిత్విక్ తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువుల వాడకం పంట మార్పిడిలతో మేలు

- రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం

మధిర ఏప్రిల్ 27 ప్రభాతవార్త:

రైతులు పంట మార్పిడి విధానాన్ని అవలంబిస్తూ సేంద్రియ ఎరువుల వాడకాన్ని ముమ్మరం చేయడం ద్వారా మేలు జరుగుతుందని శాస్త్రవేత్తలు తెలిపారు. సోమవారం మడుపల్లి గ్రామంలో గల రైతు వేదికలో వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త కే.నాగ స్వాతి మాట్లాడుతూ యూరియా వాడకం తగ్గించి నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి పంట మార్పిడి పద్ధతిని పాటించి అధిక ఆదాయాన్ని

పొందాలి మార్కెట్లో గిరాకీ ఉన్న రకాల పండించాలని సేంద్రియ పద్ధతులను పాటించి ఆరోగ్యకరమైన ఆహారం పొందాలని రైతులకు వివరించారు. వ్యవసాయ అధికారి కే.సాయి దీక్షిత్ మాట్లాడుతూ సాగునీటిని ఆదా చేయండి ఎక్కువ దిగుబడులు అర్జించే విధంగా రైతులు వ్యవసాయం చేయాలని కోరారు. ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మడుపల్లి కౌన్సిలర్ లక్ష్మీ తులసి వ్యవసాయ విస్తరణ అధికారి అమృత మరియు మడుపల్లి రైతులు పాల్గొన్నారు.

ఆగని అక్రమ ఇసుక దందా..

- మూడు పూలు ఆరు కాయలుగా వర్ధిల్లుతున్న వైనం..
- ముడుపులు అందుకుని ఉదాసీనంగా - నిఘా వ్యవస్థ

టేకులపల్లి ఏప్రిల్ 27 ప్రభాతవార్త:

టేకులపల్లి మండలంలో ఇసుక అక్రమాలు పాలిట వరంగా మారింది తోడుకున్న వాడికి తోడుకున్నంత ఉంది పరిస్థితి సంపత్ నగర్ శంభుని గూడెం ఈ ప్రాంతాల నుండి ఇష్టానుసారంగా రాత్రి పగలు తేడా లేకుండా మండల పరిధి కాకుండా ఇతర ప్రాంతాలకు కూడా తొలకలు నిర్వహిస్తున్న ఇసుకసురులు వీరి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతుంది వీళ్ళని పర్యవేక్షించాల్సిన అటవీ పోలీస్ అధికారులు నెలకు ఒకసారి వాళ్ళు జేబులు నిండితే అంతా సవ్యంగా అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు ఇందిరమ్మ ఇల్లు రావడంతో ఇదే అదునుగా చేసుకొని నెలకొకసారి పోలీస్ పారిశ్రాధికారులతో ఒప్పందం చేసుకొని పేట్రేగిపోతున్నారు ఇసుకసురులు వీళ్ళని కంట్రోల్ చేసి ధరలు నియంత్రణలో ఉంచి సామాన్య ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు న్యాయం చేయాలని మండల ప్రజలు పలువురు వాపోతున్నారు.

ఇల్లందులో సమాజం సిగ్గుపడే ఘటన

- మానసిక వికలాంగ బాలికపై కామాంధుడి కన్ను
- "మానవత్వం మరిచిన మృగానికి ఓ ప్రజాప్రతినిధి అండ"
- "ఘటనను ఖండిస్తూ బాధితులకు అండగా ఉండాల్సింది పోయి బేరసారాలా"

ఇల్లందు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు ఆర్ ఆర్ కాలనీలో జరిగిన ఈ ఘటన స్థానికులను తీవ్ర ఆగ్రహానికి గురి చేస్తోంది.రెండు సంవత్సరాల క్రితం భర్తను కోల్పోయిన ఓ మహిళ, తన మతిస్థిమితం లేని మైనర్ కుమార్తెతో నిర్వాసితుల కాలనీలో ఒంటరిగా ఉంటూ పారిశుధ్య కార్మికురాలిగా జీవనం కొనసాగిస్తున్న నేపథ్యంలో, అదే కాలనికి చెందిన ఓ వ్యక్తితో ఏర్పడిన పరిచయం వివాహానికి దారితీసింది.అయితే ఆ వ్యక్తి తన మానవత్వాన్ని మరిచి, కుటుంబ సంబంధాలనే అవమానించేలా ప్రవర్తించాడు. కూతురు వరుస అవ్వాల్సిన మానసిక వికలాంగురాలైన 16 ఏళ్ల మైనర్ బాలికపై దారుణంగా అత్యాచారం చేయడానికి ప్రయత్నించడంతో భయంతో వణికిపోయిన బాలిక, అక్కడి నుండి పరుగెత్తి సమీప బంధువుల ఇంటికి చేరి జరిగిన విషయం వెల్లడించింది. విషయం తెలిసిన వెంటనే బాలిక బంధువులు ఆగ్రహంతో స్పందించి నిందితుడిని ప్రశ్నించగా తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది.ఈ సంఘటన స్థానికంగా ఉద్రిక్తతను రేపగా, ఓ ప్రజా ప్రతినిధి ఇంక్నోదరు ఏరియా పెద్దలు మధ్యవర్తిత్వం చేసి సమస్యను చర్చల ద్వారా పరిష్కరించేందుకు ప్రయత్నించారు. ఈ నీచమైన చర్యకు పాల్పడిన వ్యక్తి ఆ ప్రజా ప్రతినిధికి స్వయాన బాబాయ్ అవ్వడం గమనార్హం.ఇలాంటి ఘటనలు సమాజంలో మహిళలు, బాలికల భద్రతపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. మైనర్‌పై దాడి చేయడానికి ప్రయత్నించిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలనే డిమాండ్ వినిపిస్తోంది.

సింగరేణి ఇల్లందులో ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరం ప్రారంభం

- పిల్లల్లో క్రీడాస్ఫూర్తి పెంపొందించాలి

ఇల్లందు అర్బన్ , ఏప్రిల్ 27, ప్రభాతవార్త :

ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, ఇల్లందు ఏరియాలోని సింగరేణి రన్నర్స్ గోల్స్ స్టేడియం (24 ఏరియా)లో వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ఇల్లందు ఏరియా ఎస్ఓ టు జీఎం డి. రామస్వామి హాజరై శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, వారి పిల్లలకు ఫుట్‌బాల్, బాస్కెట్‌బాల్ క్రీడల్లో శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. క్రీడలు పిల్లల శారీరక, మానసిక వికాసానికి ఎంతో దోహదపడతాయని, చిన్ననాటి నుంచే క్రీడాస్ఫూర్తి పెంపొందించుకోవాలని సూచించారు.వేసవి సెలవుల్లో మొబైల్ ఫోన్లు, వాట్సాప్‌లతో సమయం వృథా చేయకుండా క్రీడలపై దృష్టి పెట్టాలని, శిక్షకులు చెప్పే మెళకువలను పాటిస్తూ ప్రతిభను చాటుకోవాలని పిల్లలకు పిలుపునిచ్చారు. ఈ శిక్షణ శిబిరం 25 రోజులపాటు నిర్వహించబడుతుందని, అనుభవజ్ఞులైన కోచ్‌లను నియమించినట్లు తెలిపారు. ఉద్యోగుల పిల్లలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డీజీఎం (పర్సనల్) అజ్మీర తుకారాం, డివైపీఎం శ్యాంప్రసాద్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ జి. సుధాకర్, అధికారుల సంఘం నుంచి నాగేశ్వరరావు, గుర్తింపు సంఘం నుంచి రాజారాం, ప్రాతినిధ్య సంఘం నుంచి డిప్యూటీ జనరల్ సెక్రటరీ మెహబూబ్, జనరల్ కెప్టెన్ దాట్ల శ్రీకాంత్, ఫుట్‌బాల్ కోచ్ రవిచంద్ర, ఎస్ఎస్ఎస్ కోఆర్డినేటర్ బి. కోట సాంబయ్య, బాస్కెట్‌బాల్ కోచ్ సుమిత్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు చేపట్టాలి

- ప్రజావాణిలో విజ్ఞప్తులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ అంకిత్

కొత్తగూడెం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:

ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత కాలపరిమితిలో పరిష్కరించేలా వేగవంతమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, గృహ నిర్మాణ శాఖ పీడీ రవీంద్రనాథ్, కొత్తగూడెం ఆర్డీవోతో కలిసి కలెక్టర్ ప్రజల వినతులను స్వయంగా స్వీకరించారు. జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను లిఖితపూర్వకంగా సమర్పించగా, వాటిని శ్రద్ధగా విన్న కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు వెంటనే ఎండార్స్ చేసి తక్షణ నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిరక్ష్యం చోటుచేసుకోకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అర్హులైన వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రజావాణిలో స్వీకరించిన పలు దరఖాస్తులను పరిశీలించి సంబంధిత అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశారు. ప్రతి ఫిర్యాదుపై శాఖాధిపతులు వ్యక్తిగత పర్యవేక్షణ చేపట్టి, నిర్ణీత

గడువులో పరిష్కారం అందించేలా చర్యలు పూర్తి చేయాలని, పెండింగ్ లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా సమర్థవంతమైన పరిపాలన అందించడంలో అధికారులు కట్టుబడి ఉండాలని తెలిపారు. దుమ్ముగూడెం మండలం చిన్న కమలాపురం గ్రామానికి చెందిన పూనెం ముత్తయ్య, పాల్వంచ 44వ డివిజన్ గాంధీనగర్‌కు చెందిన వీరమల్ల దుర్గారాణి, పాల్వంచ మండలం సత్యనారాయణపురం గ్రామానికి చెందిన కృష్ణ, భద్రాచలం పట్టణానికి చెందిన నొల్లి గోవిందమ్మ, కొత్తగూడెం విద్యానగర్ కాలనీ 5వ వార్డుకు చెందిన లంక లీలా వితంతు పెన్షన్ కోసం తమ దరఖాస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రైతు ముంగిట శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- పోస్టర్లు ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అంకిత్..

కొత్తగూడెం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 డేస్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా వ్యవసాయ రంగ అభివృద్ధికి రూపొందించిన ప్రచార పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ అంకిత్ సోమవారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం, వ్యవసాయ ఉత్పాదకత పెంపు, సుస్థిర వ్యవసాయ విధానాల ప్రోత్సాహం వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం భద్రాద్రి కొత్తగూడెం, వ్యవసాయ శాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్న "రైతు ముంగిట శాస్త్రవేత్తలు" కార్యక్రమం ఏప్రిల్ 27వ తేదీ నుంచి మే 24వ తేదీ వరకు జిల్లాలోని 23 మండలాల్లో నిర్వహించబడుతుందని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా శాస్త్రవేత్తలు నేరుగా గ్రామాలకు వెళ్లి రైతులకు ఆధునిక మరియు శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు తక్కువ యూరియాను వాడి సాగు ఖర్చులను తగ్గించుకోవడం ద్వారా నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం, అవసరం మేరకే రసాయనాలను వినియోగించి ప్రకృతిని సంరక్షించడం, పంట మార్పిడిని పాటించడం ద్వారా సుస్థిర వ్యవసాయాన్ని కొనసాగించడం వంటి అంశాలపై వివరంగా తెలియజేస్తారు.

అదేవిధంగా మార్కెట్లో గిరాకీ ఉన్న వరి రకాలను సాగు చేసి అధిక ఆదాయం పొందడం, సాగునీటిని ఆదా చేసి భావితరాలకు వనరులను అందించడం, సేంద్రీయ పద్ధతులను అనుసరించడం ద్వారా ఆరోగ్యకరమైన ఆహారాన్ని పొందడం వంటి ముఖ్యమైన సూచనలు కూడా రైతులకు అందజేస్తారు. రైతులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని శాస్త్రవేత్తల సూచనలు అమలు చేస్తే మెరుగైన దిగుబడులు సాధించడంతో పాటు ఆర్థికంగా బలపడగలరని కలెక్టర్ అంకిత్ తెలిపారు . సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం ఆర్డీవో మధు, కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త భరత్, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉపశమనం కోసం కూలింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలి...

- సీజనల్ వ్యాధుల నివారణ - హెచ్‌పీవీ టీకాపై అవగాహనకు ప్రాధాన్యం

- జిల్లా కలెక్టర్ అంకిత్

కొత్తగూడెం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఏప్రిల్ 16 నుండి మే 15 వరకు నిర్వహిస్తున్న కార్యక్రమాల నేపథ్యంలో, వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజల ఆరోగ్య రక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. సీజనల్ వ్యాధుల నియంత్రణ, తాగునీటి అందుబాటు, వడదెబ్బ నివారణ చర్యలు, అలాగే హెచ్‌పీవీ టీకాపై అవగాహన అంశాలపై కోఆర్డినేషన్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అంకిత్ అధ్యక్షతన సోమవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా నమోదవుతున్న అధిక ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రజలకు తక్షణ ఉపశమనం కలిగించే చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రధాన రహదారులు, బస్ స్టాండ్లు, ప్రజా రద్దీ ప్రదేశాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేసి చల్లటి తాగునీరు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. వడదెబ్బ బాధితులకు ఉపశమనం కలిగేలా ప్రధాన కూడళ్లలో కూలింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి, కూలర్లు, ఫ్యాన్లు, విశ్రాంతి సదుపాయాలు కల్పించాలని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం పనిస్థలాల్లో కార్మికులకు తప్పనిసరిగా నీడ ఏర్పాటుకు షామియానాలు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. ప్రతి అంగన్వాడీ కేంద్రం, ఆశా వర్కర్ల, పని ప్రదేశాలలో వడ్డ ఓఆర్ఎస్ ప్యాకెట్లు సమృద్ధిగా నిల్వ ఉంచి, అవసరమైనప్పుడు వెంటనే ప్రజలకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామ స్థాయిలో వేసవి జాగ్రత్తలపై విస్తృత ప్రచారం నిర్వహించి, తాగునీరు ఎక్కువగా తీసుకోవడం, మధ్యాహ్న సమయంలో బయట తిరగకపోవడం

వంటి సూచనలు ప్రజలకు చేరవేయాలని తెలిపారు. సీజనల్ వ్యాధుల నివారణలో భాగంగా పారిశుద్ధ్య కార్యక్రమాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించారు. డ్రైనేజీల శుభ్రపరచడం, నిల్వ నీరు తొలగించడం, చెత్త నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి, మలేరియా, డెంగ్యూ వ్యాధుల నివారణకు చర్యలు చేపట్టాలని అన్నారు . జూన్ నెలను యాంటీ మలేరియా మాసంగా, జూలై నెలను యాంటీ డెంగ్యూ మాసంగా నిర్వహిస్తూ ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. బాలికల ఆరోగ్య రక్షణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న హెచ్‌పీవీ టీకాపై అపోహలు తొలగించి విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఈ టీకా 2006 సంవత్సరం నుంచే వినియోగంలో ఉందని, దీని భద్రత మరియు ప్రభావం అనేక అధ్యయనాల ద్వారా నిరూపితమైందని తెలిపారు. మహిళల్లో గర్భాశయ క్యాన్సర్ నివారణలో ఈ టీకా కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. 14 సంవత్సరాల లోపు బాలికలందరికీ సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా ఈ టీకా అందుబాటులో ఉందని, తల్లిదండ్రులు తమ కుమార్తెలకు తప్పనిసరిగా టీకా వేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, గృహ నిర్మాణ శాఖ పీడీ రవీంద్రనాథ్, కొత్తగూడెం ఆర్డీవో మధు, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి, జిల్లా వైద్య శాఖ అధికారి తుకారాం రాథోడ్ అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

స్వీయ గణనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

- జిల్లా కలెక్టర్ అంకిత్

కొత్తగూడెం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:

జిల్లాలో జనగణన కార్యక్రమంలో భాగంగా ఈ నెల 26వ తేదీ నుండి మే 10వ తేదీ వరకు స్వీయ గణన ప్రక్రియ కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఆదివారం నుంచి డిజిటల్ జనగణన నమోదు కార్యక్రమం ప్రారంభమైన నేపథ్యంలో, సోమవారం రోజున కలెక్టర్ అంకిత్ తన నివాసంలో స్వయంగా స్వీయ గణన విధానంలో తన కుటుంబ వివరాలను ఆన్లైన్ ద్వారా నమోదు చేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఆన్లైన్ ద్వారా స్వయంగా వివరాలను నమోదు చేసుకోవడం వల్ల ప్రజల సమయం ఆదా కావడంతో పాటు ఖచ్చితమైన సమాచారం నమోదు చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. జిల్లాలోని ప్రతి ఒక్కరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకుని ముందుగానే తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. మే 11వ తేదీ నుండి ఎన్యుమరేటర్లు ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరిస్తారని, ఆ సమయంలో ఇప్పటికే స్వీయ గణన పూర్తి చేసిన వారు నమోదు సమయంలో పొందిన యూనిక్ ఐడీ నంబర్‌ను తెలియజేయాలని అన్నారు. స్వీయ గణన చేసిన ప్రతి ఒక్కరు తమకు వచ్చిన ఐడీ నంబర్‌ను జాగ్రత్తగా భద్రపరచుకోవాలని, తద్వారా ధృవీకరణ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండవచ్చని తెలిపారు. జనగణన ప్రక్రియ దేశ అభివృద్ధికి అత్యంత కీలకమైందని పేర్కొంటూ, జిల్లా ప్రజలు బాధ్యతతో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ అంకిత్ కోరారు. జనాభా లెక్కల స్వీయ గణనలో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొని ప్రభుత్వానికి సరైన సమాచారాన్ని అందించడంలో సహకరించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ పిలుపునిచ్చారు.

బిఆర్ఎస్ 26వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరించిన కాపు దంపతులు

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త: భారత రాష్ట్ర సమితి తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో రామవరం సెంటర్ కొత్తగూడెం బస్టాండ్ సెంటర్ రామవరం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆఫీస్‌లో బిఆర్ఎస్ పార్టీ 26 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ యొక్క జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య కార్పొరేట్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ తుమ్మ శ్రీనివాస్ కార్పొరేటర్ సాగర్ మాజీ వార్డ్ కౌన్సిలర్లు వేముల ప్రసాద్ బాబు, బండారి రుక్మాంగధర్ రావు, అంబుల వేణుగోపాల్,హుస్సేన్ మాజీ సర్పంచ్ గుమ్మడి సాగర్, టీబీజీకేఎస్ నాయకులు మహేందర్ నమిల్ల వెంకటేశ్వర్లు, సూరజ్ సూర్యనారాయణ రాజేష్ జైపాల్, సూరిబాబు, ఖాజా,ముద్దంగుల మహేష్, పూర్ణచంద్రరావుమనోజ్,షమ్మీ,, నగేష్,షరీఫ్ సుందర్ పాషి, బషీర్ బాబుజాన్, అక్బర్, రాజేందర్, చంద్రయ్య, అశోక్, బుద్ది మధు, దుబ్బ మధు,కన్ని శివకుమార్ జగడం కిరణ్,, కిరణ్, యశ్వంత్,సిద్దు, షోయబ్ అమన్, రాజు,లచ్చి రామ్ పాల్గొన్నారు.

ఫెర్టిలైజర్, పెస్టిసైడ్స్, సీడ్స్ డీలర్ల బంద్ విజయవంతం

- ప్రైవేట్ ఫెర్టిలైజర్ కంపెనీల తీరుపై

ఖమ్మంలో భారీ నిరసన ప్రదర్శన

ప్రభాతవార్త వ్యవసాయం ఖమ్మం ఏప్రిల్ 27:

ప్రవేట్ ఎరువుల కంపెనీల ఏకపక్ష విధానాలకు నిరసనగా ఫెర్టిలైజర్స్, సీడ్స్, పెస్టిసైడ్స్ డీలర్ల దేశవ్యాప్త బందుకు సంఘీభావంగా సోమవారం నాడు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బంధు విజయవంతమైనది తెలంగాణ అధ్యక్ష, కార్యదర్శులు నాగూర్లు వెంకటేశ్వ రావు, రామడుగు మనోహర్ రావు బందుకు పిలుపునిచ్చిన సందర్భంగా బంధు విజయవంతమైంది. రాష్ట్ర కార్యదర్శి రామడుగు మనోహర్ రావు జిల్లా కార్యదర్శిలు పుల్ల కొండం నాగేంద్రరావు, సివిపి చౌదరి, బోడేపూడి నాగేశ్వరరావు, తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 23 వేల మంది డీలర్లు బందులో పాల్గొని విజయవంతం చేశారన్నారు. ఖమ్మం గాంధీచౌక్ లోని గాంధీ విగ్రహ వరకు నిరసన ర్యాలీ చేసి గాంధీ విగ్రహానికి వినతి పత్రం

అందజేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సమస్యపై స్పందించి లింకు ప్రోడక్టు అంట గట్టకుండా మానివేయాలని డిమాండ్ చేశారు ప్రైవేట్ ఎరువుల కంపెనీలకు తగు సూచనలు చేసి దేశవ్యాప్త ఫెర్టిలైజర్ డీలర్లను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గొల్ల మురళి, మద్దిని పురుషోత్తం, గొర్రెపాటి మోహన్రావు, నల్లమోతు రవీంద్రనాథ్, నల్లజాల సత్యనారాయణ, వనమా కోటేశ్వరరావు, గూడుపు నాగరాజు, పునుకుల పృద్వి తో పాటు పెద్ద ఎత్తున విత్తనాల, ఎరువుల, పురుగు మందుల వ్యాపారస్తులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించిన కార్పొరేటర్ పసుమర్తి

ప్రభాతవార్త గాంధీ చౌక్ ఏప్రిల్ 27:

బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా గాంధీ చౌక్ లోని 36వ డివిజన్లో స్థానిక కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో సోమవారం నాడు బిఆర్ఎస్ జండా ఎగరవేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్ రావు మాట్లాడుతూ తెలంగాణ ఆత్మగౌరవ జెండా ఎగిరిన చారిత్మాత్మక రోజు అని అసాధ్యం అనుకున్న దాన్ని సుసాధ్యం చేసి ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీదే అని కొనియాడారు. 2001 ఏప్రిల్ 27న కేసీఆర్ ఎగరవేసిన గులాబీ జెండా నేడు తెలంగాణ ప్రగతి, ఆత్మగౌరవానికి ప్రత్యేకగా నిలిచిందని అదేవిధంగా జెండా ఆవిష్కరణ అనంతరం సుమారు 200 మంది ప్రజలకు పులిహోర, దద్దోజనం పెట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో డివిజన్

సెక్రెటరీ పిల్లుట్ల కృష్ణ, పట్టు గోపిక, షర్టు మధు, తాళ్లూరి శైలజ, ధనలక్షి మ్మ, వెలిశాల అశ్విని, రజిత తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రమైన నగరంగా ఖమ్మం ఆదర్శంగా నిలిచేలా చర్యలు...

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు..

- విస్తృతమైన రోడ్లు, 24 గంటల విద్యుత్, సరిపడా త్రాగునీరు రోడ్లు, డ్రైనేజీ, కాలనీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

- నగరంలోని 16వ డివిజన్లో కలెక్టర్తో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

ఖమ్మం టౌన్,ప్రభాతవార్త,ఏప్రిల్ 27:

సౌకర్యవంతమైన రోడ్లులు, ప్రజలకు మెరుగైన జీవన వసతులతో పరిశుభ్రమైన నగరంగా ఖమ్మం ఆదర్శంగా నిలిచే విధంగా చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.సోమవారం ఖమ్మం నగర కార్పొరేషన్ 16వ డివిజన్ ద్వసంలాపురం లో ఒక కోటి 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టిన సిసిరోడ్లు, సైడ్ డ్రైన్ నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్ పి.శ్రీజ తో కలిసి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం నగరాన్ని విస్తృత రహదారులు, సరిపడా తాగునీటి సరఫరా, 24 గంటల నిరంతర విద్యుత్ తో అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. పరిశుభ్రమైన నగరంగా ఖమ్మంను తీర్చిదిద్దుతామని చెప్పారు. రాష్ట్రంలో ఇతర మున్సిపాలిటీలు ఖమ్మాన్ని ఆదర్శంగా తీసుకునేలా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. పెండింగ్లో ఉన్న అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేస్తానని, పేదలు, మధ్యతరగతి, ధనికులు అనే తేడా లేకుండా అందరికీ అవసరమైన సదుపాయాలు అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఖమ్మంకు పలు నేషనల్ హైవేలు అదుబాటులోకి వచ్చాయని, రింగ్ రోడ్ ఏర్పాటు కానుందని, నగరానికి ట్రాఫిక్ సమస్యలు త్వరలో పరిష్కార మవుతాయని పేర్కొన్నారు. నగర అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజలకు మెరుగైన మౌళిక వసతులు కల్పించడమే లక్ష్యంగా రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలను దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ప్రతి డివిజన్లో సమగ్ర అభివృద్ధి పనులు చేపట్టి ఖమ్మంను ఆదర్శ నగరంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఖమ్మం నగరాన్ని నాలుగు వైపులా సమగ్రంగా అభివృద్ధి చేసే దిశగా కృషి చేస్తున్నామని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి డివిజన్కు నిధులు కేటాయిస్తూ సమాన అభివృద్ధిని సాధిస్తున్నామని చెప్పారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ మాట్లాడుతూ... ఖమ్మం జిల్లా ముగ్గురు మంత్రులు ఉన్నారని, ప్రజల అభ్యర్థన మేరకు అభివృద్ధి పనులు మంజూరు చేస్తున్నారని వారి అమలు అధికారులుగా వేగవంతం చేస్తామని అన్నారు. నగరంలో రోడ్డు విస్తరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, మంత్రులు ఎవరినీ నొప్పించకుండా ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. యూజీడీ పనులు, అధునికంగా వ్యవసాయ మార్కెట్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని, కేబుల్ బ్రిడ్జి, మున్నేరు రిటైనింగ్ వాల్ పనులు కూడా వేగవంతంగా కొనసాగుతున్నాయని

తెలిపారు. రాబోయే మూడు సంవత్సరాల్లో ఖమ్మం నగరం ఆదర్శ నగరంగా మారుతుందని, మంత్రి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు అందరూ సహకరించాలని కోరారు. ప్రభుత్వ మార్గదర్శకత్వం లో నగర పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ప్రధాన రహదారుల విస్తరణ పనులు, అన్ని డివిజన్లలో రోడ్డు పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు.ఆనతరం ద్వసంలాపురం వద్ద ఖమ్మం దేవరపల్లి నేషనల్ హైవే పై మున్నేరు రైల్వే బ్రిడ్జ్ వద్ద వంతన, ఖమ్మం కు ఎంట్రీ, ఎగ్జిట్ ప్లాయింట్ పనులను కలెక్టర్ దివాకర్ టి.ఎస్ తో కలిసి మంత్రి తుమ్మల పరిశీలించారు. పనులు వేగ వంతంగా చేపట్టి రహదారులకు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను మంత్రి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, డివిజన్ కార్పొరేటర్లు మేడారపు వెంకటేశ్వర్లు, కమర్తపు మురళి, సంబంధిత జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

రేపటి ప్రజా దర్బార్ ఎల్లుండికి వాయిదా

ఖమ్మం రూరల్, ప్రభాతవార్త,ఏప్రిల్ 27:

పాలేరు నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి రేపు (మంగళవారం) నిర్వహించాల్సిన ప్రజా దర్బార్ కార్యక్రమం వాయిదా పడింది. మంత్రి హైదరాబాద్లో పలు అత్యవసర ప్రభుత్వ సమావేశాల్లో పాల్గొనాల్సి ఉన్నందున, ఈ కార్యక్రమాన్ని ఈ నెల 29వ తేదీ (బుధవారం) నాడు నిర్వహించనున్నట్లు మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

డిప్యూటీ సీఎం పిఆర్ఓ మధుసూదన్ మృతి బాధాకరం

- టియుడబ్ల్యూజె(టిజెఎఫ్) అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి దిగ్భ్రాంతి

- నేడు ఖమ్మం ప్రెస్ క్లబ్లో టీజేఎఫ్ ఆధ్వర్యంలో సంతాప సభ

ఖమ్మం ఏప్రిల్ 27, ప్రభాతవార్త:

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చీఫ్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ మారబోయిన మధు సూదన్ ఆకస్మిక మృతి పట్ల తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి జిల్లా కమిటీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. మధుసూదన్ సోమవారం తీవ్రమైన గుండె నొప్పితో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న జర్నలిస్టు నేతలు దిగ్భ్రాంతికి లోనయ్యారు.మంచి సహచర జర్నలిస్టు మిత్రుని కోల్పోవడం బాధాకరమని ఆయన మృతికి సంతాపాన్ని ప్రకటిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని ఒక ప్రకటనలో తెలియజేశారు.

– నేడు ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఉదయం 9 గంటలకు సంతాప సభ

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పిఆర్ఓ మారబోయిన మధుసూదన్ మృతికి నివాళిగా నేడు మంగళవారం ఉదయం 9 గంటలకు ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సంతాప సభ నిర్వహిస్తున్నట్లు టి జె ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు తెలిపారు. జర్నలిస్టు మిత్రులు అందరూ తప్పకుండా ఈ సంతాప సభకు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. ఒక నిజాయితీ గల పాత్రికేయుడ్ని కోల్పోవడం బాధా కరమని, మధు సూదన్ మృతి జర్నలిస్టు సమాజానికి తీరని లోటని పేర్కొన్నారు. నేడు జరిగే సంతాప సభకు జర్నలిస్టు మిత్రులు సకాలంలో హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

ఉపముఖ్యమంత్రి బట్టి పిఆర్ఓ మారబోయిన మధుసూదన్ గుండెపోటుతో అకాల మరణం

ప్రభాతవార్త గాంధీచౌక్ ఏప్రిల్ 27: తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చీఫ్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ అయిన మారబోయిన మధుసూదన్ తీవ్రమైన గుండెపోటుతో హైదరాబాదులోని అపోలో హాస్పిటల్లో మరణించారు. మధుసూదన్ గతంలో ప్రముఖ పత్రికలలో సీనియర్ జర్నలిస్టుగా కీలక బాధ్యతలను నిర్వహించారు. విధి నిర్వహణలో నికార్సైన పాత్రికేయుడిగా పనిచేశారు. సోమవారం మధ్యాహ్నం చాతి నొప్పి రావటంతో స్థానిక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో గుండెనొప్పి మరొకసారి రావడంతో అపోలో ఆసుపత్రికి మెరుగైన చికిత్స కోసం తరలించారు అక్కడే చికిత్స పొందుతున్న సమయంలో మరో మారు తీవ్ర గుండెనొప్పి రావటంతో మృతి చెందారు. మారబోయిన మధుసూదన్ మృతి పట్ల ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అత్యంత నిజాయితీ గల పాత్రికేయుని కోల్పోవడం బాధాకరంగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మధుసూదన్ వృత్తి పట్ల అత్యంత నిబద్ధత కలిగిన పాత్రికేయుడని బట్టి తెలియజేశారు. ఈ కష్ట సమయంలో ఆ కుటుంబానికి ఆత్మస్థైర్యం కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలియజేశారు. ఆ కుటుంబానికి అండగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు.

ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ

పినపాక, ప్రభాతవార్త, ఏప్రిల్ 27:

మండల కేంద్రం పినపాక గ్రామంలో జాతీయ ఉపాధి హామీ కూలీలకు డీసీసీ ఉపాధ్యక్షులు గోడిశారామనాధం ఆధ్వర్యంలోమజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఉపాధి హామీ పనులు, కూలీలకు అందుతున్న సదుపాయాల గురించి కూలీలను అడిగి తెలుసుకున్నారు.ప్రస్తుతం ఎండ తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో కూలీలు వడదెబ్బకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.మండల పరిధిలో గల గ్రామపంచాయతీలలో ఉపాధి హామీ కార్మికులకు మజ్జిగ పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.72 సంవత్సరాల వయసులో మజ్జిగ క్యాన్ భుజంపై మూసుకొని వెళ్లి ఉపాధి హామీ కార్మికులకు స్వయంగా అయన అందజేశారు.కార్యక్రమంలో పినపాక

సర్పంచ్ అరిగెల అలివేలు,ఉప సర్పంచ్ బోడ తిరుపతి, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు,కాంగ్రెస్ నాయకులు స్వతంత్ర రెడ్డి,కొండేరు సంపత్, మార్తా మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

మండలంలో ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

అశ్వాపురం, ప్రభాతవార్త, ఏప్రిల్ 27;

అశ్వాపురం మండల వ్యాప్తంగా బి ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు,మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్ ఆధ్వర్యంలో జెండా ఎగరవేసి అనంతరం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ సాధనే లక్ష్యంగా పురుడుపోసుకున్న జెండా ఈ గులాబీ జెండా అని, గుండె గుండెను తట్టిలేపిన గులాబీ జెండా..నెరైలు బారిన నెలల నుండి,డొక్కలెండిన తెలంగాణ రైతన్నల వెన్ను పూసల నుండి పుట్టిన పోరాట జెండా పోరాటాలే పునాదులుగా,త్యాగాలే అస్తిత్వంగా, కోట్లాది ప్రజల గుండె చప్పుడైన జెండా ఊరూరా ఉద్యమాగ్ని రగిల్చి తెలంగాణ గడ్డపై ఉద్యమ పార్టీగా ఉద్భవించి రాజకీయ సునామి సృష్టించిన బి ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావ మంచి 25 సంవత్సరాలు పూర్తి అయిందని,గులాబి జెండా పురుడుపోసుకున్న సుదినమని,దశాబ్దాల ప్రత్యేక తెలంగాణ స్వప్నాన్ని 14 ఏళ్ల ఉద్యమ ప్రస్థానంతో సాకారం చేసి,10 ఏళ్ల బంగారు తెలంగాణ నిర్మాణంలో తెలంగాణ ప్రజల ఇంటిపార్టీగా ఎదిగిన జెండా భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవ శుభ సందర్భంగా,ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకోవటం ప్రతి బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్త గర్వపడతారని అన్నారు.అధికారంలో ఉన్నా,ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల

గుండెల్లో నిలిచేది ఒక గులాబీ జెండా మాత్రమే అని రాబోయే రోజుల్లో మళ్లీ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావటమే లక్ష్యంగా, నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుల ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమాలలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి,మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం,సీనియర్ నాయకులు కందుల కృష్ణార్జునరావ్, సూది రెడ్డి గోపాలకృష్ణారెడ్డి,నక్కనబోయిన పాపారావు,చిలక వెంకటరామయ్య,భూక్య చందూలాల్,చుంచు రామ్మూర్తి,మండల యువజన విభాగం అధ్యక్షులు గద్దల రామకృష్ణ,సర్పంచ్ లు లకావత్ రామారావు,మంద్రు రామకృష్ణ,కోంద్రు సోమయ్య, గుర్రం సమ్మయ్య, తాటి వెంకటలక్ష్మి మ్మ, కల్లేటి నాగమణి, మల్లెలమడుగు ఉప సర్పంచ్ గాడిద మహేష్,నాయకులు గొర్రెముచ్చు వెంకటరమణ,శివారపు డాక్టర్ బాబు,గుంపేన శ్రీను మందా హుస్సేన్,శెట్టుపల్లి శేఖర్,మురికిపూడి అశోక్,ఊకె సతీష్,రమేష్,గద్దల చందు,కాలువ సంసోన్ తదితర యువజన నాయకులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్క కార్యకర్త పార్టీ బలోపేతం కోసం పని చేయాలి

- మణుగూరులో బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవంలో

మండల పార్టీ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 27:

మణుగూరు పట్టణం లో బీఆ ర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర సమితి గా ఆవిర్భవించి భారత రాష్ట్ర సమితిగా రూపాంతరం చెంది 25 సంవత్సరాల నుండి 26 సంవత్సరంలో అడుగుపెట్టిన సందర్భంగా మణుగూరు బీ ఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు జెండా ఆవిష్కరించారు. అనంతరం అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సమితి తెలంగాణ రాష్ట్ర విభజన కోసం ఆనాటి తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావ వ్యవస్థాపకులు కేసీఆర్ స్థాపించారని అన్నారు. తెలంగాణ ఉద్యమం, తెలంగాణ ఏర్పడిన తర్వాత కేసీఆర్ 10 సంవత్సరాలు పాలించినటువంటి పాలనే దిక్సూచి అని పార్టీ

నాయకులు,కార్యకర్తలు అందరం కలిసి సమన్వయంతో పనిచేసి ఆవిర్భావ దినోత్సవం స్ఫూర్తిగా తీసుకొని రానున్న ఏ ఎన్నికల్లో అయినా విజయం సాధించడం కోసం మనం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కుంట లక్ష్మణ్,మాజీ జడ్పిటిసి పోశం నరసింహారావు,వట్టం రాంబాబు,ఎడ్ల శ్రీనివాస్, ముత్యం బాబు ఆడపా అప్పారావు,ఆవుల నరసింహారావు, ముద్దంగుల కృష్ణ,బీసీ సెల్ అక్కి నరసింహారావు,ఎస్సీ సెల్ వేల్పుల సురేష్, యువజన అధ్యక్షులు బోసెట్టి రవి, గుర్రం సుజన్,ఉపసర్పంచ్లు, వార్డ్ మెంబర్లు,పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పాయంను కలిసిన సర్పంచ్

- పలు సమస్యలపై వినతి

పత్రంఅశ్వాపురం,ప్రభాతవార్త ఏప్రిల్ 27:

మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ను వెంకటాపురం సర్పంచ్ మడకం మూలమ్మ మర్యాదపూర్వకంగా కలిసి గ్రామ పంచాయతీ లోని పలు సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. గ్రామ పంచాయతీ కి ఇందిరమ్మ ఇళ్లు, పాలవాగు గ్రామానికి గ్రావెల్ రహదారి, వాటర్ ట్యాంక్ ను మంజూరు చేయాలని కోరారు. ఈ సమస్యలపై ఎమ్మెల్యే పాయం స్పందిస్తూ త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తారని హామీ ఇచ్చారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు షేక్ అంకుష్ అలీ,మడకం భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలి

- మణుగూరు తహసీల్దార్‌కు మండల గోవు

ఆహ్వాన్ అభియాన్ సమస్త నాయకులు వినతి

మణుగూరు, ప్రభాతవార్త ఏప్రిల్ 27:

మణుగూరు మండల గోవు ఆహ్వాన్ అభియాన్ సమస్త ఆధ్వర్యంలో సోమవారం గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని కోరుతూ మణుగూరు తహసీల్దార్ అద్దంకి నరేష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో లింగంపల్లి రమేష్ .కట్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.



వారాంతపు సంతను సద్వినియోగం చేసుకోండి

- ప్రజలకు వ్యాపారస్తులకు సర్పంచ్ మర్రి సంధ్య పిలుపు

అశ్వాపురం, ప్రభాతవార్త, ఏప్రిల్ 27:

మొండికుంట గ్రామపంచాయతీలోని మొండికుంట మెయిన్ రోడ్ నందు మే రెండవ తారీకు నుండి నిర్వహించే వారాంతపు సంతను మండల ప్రజలు వ్యాపారస్తులు సద్వినియోగం చేసుకోవాలని మొండికుంట సర్పంచ్ మర్రి సంధ్య కోరారు. ఈ మేరకు సోమవారం అశ్వాపురం సంతలో వ్యాపారాలు నిర్వహించే వ్యాపారస్తులను కలిసి మొండికుంట గ్రామంలో శనివారం నుండి నిర్వహించబోయే వారాంతపు సంత లో పాల్గొనాలని ఆహ్వానించారు. వ్యాపారస్తులకు గ్రామపంచాయతీ అన్ని వసతులు కల్పిస్తుందన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మరి సంధ్య మాట్లాడుతూ మీ రెండో తారీకు నుండి మొండికుంట మెయిన్ రోడ్డు నందు వారాంతపు సంత నిర్వహిస్తున్నామని,ఈ సంతలో కూరగాయలు,ఆకుకూరలు చిరుధాన్యాలు,పప్పులు, చేపలు,మాంసం, ఫ్యాన్సీ వస్తువులు,దినసరి అవసరాల సరుకులు,గ్రామీణ ఉత్పత్తులు అందుబాటులో సరసమైన ధరలకు లభిస్తాయని, ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంధ్య గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పిల్లలు పౌష్టికాహారం తీసుకోవాలి

- డిప్యూటీ డీఎంఅండ్ హెచ్ వో డాక్టర్ శ్రీధర్

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 27:

మణుగూరు పట్టణం లోని శివలింగాపురం చిల్డ్రన్స్ హోమ్ నందు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సోమవారం పిల్లల భద్రత, రక్షణ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీ ఎం అండ్ హెచ్ వో డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ పిల్లలు పౌష్టికాహారం తీసుకుంటు శారీరక మానసిక ఆరోగ్యం పెంచు కోవాలని అన్నారు.మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మంచి స్నేహం పెంచుకోవాలని, శారీరకంగా ఎవరైనా ఇబ్బందికి గురిచేస్తే సంబంధిత అధికారులకు తెలియజేయాలని అన్నారు. ఒంటరిగా తిరగ కుండా, సమూహం కలిసి తిరగాలని సూచించారు. తొలుత హెల్త్ క్యాంప్ నిర్వహించి పిల్లలకు రక్త పరీక్షలు నిర్వహించి, రక్త హీనత ఉన్న అమ్మాయిని రిఫర్ చేయడం జరిగిందని తెలిపారు.అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి సమయ పాలన పాటించాలని, అన్ని ఆరోగ్య కార్యక్రమాలను ఆన్ లైన్ లో పొందుపర్చాలని, అన్ని టార్గెట్లు పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో . డి డబ్ల్యు వో స్వర్ణ లతా లెనినా,డీసీపీవో హరి కుమార్, సీఐ నాగ బాబు ,,డాక్టర్ ఉమాదేవి, డాక్టర్ పావని ,సీడీపీవో జయ లక్ష్మి మ్మ తదితరులు పాల్గొన్నారు.

ఇల్లందులో ఎరువుల వ్యాపారుల బంద్

ఇల్లందు అర్బన్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:

ఫెర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆ సంఘం రాష్ట్ర అసోసియేషన్ పిలుపుమేరకు సోమవారం సంపూర్ణ బంధు పాటించారు.ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు నాళ్ల సోమసుందర్, మండల అధ్యక్షులు పొద్దుటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ..ఫెర్టిలైజర్ కంపెనీలు డీలర్ల పై అదనపు భారాన్ని మోపుతున్నాయని కంపెనీలు డీలర్లకు ఇచ్చే సామానుకు లింకు ప్రొడక్టులు ముడి పెడుతున్నాయని అదేవిధంగా రవాణా చార్జీలు అదనంగా మోపుతున్నారని డీలర్లకు కమిషన్ పెంచడం లేదని అందువలన బంధు పాటిస్తున్నామని తెలిపారు.ఈ విషయంపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపి తమకు న్యాయం చేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్

చేశారు.లేనిపక్షంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో డీలర్లు నారాయణదాసు లాహోటి,ఆంజనేయులు,ఉపేందర్,పవన్ లోయ,మెట్ల కృష్ణ,రాజేష్,యుగేందర్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

పెట్రోల్ బంకులలో నో స్టాక్...

- పెట్రోల్ డీజిల్ కొరత వాహనదారులకు తీవ్ర ఇక్కట్లు...

- కొరత వదంతుల నేపథ్యంలో ఊపు అందుకున్న బ్లాక్ మార్కెట్..

- కొరత లేదంటున్న అధికారులు...

టేకులపల్లి ఏప్రిల్ 27 ప్రభాతవార్త:

పెట్రోల్ డీజిల్ కొరత నేపథ్యంలో బ్లాక్ మార్కెట్ దందా ఉప్పందుకుంది గత రెండు రోజుల నుండి టేకులపల్లి మండల వ్యాప్తంగా ప్రజలు వాహనదారులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు బంకులలో పెట్రోల్ డీజిల్ లేక నో స్టాక్ బోర్డులు దర్శనం ఇవ్వడంతో రైతులు వ్యవసాయదారులకు ఇబ్బంది తప్పడం లేదు కొరత నేపథ్యంలో అధికారులు కొరత లేదని చెప్తున్నప్పటికీ ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు దీని దృశ్య బంకులలో డీజిల్ పెట్రోల్ నీలలు ఉండే విధంగా చర్యలు తీసుకొని వాహనదారులకు ప్రయాణికులకు అసౌకర్యాలు కలగకుండా చూడాలని ప్రజలు వాపోతున్నారు దీనిని అదునుగా చేసుకొని కొంతమంది పెట్రోల్ డీజిల్ పై బ్లాక్ తెర లేపుతున్నారు దీనిపై స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సమాజంలో మీడియా పాత్ర కీలకం

ఇల్లందు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:

సమాజంలో మీడియా పాత్ర ఎంతో కీలకమని ఇల్లందు డిఎస్పి యు వెంకన్న బాబు అన్నారు. సోమవారం స్థానిక డిఎస్పి కార్యాలయంలో ఇల్లందు ప్రెస్ క్లబ్ పాకెట్ కార్డులను డిఎస్పి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ సమాజంలో జరిగే ప్రతి ఒక్క విషయాన్ని కులంకుశంగా ప్రజలకు తెలియజేసేదే మీడియా రంగం అన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య మీడియార రంగం వారధిగా ఉంటుందని తెలిపారు. సమాజ మార్పులో మీడియా రంగం మరింత చొరవ చూపాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. అనంతరం ఇల్లందు ప్రెస్క్లబ్ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు మాటేటి మధుబాబు, తాడూరి

శేఖర్, కోశాధికారి గౌరిశెట్టి విజ్ఞాన్, ఉపాధ్యక్షుడు కల్లేపల్లి రవి, సహాయ కార్యదర్శి చాంద్ పాషా, గుగులోత్ రాజేష్, రిపోర్టర్లు బత్తుల రాధాకృష్ణ, సరికొండ ప్రసాద్, సాధనపల్లి నందు, ధరావత్ వీరన్న, అబ్బూరి డానియల్, గంట మహేందర్ రెడ్డి, జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

గోవులను రక్షించండి - బిజెపి నాయకులు పూనియా నాయక్

టేకులపల్లి ఏప్రిల్ 27 ప్రభాతవార్త:

టేకులపల్లి మండల వ్యాప్తంగా హిందువుల దైవంగా పూజించే గోవులను రక్షణ కల్పించాలని టేకులపల్లి తహసిల్దార్ వీరభద్రం కు వినతి పత్రం అందజేస్తున్న బిజెపి నియోజకవర్గ నాయకులు బోడ పూనియా నాయక్ ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఏకకాలంలో అన్ని మండలాల్లో తహసీల్దారులకు వినతులు అందజేశామని గోరక్షణకై రక్షణ కల్పించకపోతే ఒక ఉద్యమం మొదలవుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో

బొడ్డుపల్లి బ్రహ్మాచారి, చిక్క వెంకటేశ్వర్లు, నెల్లూరి సత్యం, బానోతు గంగ, సబిత, నాగేందర్, ధరావత్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఇల్లందు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:

భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక జెకె కాలనీలోని బిఆర్ఎస్ నియోజకవర్గ కార్యాలయంలో ఉద్యమ నాయకుడు సిలివేరు సత్యనారాయణ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు దండు సారయ్య, పింగళి అనూహ్య, మాజీ కౌన్సిలర్లు కటకం పద్మావతి, తోట లలితా శారద, వాంకుడోత్ తార, నాయకులు పరుచూరి వెంకటేశ్వర్లు, గిన్నారపు రాజేష్, పాబోలు మణికిరణ్, బొడ్డుపల్లి సతీష్, సిరిమల్లె రాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

- దిండిగల ఆధ్వర్యంలో..

తెలంగాణ ఉద్యమ నాయకుడు, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ ఆధ్వర్యంలో స్థానిక జగదాంబ సెంటర్ లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం పార్టీ జెండాను దిండిగల రాజేందర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ 60 ఏళ్ల గోసలు తీర్చడానికి కేసీఆర్ నాయకత్వంలో 2001, ఏప్రిల్ 27న హైదరాబాద్ జలదృశ్యంలో ప్రారంభమైన ఉద్యమ పార్టీ 14 సంవత్సరాల అవిశ్రాంత పోరాటంతో ప్రాణాలను బలంగా పెట్టి రాష్ట్రాన్ని కెసిఆర్ నాయకత్వంలో సాధించడం జరిగిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అగ్రభాగాన నిలిపిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కె దక్కుతుందని తెలిపారు. కెసిఆర్ పాలనలో అభివృద్ధి సంక్షేమం జోడు గుర్రాల మాదిరిగా పరిగెత్తి ప్రజలు సుఖసంతోషాలతో ఆనందంగా ఉన్నారని పేర్కొన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలలో మరల రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని, మరో మారు రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేసీఆర్ ప్రమాణస్వీకారం చేస్తారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు ఎస్ రంగనాథ్, మున్సిపల్ కౌన్సిలర్లు దండు సారయ్య, పింగళి అనూహ్య, నాయకులు శీలం రమేష్, అబ్దుల్ నబీ, బావు సింగ్, ఖమ్మంపాటి రేణుక, దాస్యం ప్రమోద్ కుమార్, కటకం పద్మావతి, వసంతరావు, శ్రీను, రాజేష్, ఉపేందర్, లలిత్ పాసి, చిన్నారి, నాగరాజు, సువర్ణపాక సత్యనారాయణ, శంకర్, బండారు వెంకన్న, బండారు శ్రీను, గడ్డి శ్రీను, ఇమ్రాన్, కుంట నవాబ్, కొక్కు సరిత, సామల రవితేజ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

- మండల పార్టీ ఆధ్వర్యంలో..

బిఆర్ఎస్ ఇల్లందు మండల అధ్యక్షుడు శీలం రమేష్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక కరెంట్ ఆఫీస్ సమీపంలో శ్రీరామ్ రమేష్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ నమ్మి మోసపోయారని, రానున్న ఎన్నికల్లో మరల రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

డీజిల్, పెట్రోల్, గ్యాస్ కొరతలు నివారించాలి : పిఐఎల్

గుండాల ఏప్రిల్ 27 ప్రభాతవార్త: గత రెండు, మూడు రోజుల నుండి మండలంలో పెట్రోల్ బంక్ లలో డీజిల్ ,పెట్రోల్ లేకపోవడంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని ప్రగతిశీల యువజన సంఘం (పిఐఎల్) జిల్లా కార్యదర్శి పర్శక రవి డిమాండ్ చేశారు. సోమవారం అయనపత్రిక విలేకరులకు పంపిన ప్రకటనలో జిల్లాలో పౌర సరఫరా అధికారులు జిల్లాలో పెట్రోల్, డీజిల్ కి ఎలాంటి కొరతల్లేవని, వాహనదారులు, ప్రయాణికులు ఎలాంటి ఆందోళనలు చెందవద్దని పేర్కొంటున్నప్పటికీ , బంక్ ల్లోపెట్రోల్, డీజిల్ లేదని నో స్టాక్ బోర్డులు పెడుతున్నారని అన్నారు. దీనిపై పౌరసరపర అధికారులు, మండల తహసిల్దార్ స్పందించి పెట్రోల్ బంకుల్లో డీజిల్, పెట్రోల్ నిలువలు ఉండే విధంగా చర్యలు తీసుకొని వాహనదారులకు, ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా చూడాలనికోరారు.

పొంబోయిన ముత్తయ్య, ఎస్కే ఖదీర్ లకు ఘన సన్మానం

గుండాల, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్ స్కూల్ ప్రాంగణంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెంబోని ముత్తయ్య ఎస్కే కదిర్లకు సోమవారం ఘన సన్మానం మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల నాయకుడు వాంకుదోత్ బికోజి(అజయ్)అధ్యక్షతన జరిగిన సన్మాన కార్యక్రమంలో జిల్లా స్థాయిలో నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన పొంబోయిన ముత్తయ్య (జిల్లా ఉపాధ్యక్షులు) ఎస్కే ఖదీర్ (జిల్లా కార్యదర్శి) లను ఘనంగా సన్మానించారు. వీరి సన్మాన కార్యక్రమానికి వివిధ గ్రామ పంచాయతీల సర్పంచులు, మాజీ, తాజా ప్రజా ప్రతినిధులు తెలుగుదేశం పార్టీ గుండాల మండల అధ్యక్షులు తోలెంసాంబయ్య, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి వాగబోయిన రమేష్, బి ఎస్ పి మండల అధ్యక్షులు బొమ్మెర రాంబాబు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బొమ్మెర్ల నాగేష్, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు మానాల వెంకన్న వారి బృందం, గుండాల పుర ప్రముఖులు మానాల నారాయణమూర్తి ఎస్కే షాబీర్, బత్తిని సాయన్న డాక్టర్ మహిమూద్, యాసారపు తిరుపతి, తడిశెట్టి నాగరాజు, తడిశెట్టి రాంబాబు తదితరులు ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన సభలో పొంబోయిన ముత్తయ్య, ఎస్కే ఖదీర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకత్వం మాపై ఉంచిన నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా గుండాల మండల సమగ్ర అభివృద్ధికై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షురాలు తోటా దేవి ప్రసన్న సహాయ సహకారాలతో ముందుకు వెళ్తామని వారు ఈ సందర్భంగా అన్నారు. ఏజెన్సీ మారుమూల మండలమైన గుండాల అభివృద్ధినే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని వారుఈ సందర్భంగా అన్నారు. మా యొక్క సన్మాన కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ కుటుంబానికి గుండాల పుర ప్రముఖులకు, మీడియా మిత్రులకు వివిధ రాజకీయ పార్టీ నాయకులకు, కుల సంఘాల నాయకులకు హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ వూకే బుచ్చయ్య, సర్పంచులు ఈసం సంజీవరావు, ఢిల్లీ వసంతరావు, ఈసం సుమలత, శంభుని గూడెం ఉప సర్పంచ్ వట్టం కృష్ణ కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షులు బొబ్బిలి పవన్ కళ్యాణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.కె అబ్దుల్ నబీ, వూకే బాబురావు, వాంకుదోత్ రమేష్, ఎస్కే కాసిం, ఎస్ కే వాజీద్, ఎస్కే ఇస్రార్, పల్లపు రాజేష్, వాంకుదోత్ రాంచంద్ ,బొంగు చంద్రశేఖర్, గుర్రం పుష్పరాజ్, గడ్డం రాజేష్, బానోత్ నరేందర్, వీరసరపు భరత్, సనప రాంబాబు, గుండాల మాజీ ఉపసర్పంచ్ ధారావత్ ఆల్యా తదితరులు పాల్గొన్నారు.

తల్లాడ మేజర్ పంచాయితీ కార్యదర్శిగా ఎస్. హరికృష్ణ

తల్లాడ, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

తల్లాడ మేజర్ పంచాయితీ కార్యదర్శిగా ఎస్. హరికృష్ణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. మొన్నటి వరకు ఇక్కడ పనిచేసిన ఎన్‌యుఎంవి కృష్ణారావు ఎర్రుపాలెం మండలంకు బదిలీ అయ్యారు. జిల్లాలోనే మేజర్ పంచాయితీగా తల్లాడ గ్రామ పంచాయతీ ఒక్కటే మిగిలి ఉంది. రాజకీయంగా చైతన్యవంతమైన తల్లాడ మేజర్ పంచాయతీకి కార్యదర్శిగా

పనిచేయడం అంటే సాహసోపేత నిర్ణయంగా భావించాలి. పిల్లి గుడ్డిదనే సామేతగా మేజర్ పంచాయితీ కార్యదర్శిగా అమాయకంగా ఉంటే ఎంపిడిఓ కార్యాలయం సిబ్బంది కూడా బ్లాక్ మెయిల్ చేసే పరిస్థితులుంటాయి. అత్త సొమ్ము అల్లుడు దానం చేసిన విధంగా మండల పరిషత్ కార్యాలయంలో జరిగే కార్యక్రమాలకు తల్లాడ పంచాయతీ నుండి పనులు చక్కబెట్టాల్సిన పరిస్థితి ఉందంటే ఇక్కడ పంచాయితీ అధికారుల పనితీరుకు నిదర్శనంగా చెప్పవచ్చు. విచిత్రమేమిటంటే మండల పరిషత్ అధికారుల మెప్పు కోసం ఇక్కడ అధికారులు తహతహలాడుతుంటారు. సాధారణంగా అడ్మినిస్ట్రేషన్ విషయంలో పాలకవర్గం వచ్చాక కార్యదర్శి, సర్పంచ్ కనుసన్నల్లో కార్యకలాపాలు కొనసాగడం పాలకవర్గం లేని సమయంలో ఎంపిడిఓ స్పెషలాఫీసర్‌గా ఉండటం సహజం. దీనికి భిన్నంగా మండల పరిషత్తులో పనిచేసే దిక్కుమాలిన ఉద్యోగులు కూడా పంచాయితీపై నిన్నటి వరకు పెత్తనం చేసే పరిస్థితి నెలకొనగా నూతన కార్యదర్శి ఈ విషయాలపై భవిష్యత్తులో ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సి ఉంది. ఈ సందర్భంగా కార్యదర్శి సోమవారం సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డిలను కార్యాలయంలో కలవగా వారు శాలువాతో సన్మానించారు. సిబ్బంది విధులను కార్యదర్శి అడిగి తెలుసుకున్నట్లు తెలిసింది.

గంగదేవిపాడు సొసైటీలో ధాన్యం కొనుగోలు చేయాలని ఆందోళన

తల్లాడ, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

గంగదేవిపాడు సొసైటీలో ధాన్యం ఆరబోసి ఇరవై రోజులు కావస్తున్నా నేటికీ కొనుగోలు చేయకపోవడంతో సిపిఎం, బిజేపి నాయకులు సంయుక్తంగా తహశీల్దార్ టి.కరుణాకర్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. రబీలో పండించిన వరి ధాన్యాన్ని నేటి వరకు కొనుగోలు చేయకపోవడంతో రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని ఆర్బాటంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి ధాన్యాన్ని మాత్రం కొనడం లేదని తక్షణమే ధాన్యం కొనుగోలు చేసి రైతులను కాపాడాలని నాయకులు ఐనాల రామలింగేశ్వరరావు, ఆపతి వెంకట రామారావు, గాదె కృష్ణారావు, శెట్టిపల్లి లక్ష్మణరావు, రాయల రమేష్ డిమాండ్ చేశారు.



విజయవంతమైన తెలంగాణ ఫెర్టిలైజర్, పెస్టిసైడ్స్ అసోసియేషన్ బంద్

తల్లాడ, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

తెలంగాణ ఫెర్టిలైజర్, పెస్టిసైడ్స్ అసోసియేషన్ రాష్ట్ర బంద్ పిలుపు మేరకు తల్లాడలో బంద్ విజయవంతమైంది. తల్లాడ మండల చరిత్రలో ఫెర్టిలైజర్ అసోసియేషన్ వారు తొలిసారి రోడ్డెక్కారు. ఎరువుల ఉత్పత్తిదారుల సరఫరాపై రవాణా ఛార్జి ఇవ్వాలని, లింక్ ప్రొడక్టు లేకుండా ఎరువులు సరఫరా చేయాలని డిమాండ్ చేస్తున్న అసోసియేషన్ నాయకులు మొన్నటి వరకు లింక్ ప్రొడక్టును ప్రోత్సహించి ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించడంతో రోడ్డెక్కడం గమనార్హం. ఈ సందర్భంగా దుకాణాలు మూసివేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో నంబూరి మోహన్‌రావు, రేగళ్ళ పుల్లారెడ్డి, దగ్గుల నారాయణరెడ్డి పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించండి ఎమ్మెల్యే జారె

దమ్మపేట రూరల్ ఏప్రిల్ 27 ప్రభాతవార్త :

ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయించాలని, దళారుల చేతిలో మోసపోవద్దని అశ్వరావుపేట నియోజక వర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. సోమవారం దమ్మపేట మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన వరి

ధాన్యం కొనుగోలు కేంద్రం ను ఈ ఎమ్మెల్యే జారె ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతు సంక్షేమమే ప్రభుత్వానికి ప్రాధాన్యం అన్నారు. ప్రతి రైతు కష్టపడి పండించిన ప్రతి గింజను ప్రభుత్వం తగిన మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని తెలిపారు. సన్న రకం వరి ధాన్యానికి క్వింటాల్ కు రూ : 500 / బోనస్ అందజేస్తుందన్నారు. రైతులు ఎలాంటి ఆందోళన లేకుండా తమ పంటను సమీప కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు.మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేంద్రాల ద్వారా రైతులకు తగిన సదుపాయాలు కల్పించబడతాయని ధాన్యం తూకం చెల్లింపులు పారదర్శకంగా జరుగుతాయని పేర్కొన్నారు. దళారుల చేతిలో మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి, సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, గ్రామ అధ్యక్షుడు చినశెట్టి చిట్టిబాబు, సేవాదళ్ అధ్యక్షుడు గట్ల సర్వేశ్వరరావు, పెరుమాళ్ళ కృష్ణ, కక్కిరాల రమేష్ ,మార్కెట్ కమిటీ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

అశ్వారావుపేట రూరల్/అర్బన్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:

రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జారే ఆదినారాయణ పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో వ్యవసాయ కళాశాల అశ్వారావుపేట శాస్త్రవేత్తలు డాక్టర్ నాగాంజలి, డాక్టర్ కృష్ణతేజలు మండలంలోని తిరుమలకుంట గ్రామంలో సోమవారం "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ రైతులు ఆధునిక వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా సేంద్రీయ వ్యవసాయం, సిఫార్సు చేసిన మేరకు ఎరువుల యాజమాన్యం, పంట మార్పిడి, సాగునీటి ఆదా వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని రైతులను కోరారు. ఈ సందర్భంగా వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ హేమంత్ కుమార్ మాట్లాడుతూ రైతు సోదరులు ఈ ఆరు ముఖ్య అంశాలపై దృష్టి సారించి, రాబోయే వానాకాల పంట సాగుకు సమాయత్తం కావాలని సూచించారు. సేంద్రియ వ్యవసాయం యొక్క ప్రాముఖ్యతను, మార్కెట్లో గిరాకీ ఉన్న పంటలను సాగు చేయడం ద్వారా రైతులు అధిక లాభాలు గురించి తెలిపారు. అదే విదంగా పంట సాగు, సుస్థిర వ్యవసాయంలో భూసార పరీక్ష ప్రాముఖ్యత గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ రవికుమార్, ఆత్మ కమిటి చైర్మన్ వీరభద్రరావు, ఎంపీడీవో అప్పారావు, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్, తిరుమలకుంట సర్పంచ్, జిల్లా టెలికాం కమిటీ సభ్యులు రామలక్ష్మయ్య, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ స్వప్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగు, బాపిరెడ్డి, ఉద్యాన విస్తరణాధికారి ఈశ్వర్, ఆయిల్ పామ్ ఆఫీసర్ యశస్వి, ఆయిల్ పామ్ మానిటరింగ్ ఆఫీసర్ శివప్రసాద్, శ్రీనివాస్, విస్తరణాధికారి రవీంద్ర, రెడ్డిగూడెం సర్పంచ్ వెంకటరమణ, శ్రీను, రైతులు, కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పార్టీ అవిర్భావ దినోత్సవ వేడుకలు

దమ్మపేట రూరల్ ఏప్రిల్ 27 ప్రభాతవార్త :

దమ్మపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా పార్టీ శ్రేణులు అందరూ ముందుగా తెలంగాణ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించి అనంతరం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దొడ్డా రమేష్,ఉపాధ్యక్షులు గాజోబోయిన యేసు బాబు బిఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు.అనంతరం సర్పంచ్లు,వార్డు సభ్యులు

కలిసి కేక్ కట్ చేసారు,ఈ సందర్భంగా మండల అధ్యక్షులు దొడ్డా రమేష్ మాట్లాడుతూ తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక మన గులాబీ జెండా..! అలుపెరుగని పోరాటంతో రాష్ట్రాన్ని తెచ్చిన జెండా.. అభివృద్ధిలో తెలంగాణను అగ్రగామిగా నిలిపిన జెండా..! ఎత్తిన జెండాను దించకుండా పట్టుదల, నిబద్ధతతో ప్రయాణం చేసి ఎన్నో కుట్రలు, కుతంత్రాలను ఎదుర్కొని గమ్యాన్ని ముద్దాడిన ఉద్యమ వీరుడు మన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దశాబ్దాల స్వరాష్ట్ర పోరాటాలను గమ్యానికి చేర్చిన తెలంగాణ ఆస్తిత్వం బీఆర్ఎస్ పార్టీ అని తెలియజేశారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు అందరికీ భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సున్నం నాగమణి,వైస్ ఎంపీపీ దారా మల్లిఖార్జునరావు,నియోజకవర్గ నాయకులు సోయం వీరభద్రం, అంకత ఉమ మహేశ్వరావు,నాయకపోడు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రావుల శ్రీనివాసరావు,సర్పంచ్ లు కొమరం సుశీల,యట్ల రామదాసు,ఎలిగొటి మహేష్,మాజీ ఎంపీటీసీ కాసిని శ్రీను, మండల నాయకులు బేక్కం వెంకటేశ్వరావు,అబ్దుల్ జిన్న,సోడెం గంగరాజు,కృష్ణ,కోర్స వెంకటేశ్వరావు,బీసీ సంఘం మండల నాయకులు తాళ్ల వెంకటేశ్వరావు,పాకనాటి శ్రీను,పార్టీ కార్మిక సంఘం మండల అధ్యక్షులు గాజుబోయిన శ్రీనివాసరావు (ఆటో),ఎస్ సి సెల్ నాయకులు మద్దెల పుల్లారావు,వార్డు సభ్యులు భవాని కృష్ణ,ఉయ్యాల లక్ష్మీ నారాయణ,దారా రాము,రూప రాంబాబు,కొండముచ్చు నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ సర్వేలో ఎన్యుమరేటర్ల పాత్రే కీలకం

తహశీల్దార్ తిరుమలగిరి కరుణాకరరెడ్డి

తల్లాడ, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

కేంద్ర ప్రతిష్మాత్మకంగా చేపట్టిన డిజిటల్ సర్వేలో ఎన్యుమరేటర్ల పాత్రే కీలకం అని తహశీల్దార్ తిరుమలగిరి కరుణాకరరెడ్డి అన్నారు. స్థానిక రైతు వేదికలోమొదటి దశ ఎన్యుమరేటర్లకు, సూపర్‌వైజర్లకు మూడు రోజుల పాటు శిక్షణా కార్యక్రమాన్ని ఎంపిడిఓ ఏ. శ్రీధర్‌రాజు, ఎంఈఓ ఎన్ దామోదర ప్రసాద్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిజిటల్ సర్వేను ప్రామాణికంగా తీసుకుని ప్రభుత్వం పకట్బంధీగా సర్వే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, ఒక్కో ఎన్యుమేటర్‌కు 200 నుండి250 గృహాల్లో పేపర్‌లెస్ సర్వేకు శ్రీకారం చుట్టిందని, ఏడుగురు ఎన్యుమరేటర్లకు ఒక సూపర్‌వైజర్ పర్యవేక్షిస్తారని, శిక్షణలో నేర్చుకున్న అంశాలను సర్వేలో సమర్థవంతంగా చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఓ మధు తదితరులు పాల్గొన్నారు.

సామ్రాజ్యవాద, మతోన్మాదుల గుప్పెట్లో.. భారత్.

.సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బి వి రాఘవులు..తమ్మినేని..

కొణిజర్ల ఏప్రిల్ 27ప్రభాత వార్త :

సుసంపన్నమైన ప్రజాస్వామ్య భారతదేశంలో.. బిజెపి మతోన్మాద శక్తులకు తోడు, అమెరికా అలాంటి సామ్రాజ్యవాద దేశాల పెత్తందారుల గుప్పెల్లోకి తీసుకొని దేశాన్ని విచ్ఛిన్న,చిన్నాభిన్నం చేస్తున్నారని..సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ బి వి రాఘవులు, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ తమ్మినేని వీరభద్రం లు విమర్శించారు. సోమవారం నాడు మండల పరిధిలో గల లాలాపురం గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకుడు,అమరజీవి కామ్రేడ్ సంక్రాంతి మధుసూదన్ రావు మొదటి వర్ధంతి కార్యక్రమం, స్థానిక సిపిఎం గ్రామ, మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ బి వి రాఘవులు, కామ్రేడ్ విజ్జు కృష్ణన్, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ తమ్మినేని వీరభద్రం లు ముఖ్యఅతిథిగా హాజరై.. అమరజీవి కామ్రేడ్ మధుసూదన్ రావు స్థూపచిత్రపటానికి పూలమాలలు వేసి విప్లవ జోహార్లు అర్పించి, అయన చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించారు . ఈ సందర్భంగా బి.వి రాఘవులు మాట్లాడుతూ.. దేశాన్ని ఏలుతున్న మతోన్మాద బిజెపి నాయకులు నియంత్రత్వ విధానాలలు అనుసరిస్తూ.. అమెరికా సామ్రాజ్యవాద దేశనాయకులకు దాసోహమై వారి చెప్పు చేతుల్లో దేశాన్ని నడిపిస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థను విచ్ఛిన్నం చేస్తుచేస్తున్నారని, తద్వారా సామ్రాజ్యవాద ముసుగులో ఏరా లాంటి చిన్న దేశాలపై ఆధిపత్య పెత్తనం చెలాయించాలని దురహంకారోద్దేశంతో యుద్ధాన్ని ప్రకటించి ఆయా దేశాల ఆస్తిత్వ సార్వభౌమతాన్ని వినాశనం చేసే కుట్రను ట్రంప్ పన్నుతూ.. ప్రపంచ శాంతికి విఘాతం కల్పిస్తున్నాడని.. అందుకు నిదర్శనమే దేశంలో అడుగడుగునా అనేక వ్యవసాయ, అనుబంద, ఇతర రంగాల్లో సంక్షోభ పరిస్థితులు ఏర్పడ్డాయని, పెట్రోల్,డీజిల్ దొరికే పరిస్థితి లేదని.. మహిళా బిల్లు విషయంలో మోడీ కపట నాటకాలాడుతుందని ఎద్దేవ చేసి..కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో పార్లమెంటులో మహిళా బిల్లు పెడితే మోడీ వ్యతిరేకించిన వాస్తవాన్ని గుర్తుచేసినారు. కమ్యూనిస్టు దేశాలు, ప్రజలు ఏకమై మతోన్మాద,సామ్రాజ్యవాద శక్తులపై ప్రజా పోరాటం చేయాలని.. కమ్యూనిస్టు భావజాలంతో కడవరకు ప్రజా పోరాటాలు నడిచిన అమరజీవి కమ్యూనిస్టు యోధుల బాటలో నడవాలని సూచించారు. అనంతరం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ.. దేశంలో అంతర్గత బీజేపీ మతోన్మాద రాజకీయాలు,మోదీ సారధ్యంలో చేస్తూ దేశాన్ని అడుగడుగునా కుల మత జాతి వర్గ బేధాలతో ప్రజలను విడగొట్టి చిన్నాభిన్నం చేస్తున్నారని.. రైతు ప్రభుత్వాలు అని గొప్పలు చెప్పుకుంటూ నే.. మరో ప్రక్క రైతు వ్యతిరేక విధానాలను అమలుపరుస్తూ సంక్షోభాన్ని సృష్టిస్తున్నారని.. అందుకు నిదర్శనమే నేడు రాష్ట్రంలో రోడ్ల మొక్కజొన్న కొనే పరిస్థితి లేదు... మద్దతు ధర అని చెప్తూనే సగం పంట కొని రైతులను నిండా ముంచారని.. సీఎం రేవంత్ రెడ్డి కేరళ సీఎంపై విమర్శలు చేయడం విడ్డూరమని.. కేరళ రైతులు పండించిన వ్యవసాయ ఉత్పత్తులను దేశంలోనే అత్యధిక మద్దతు ధర కల్పించి కొనుగోలు చేస్తుందని, కేరళ మోడల్ దేశానికి ఆదర్శంగా నిలిచి , పేదరిక నిర్మూలనలో అగ్రభాగంగా ఉందని, తెలుగు రాష్ట్రాలు,తదితర రాష్ట్రాల్లో రైతులను సంక్షోభంలో నెట్టి ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఉందని గుర్తుచేసినారు. ఇట్టి మతోన్మాద, సామ్రాజ్యవాదుల ఆట కట్టాలంటే కమ్యూనిస్టులుగా ప్రజా పోరాటాలు నిర్వహించి ప్రజలను చైతన్యం చేయడం ద్వారానే... అమరజీవి కామ్రేడ్ మధుసూదన్ రావు ఆశయాలను కొనసాగించిన వారమవుతామని.. లో ఉండి ప్రజా పోరాటాలు చేసిన వాడే నిజమైన కమ్యూనిస్టు అవుతాడని.. కమ్యూనిస్టు ఏకం కావాలని పిలుపునిచ్చారు.అనంతరం పోలీస్ బ్యూరో సభ్యులు విజ్యుకృష్ణన్ మాట్లాడుతూ.. కామ్రేడ్ సంక్రాంతి మధుసూదన్ రావు పార్టీ నిర్మాణానికి చేసిన కృషి మరువలేనిదని.. అస్తమించని అరుణ ధ్రువతార కామ్రేడ్ మధుసూదన్ రావు సేవలు అని కొనియాడి.. కమ్యూనిస్టులు ఐక్యమత్యంతో ముందుకు సాగి ప్రజా వర్గ పోరాటాలు నిర్వహించాలని కోరినారు. అనంతరం నాగర్ కర్నూల్ ఎంపి మల్లు రవి మాట్లాడుతూ అమరజీవి కామ్రేడ్ సంక్రాంతి మధుసూదన్ రావు ప్రజా రాజకీయాలకు అవసరమని , ఆయన మాకు ఆదర్శం, అట్టి ఆశయాల బాటలోనే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపి ఆయన సేవలను కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు పోతునేని సుదర్శన్,సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు.. పలువురు సిపిఎం అధి నాయకులు , ప్రజలు పాల్గొన్నారు.

ఏపూరి నీలమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన కెప్టెన్ బంజర సర్పంచ్ అరెం అచ్చమ్మ, అరెం రవి

కామేపల్లి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :

కామేపల్లి మండలం కెప్టెన్ బంజర పంచాయతీ పరిధిలోని జింకల బంజర గ్రా మానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ ఏపూరి సుధాకర్ మాతృమూర్తి ఏపూరి నీలమ్మ ఇటీవల మృతి చెందారు. సోమవారం నిర్వహించిన నీలమ్మ దశదిన కర్మ కార్యక్ర మం లో సర్పంచ్ అరెం అచ్చ మ్మ, జిల్లా కాంగ్రెస్ ఎగ్జిక్యూ టివ్ మెంబర్ అరెం రవి పాల్గొని ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళుల ర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు .ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కుంజ పవన్ కళ్యాణ్, నాయకులు షేక్ ఖాసిం,వెన్ను చి న్నకృష్ణ తదితరులు పాల్గొని ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు.నీలమ్మ మృతి పట్ల సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచిన బి ఆర్ఎస్ పార్టీ

తెలంగాణ అభివృద్ధి బి ఆర్ఎస్ తోనే సాధ్యం

బి ఆర్ఎస్ నేతలు

కారేపల్లి ఏప్రిల్ 27 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచినది బి ఆర్ఎస్ పార్టీ అని తెలంగాణ అభివృద్ధి బి ఆర్ఎస్ తోనే సాధ్యపడుతుందని బి ఆర్ఎస్ నేతలు అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి లో బి ఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద ఘనంగా నిర్వహించారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూస్వరాష్ట్ర సాధన కోసం పుట్టిన గులాబీ జెండా నేడు తెలంగాణ అభివృద్ధికి ప్రతీకగా నిలిచిందని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి దేశానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు. రైతు సంక్షేమం, సాగునీటి ప్రాజెక్టులు, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చాయని తెలిపారు.పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని, ప్రజలతో మమేకమై వారి సమస్యలను పరిష్కరించే దిశగా ముందుకు సాగాలని అన్నారు పార్టీ పట్ల నిబద్ధత, ఐక్యత ఉంటే బిఆర్ఎస్ మరింత శక్తివంతమవుతుందని స్పష్టం చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు తీవ్ర వ్యతిరేకతలో ఉన్నారు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవుటవలన రాష్ట్రంలో ఏ వర్గానికి ప్రజలకు న్యా యం జరగటం లేదు ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక కార్యక్రమాలు ప్రజ ల్లోకి తీసుకుని వెళ్ళాలి కెసిఆర్ ని ముఖ్యమంత్రిని చేయాలని తెలియజేసారు ఈ కార్యక్రమం లో మాజీ జెడ్పిటిసి లు జగన్ నాయక్, ఉన్నం వీరేంద ర్,మాజీ వైస్ ఎంపీపీ రావుల శ్రీనివాసరావు ఉద్యమ నాయకుడు లాకావత్ రాము, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్యాల సత్యనారా యణ,మాజీ సర్పంచ్ హచ్చు, రాందాస్, ఉద్యమ నాయకులుభూక్యా చందు నాయక్, గంగరబోయిన సత్యం, మణికొండ నాగేశ్వరరావు, తాత వెంకన్న, భగవాన్ నాయక్, పిల్లి వెంకటేశ్వర్లు, రాచపంటి రామకృష్ణ, జాల సాంబ, గంగరబోయిన మురళి, గుగులోత్ జుంకీలాల్, తదితరులు పాల్గొన్నారు.

జనగణన 2027 శిబిరాన్ని వైరా లో ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ

వైరా టౌన్ ఏప్రిల్ 27 (ప్రభాతవార్త)

వైరా మున్సిపాలిటీ పరిధిలో జనగణన 2027 శిబిరాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ చంద్రకళ సోమవారం ప్రారంభించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో 2027 సంవత్సర జనగణన శిక్షణా శిబిరాన్ని ప్రారంభించారు. శిక్షణా శిబిరానికి ఎంపిక చేయబడిన 40 మంది సూపర్వైజర్లు ,5 గురు ఎన్యూమరేటర్స్ హాజరయ్యారు. వీరికి ట్రైనీలు గా మండల విద్యాశాఖాధికారి కె వెంకటేశ్వర్లు, టి చంద్రశేఖర్ రెడ్డి ఉన్నారు. చార్జి అధికారిగా మున్సిపల్ కమీషనర్ యు గురులింగం వ్యవహరిస్తున్నారు. మూడు బ్యాచ్ లు నిర్వహిస్తున్న ఈ శిబిరం మూడు రోజులు కొనసాగుతుంది. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ జనగణన పారదర్శకంగా జరగాలని,అందుకు ప్రభుత్వం ఇచ్చిన గైడ్ లైన్స్ తప్పని సరిగా పాటించాలన్నారు. కార్యక్రమం లో వైస్ చైర్మన్ కట్ల సంతోష్, అధికారులు పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన ఐలయ్య, వీరన్న

కారేపల్లి: ఏప్రిల్ 27 ప్రభాతవార్త

మండల పరిధిలోని భాగ్యనగర్ తండా గ్రామానికి చెందిన భూక్య

తావూరియకళ దంపతుల కూతురు నిరోషా నవీన్ ల వివాహ వేడుక సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ వెంకటేశ్వర స్వామి టెంపుల్ చైర్మన్,సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య నాయకులు అజ్మీర వీరన్న హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు గౌస్, సక్రియా నాయక్ ,విజయ్, సాయిరాం తదితరులు నూతన జంటను ఆశీర్వదించిన వారిలో ఉన్నారు.

వైరా లో ఘనంగా బి ఆర్.ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

జెండా ఆవిష్కరణ

వైరా టౌన్ ఏప్రిల్ 27 (ప్రభాతవార్త)

వైరా మున్సిపాలిటీ పరిధిలోని రింగ్రోడ్డు సెంటర్ నందు బి ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించిన జిల్లా

నాయకులు. వర్తక సంఘం అధ్యక్షుడు వనమా విశ్వేశ్వరరావు,ఈ కార్యక్ర మంలోపాల్గొన్న జిల్లా నాయకులు కట్ల కృష్ణార్జునరావ్ మాట్లాడుతూ .ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతానికి అన్ని రంగాలలో జరుగుతున్న వివక్షను నిరసిస్తూ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు డిప్యూటీ స్పీకర్ పదవిని త్యాగం చేసి తెలంగాణ రాష్ట్ర సమితి(టీఆర్ఎస్) జలదృశ్యం వేదికగా 2001 ఏప్రిల్ 27వతేదీన స్థాపించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలోమండల పార్టీ అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వర్లు,టౌన్ అధ్యక్షుడు అప్పం సురేష్, పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గోవులను రక్షించండి... గో సంరక్షణ సమితి..

సత్తుపల్లి ఏప్రిల్ 27 ప్రభాతవార్త:

భారతీయ సంస్కృతికి ఆధ్యాత్మిక ఆధారం, గోవు రక్షణ, ధర్మ రక్షణ రక్షి ంచండి అనే నినాదంతోగోసంరక్షణ ఉద్యమం లో భాగంగా సత్తుపల్లిలో గో సంరక్షణ సమితి ఆధ్వర్యంలో సోమవారం తాసిల్దార్ కుందురు లక్షి ్మకి వినతిపత్రం అందించారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న గో సంరక్షణ ఉద్యమంలోభాగంగాగోవులను సంరక్షించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ విశ్వహిందూ పరిషత్తు నాయకులు ఆధ్వర్యంలో ర్యాలీ తీశారు.ఈ సందర్భంగా గోవుల సంరక్షణకు అవసరమైన కఠిన చట్టాలు తీసుకురావాలని, గోవులను అక్రమంగా కోసే వారిపై కఠిన శిక్షలు విధించాలని, అలాగే ప్రతి మండల కేంద్రంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో గోశాలలు ఏర్పాటు చేయాలని సమితి సభ్యులు విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా ఈవినతిపత్రానికి సంబంధించిరాష్ట్రముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డికి, రాష్ట్ర గవర్నర్ కి, రాష్ట్రపతి కి, దేశ ప్రధాని కి కూడా సీసీ కాపీలను వారు అందజేయడం జరిగింది.ఈకార్యక్రమంలోవిశ్వహిందూ పరిషత్ నాయకులుకోరుకొండ వెంకటేశ్వరరావు, దేవరపల్లి శ్రీనివాస్ , గట్టి వాసు , భానోత్ విజయ్, మంద శివ, పాలకొల్లు శ్రీనివాస్ , సాయి వర్ధన్ దామోదర్ , రఘురామా (రెడీమేడ్ అధినేత)

ప్రముఖ దాంతో వైద్యులు డాక్టర్ పెద్దిరాజు ,నాగ మోనిక, నరసింహారావు దూదిపాల చీకటి వసంతరావుతో పాటు పలువురు గో సంరక్షణ కార్యకర్తలు పాల్గొన్నారు.

సత్తుపల్లి వార్త

నూతన వధూవరులను ఆశీర్వదించిన దయానంద్

కల్లూరు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:

కల్లూరు పట్టణం, వాచ్చా నాయక్ తండాకు చెందిన బానోత్ పంతులు (లేటు) కోటమ్మ కుమారుడి వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొని నూతన వధూవరులు రాకేష్ శైలజ లను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏఎంసీ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చందర్రావు, కల్లూరు పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బంకుల్లో డీజిల్, పెట్రోల్ లేక అవస్థలు

కల్లూరు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:

కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఉన్న బంకుల్లో, మండల వ్యాప్తంగా ఉన్న బంకుల్లో డీజిల్, పెట్రోల్ లేక రైతులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండల పరిధిలోని చెన్నూరు, పెద్ద కోరుకొండి, చిన్న కోరుకొండి ,కల్లూరు తదితర గ్రామాల్లో ఉన్న బంకుల్లో వాహనదారులు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత మూడు రోజులుగా వరి కోత మిషన్ దారులు, ఆటోలు ,కార్లు, ట్రాక్టర్లు, పలు రకాల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో బంకుల యజమానుల ఫోన్ నంబర్లు తీసుకొని రేపు వస్తుందా ఎల్లుండి వస్తుందా తెలుసుకొని ముందుగానే పెట్రోల్, డీజిల్ , క్యాన్లు తెల్లవారుజాము నుంచే లైన్ లో ఉంచుతున్నారు. క్యాన్లు ఎండలో మనుషులు నీడలో ఉంటూ పడిగాపులు కాస్తున్నారు. సమస్యను పరిష్కరించాలని అధికారులను వాహనదారులు కోరుతున్నారు.

రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం..

- రసాయన ఎరువుల వాడకంపై రైతులకు

వివరించిన శాస్త్రవేత్తలు...

సత్తుపల్లి ఏప్రిల్ 27 ప్రభాతవార్త:

వ్యవసాయ కళాశాల ఆశ్వారావుపేట అసోసియేట్ డీన్ డా జె. హేమంత కుమార్ ఆధ్వర్యంలో సోమవారం కొత్తూరు గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉద్యాన విభాగంలో ప్రొఫెసర్ హెడ్ డాక్టర్. ఐ. వీ. శ్రీనివాస రెడ్డి, డా. జంబమ్మ, శ్రీమతి డి.స్రవంతి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐ. వి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తక్కువ యూరియా వాడడం వలన కలిగే నష్టాలు సాగు ఖర్చు గురించి, అధిక రసాయనాలను వాడడం వల్ల ప్రకృతిలోకలిగేఅవంకృతులను రైతులకు వివరించారు. అలాగే ఆయిల్ పామ్,ఇతర ఉద్యాన పంటల సాగులో రైతులకుసలహాలు,మార్కెటింగ్ అంశాలపై అవగాహన కల్పించారు.డా. జంబమ్మ కేంద్రియ పద్ధతులను పాటించి వారి ఆరోగ్యంతో పాటు ఇతరులఆరోగాయాన్ని కాపాడే అవకాశం రైతుల చేతిలోనే ఉందని అన్నారు. తదుపరి వారు యాంత్రీకరణ, వ్యవసాయ పనిముట్లు వాటి వలన వ్యవసాయ కూలీల శ్రమను తగ్గించి, దిగుబడిని పెంచవచ్చని తెలియజేశారు. శ్రీమతి డి. స్రవంతి మాట్లాడుతూ మార్కెట్లో గిరాకీ ఉన్న పంటలనువరి విత్తనాలనుసాగుచేసుకోవాలని, భవిష్యతరాలకు మనం ఇచ్చే అస్తి ఆరోగ్యకరమైన నేల, నీరు పర్యావరణం అని అన్నారు. శాస్త్రవేత్తలు విశ్వవిద్యాలయంప్రతిపాదించిన ఆరు అంశాలను గురించి క్షుప్తంగా రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి వ్యవసాయ సహాయ సంచాలకులు వి శ్రీనివాస్ రెడ్డి , మండల వ్యవసాయ అధికారి వై శ్రీనివాస్ రావు, మండల ఉద్యాన శాఖ అధికారి జి. శ్రావణి, వ్యవసాయ విస్తరణ అధికారులు డి నరేష్, కే. ఆశాజ్యోతి, ఎస్. అనూష, ఐ. సాయి వాసంతి, సర్పంచ్ ఇనంపూడి శ్రీనివాస్ రావు, ఉప సర్పంచ్ గొర్లమారి రామ్మోహన్ రెడ్డి , పంచాయతీ సెక్రెటరీ డి. పద్మ, విద్యార్థులు రైతులు పాల్గొన్నారు.

జేవిఆర్ సిహెచ్పి సందర్శించిన కార్పొరేట్ ఈ అండ్ఎం జిఎం...

సత్తుపల్లి ఏప్రిల్ 27 ప్రభాతవార్త: సత్తుపల్లి సింగరేణి ఏరియా లోని జేవియర్ సిహెచ్ పి నిజనరల్ మేనేజర్ (ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్)సి హెచ్ పి, కార్పొరేట్ ఎస్.వి రామ్మూర్తి తోపాటుగా డిజియం(ఈ యం), కార్పొరేట్ డిజియం(ఈ యం) జేవిఆర్ సి హెచ్ పి ని సోమవారం సందర్శించినారు. అనంతరం జనరల్ మేనేజర్, చింతల శ్రీనివాస్ తో కలిసి జలగం వెంగళరావు కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ పని తీరు పై రివ్యూ చేసినారు. ఈ కార్యక్రమం లో జనరల్ మేనేజర్ (ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్)సి హెచ్ పి, కార్పొరేట్ యస్ వి రాం మూర్తి , ఎస్.కె ఖరీములా డిజిమ్(ఈ ఏమ్), కార్పొరేట్, డిజియం (ఈ యం) కె సోమశేఖర రావు జేవిఆర్ సి హెచ్ పి, శ్రీ బి రాంబాబు, డిప్యూటీ ఎస్సీ (ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్), జేవిఆర్ సిహెచ్ పి ఇతర అధికారులు పాల్గొన్నారు.

అడవిమల్లెలలో ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

పెనుబల్లి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:

మండల పరిధిలోని అడవిమల్లెల గ్రామంలో భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్, భారత రాష్ట్ర సమితి నాయకులు మందడపు అశోక్ కుమార్ జెండా ఆవిష్కరణ చేశారు.అనంతరం భారత రాష్ట్ర సమితి స్థానిక సంస్థల ఎమ్మెల్సీ తాత మధుసూదన్ సహకారంతో గ్రామంలో ముగ్గురికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కనగాల వెంకటరావు, పెనుబల్లి మాజీ సర్పంచ్ తేజావత్తా వూ నాయక్, గ్రామ నాయకులు బానావత్ బాబులా, మూడు వెంకటేశ్వరరావు, పులపాక వెంకటేష్, ధర్మసోత్ రమేష్, తేళ్ల శ్రీనివాసరావు, పులపాక రవి, మలావత్ ప్రేమ్ కుమార్, జొన్నలగడ్డ కోటేశ్వరరావు, మూడు నరసింహారావు, వాంకుడోత్ నాగేశ్వరరావు, మాలావత్ శ్రీకాంత్, కొంగల పార్వతి, మూడు తులసమ్మ, మారబోయిన.లక్షి ్మ తదితరులు పాల్గొన్నారు.



సత్తుపల్లిలో ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు....

సత్తుపల్లి ఏప్రిల్ 27 ప్రభాతవార్త: భారత రాష్ట్ర సమితి రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షులు కేటీఆర్ పిలుపుమేరకు సత్తుపల్లి పట్టణంలోని మున్సిపాలిటీలోని పలు వార్డులలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలో సందర్భంగా బిఆర్ఎస్ జెండాను మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ సోమవారం పలు వార్డులలో జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా పలుచోట్ల కార్యకర్తలకు అభిమానులకు స్వీట్స్, మిఠాయిలు పంచిపెట్టారు. పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ముఖ్యమంత్రిగా రాష్ట్రంలో 10 సంవత్సరాలలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు ప్రవేశపెట్టారని ఈ సందర్భంగా మహేష్ గుర్తు చేశారు. ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పట్టణ అధ్యక్ష కార్యదర్శులు మాజీ కౌన్సిలర్ ఎస్కే రఫీ, మల్లూరి అంకమరాజు, షేక్ చాంద్ పాషా, అనిలు, రఘు, మండల టిఆర్ఎస్ యువ నాయకులు వల్లభనేని పవన్, తదితరులు పాల్గొన్నారు. మండలంలోని సదాశివునిపాలెంలో ఆ గ్రామ శాఖ అధ్యక్షుడు మందపాటి సూర్యప్రకాశ్ రెడ్డి జెండా ఆవిష్కరించగా కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు తుమ్మూరు దామోదర్ రెడ్డి కాల్వేని వెంకటేశ్వరావు, సాగి శ్రీనివాసరావు, దుబ్బాక చందు, తదితరులు హాజరయ్యారు.

జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు

ఖమ్మం ఏప్రిల్ 27, ప్రభాతవార్త: ఖమ్మం జిల్లా నూతన కలెక్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన దివాకర్ టి ఎస్ ను కలెక్టరేట్ లో టి యు డబ్ల్యూ జే (టి జే ఎఫ్) ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు పులి శ్రీను, పెంటి వెంకటేశ్వర్లు, చెరుకుపల్లి గోపాల్ రావు, వినాయక రావు, తదితరులు ఉన్నారు.

బిఆర్ఎస్ అధికారం లోకి రావడం ఖాయం

మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య వెల్లడి

నేలకొండపల్లి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:

రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం లోకి రావడం ఖాయమని నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య వెల్లడించారు. బిఆర్ఎస్ పార్టీఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం నేలకొండపల్లి లోని మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయము నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆయన ఎగరవేశారు. పులిహోర పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఉన్నం బ్రహ్మయ్య మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ ప్రధాన ప్రతిపక్ష పార్టీగా నిరంతరం ప్రజల పక్షాన ప్రభుత్వం పై రాజీలేని పోరాటం చేస్తుందని అని చెప్పారు. ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పై బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీస్తున్నదని ఆయన చెప్పారు. ప్రభుత్వ వైఫల్యాలు, ప్రభుత్వం పై జనంలో రోజు రోజుకు పెరుగుతున్న వ్యతిరేకతతో భవిష్యత్తు తిరిగి బిఆర్ఎస్ పార్టీ దేనిని ఆయన చెప్పారు. రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాలో విఫలమైందని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి యెన్నబోయిన శీను, పైనంపల్లి, నాచేపల్లి పిఎసిఎస్ ల మాజీ చైర్మన్ లు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, తన్నీరు సత్యనారాయణ, నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, కోనాయిగూడెం గ్రామ సర్పంచ్ కోటి సైదారెడ్డి, తిరుమలాపురం గ్రామ సర్పంచ్ కమదన ప్రవీణ్, చెరువుమాదారం గ్రామ సర్పంచ్ అమరగాని యల్లయ్య, రాజేశ్వరం గ్రామ సర్పంచ్ దండ రంగయ్య, మండల బిఆర్ఎస్ నాయకులు ఎండి.వాజిద్, షేక్. హుస్సేన్, లింగం యలమంద, దేగల మమత, పగిడికత్తుల రాంబాబు, వెంకటేష్, మాదాసు ఆదాము, సాయిని సత్యనారాయణ, బాజా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే, మండలం లోని అన్ని గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

మండల వ్యాప్తంగా ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం !

గ్రామ అధ్యక్షుల ఆధ్వర్యంలో రెపరెపలాడిన గులాబీ జెండా.!

స్వరాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగానిగా నిలిపిన ఉద్యమ వీరుడు కేసీఆర్ : మండల అధ్యక్షులు వీరన్న

తిరుమలాయపాలెం, ఏప్రిల్ 27(ప్రభాత వార్త)

పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల కేంద్రమైన తిరుమలాయపాలెంలో మండల అధ్యక్షులు భాష బోయిన వీరన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల నాయకులు, కార్యకర్తల నడుమ వీరన్న జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. మండల వ్యాప్తంగా బచ్చోడు, రాజారం, జూపెడ, పైనంపల్లి, కాకరవాయి, హస్నాబాద్, మహందపురం, మేడిదపల్లి, ఏలువరిగూడెం, జల్లేపల్లి, తదితర గ్రామాలలో గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ నాయకులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించి విజయవంతం చేశారు. ఈ సందర్భంగా వీరన్న మాట్లాడుతూ, ఎత్తిన జెండాను దించకుండా పట్టుదల, నిబద్ధతతో ప్రయాణం చేసి , ఎన్నో కుట్రలు, కుతంత్రాలను ఎదుర్కొని, గమ్యాన్ని ముద్దాడి, స్వరాష్ట్రాన్ని సాధించిన నాయకుడు కేసీఆర్ అని, దేశంలోనే అగ్రగానిగా నిలిపిన ఉద్యమ వీరుడుగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే తెలంగాణ బాపుగా కేసీఆర్ ఒక్కరు మాత్రమే అని వీరన్న కొనియాడారు. కేసీఆర్ సారధ్యంలో బీఆర్ఎస్ పార్టీ 25 వసంతాలు పూర్తిచేసుకుని 26వ వసంతంలోకి అడుగిడుతున్న సందర్భంగా రాష్ట్రంలో గులాబీ పండగ వాతావరణం నెలకొందని వీరన్న హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, వార్డు సభ్యులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలను ఆదర్శంగా ఉంచండి

జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని వెల్లడి

నేలకొండపల్లి ఏప్రిల్ 27 ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శంగా ఉంచాలని విద్యా శాఖ అధికారిణి చైతన్య జైని వెల్లడించారు. ఐదు రోజుల పాటు ఫిన్ లాండ్ విద్యా పరిశీలన యాత్ర జరిపి వచ్చిన ఖమ్మం జిల్లా ఉపాధ్యాయ బృందం ప్రతినిధులు నేలకొండపల్లి ఎంఈఓ బి.చలపతిరావు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్యామ్ సన్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ప్రవీణ్ కుమార్ సోమవారం ఖమ్మం నందు నూతన జిల్లా కలెక్టర్ దివాకర, జిల్లా విద్యా శాఖ అధికారిణి చైతన్య జైనీ నీ కలిసి పూల బొకేను అందజేశారు. ఈ బంధాన్ని వారు అభినందించారు. పిన్ ల్యాండ్ విద్యా అధ్యయనం చేసి వచ్చిన బృందం విద్యాపరమైన మంచి విషయాలను ముందుగా మీ పాఠశాలలో అమలు చేయాలని అని చెప్పారు. ఫిన్ ల్యాండ్ వెళ్లి వచ్చిన ఉపాధ్యాయ బృందం ప్రతినిధులు మాట్లాడుతూ ఫిన్ ల్యాండ్ లో వివిధ రకాల పాఠశాలలను పరిశీలించినట్లు చెప్పారు. ప్రాథమిక పాఠశాల, లోయర్ సెకండరీ, హయ్యర్ సెకండరీ పాఠశాలలను సందర్శించినట్లు చెప్పారు. ఒక టీచర్ ట్రైనింగ్ కళాశాలను కూడా పరిశీలించినట్లు చెప్పారు. అక్కడి విద్యా విధానం, సౌకర్యాలు, ఐసిటి వినియోగించుకుంటున్న తీరు, ఉపాధ్యాయుల పనితీరు, పరీక్షా విధానం, వృత్తివిద్య తదితరాలన్నీ నిశితంగా పరిశీలించినట్లు వారు చెప్పారు.ఈ సందర్భంగా వారు ఫిన్ లాండ్ విద్యా విధానం గురించి క్లుప్తంగా వివరించారు. అక్కడి విద్యా విధానానికి మన విద్యా విధానానికి గల పోలికలు,తేడాలు మనం అమలు చేయదగిన అంశాలు అన్నిటితో కలిపి ఒక సమగ్ర నివేదిక తయారుచేసి త్వరలో ప్రభుత్వానికి అందజేయున్నట్లు వారు తెలిపారు.

ఫెర్టిలైజర్ షాపుల బందు విజయవంతం

కూసుమంచి, ఏప్రిల్ 27 (ప్రభాతవార్త) :

ఎరువులు, పురుగు మందుల స్టాక్ పాయింట్ నుండి తీసుకురావడానికి రవాణా ఖర్చులు డీలర్ల పై వేయడంతో దానిని నిరసిస్తూ కూసుమంచి మండలంలోని పురుగుల మందుల, ఎరువుల దుకాణ యజమానులు సోమవారం షాపులు బంద్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఫెర్టిలైజర్ షాప్ అసోసియేషన్ ఈసీ మెంబర్ ఎండి రంజాన్ అలీ మాట్లాడుతూ రాష్ట్ర అసోసియేషన్ పిలుపు మేరకు, ఎరువులు, ఫెర్టిలైజర్ షాపుల బంద్ నిర్వహించామని అలాగే నిరసన ప్రదర్శన కూసుమంచి మండల కేంద్రంలో చేపట్టామని ఆయన తెలిపారు. మండల డీలర్ల సంఘం అధ్యక్షులు ఇంటూరి నారాయణ మాట్లాడుతూ కంపెనీలు ఎరువులు, పురుగు మందుల విషయంలో ఏదో ఒక లింకు పెట్టడాన్ని స్వస్తి పలకాలని ఆయన డిమాండ్ చేశారు. కంపెనీ లు అవలంభిస్తున్న విధానంతో రైతులపై అధిక భారం పడుతుందని, ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డీలర్లు శ్యాంసుందర్ రెడ్డి, కన్నయ్య, తిరుపతిరావు, కూరపాటి సందీప్, హరీష్, చెన్నారెడ్డి, సుధీర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పెర్టిలైజర్ షాపుల బంద్ విజయవంతం

నేలకొండపల్లి ఏప్రిల్ 27 ప్రభాతవార్త:

ఎరువుల కంపెనీలు సెకండరీ ఫ్రైట్ ద్వారా ఎరువుల సరఫరా చేయడం, రాయితీ ఎరువులకు ఇతర ఉత్పత్తులను లింక్ చేసి అమ్మకాలు చేయించడం వంటి విధానాలకు వ్యతిరేకంగా సోమవారం నేలకొండపల్లి నందు ఎరువులు, పురుగు మందులు, విత్తనాల డీలర్ల వెల్ఫేర్ అసోసియేషన్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎరువులు, పురుగుల మందుల షాప్ ల యజమానులు దుకాణాల బంద్ ను విజయవంతంగా నిర్వహించారు. సెకండరీ ఫ్రైట్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని, రాయితీ ఎరువులకు ఇతర ఉత్పత్తుల లింక్ అమ్మకాలు ఆపాలని, డీలర్ల హక్కులను కాపాడాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోఎరువులు, పురుగు మందులు, విత్తనాల డీలర్ల వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గెల్లా వెంకటేశ్వర రావు, సంఘం ప్రతి నిధులు చవళం ప్రవీణ్ పాల్గొన్నారు.

బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు

నేలకొండపల్లి ఏప్రిల్ 27 ప్రభాతవార్త:

బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందరరావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం కొత్తకొత్తూరు గ్రామం నందు నేలకొండపల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బర్త్ డే కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం నేలకొండపల్లి ప్రభుత్వ హాస్పిటల్ నందు రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లోనేలకొండపల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, బిజెపి మైనారిటీ మోర్చా రాష్ట్ర ఈసీ మెంబర్ షేక్. షరీఫుద్దీన్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవిందరావు, మండల నాయకులు సూరేపల్లి జ్ఞానరత్నం, కొండా హర్షవర్ధన్, తంగేళ్ల సతీష్, గెల్లా చక్రపాణి, అల్లు కృష్ణారావు, కొదమగుండ్ల స్వామిదాస్, దేశబోయిన వేణు, కందరబోయిన గోపి, కొదమగుండ్ల నాగమణి తదితరులు పాల్గొన్నారు

గైగొళ్లపల్లిలో ఘనంగా బీఆర్ఎస్ జెండా పండుగ.

.కూసుమంచి, ఏప్రిల్ 27 (ప్రభాతవార్త) :

బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గైగొల్లపల్లి గ్రామంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం పాలేరు మాజీ శాసన సభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి పిలుపు మేరకు పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవం గ్రామశాఖ అధ్యక్షులు తోడేటి మల్లయ్య ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముదిరెడ్డి మనోహర్ రెడ్డి, ముదిరెడ్డి చంద్రారెడ్డి, మట్టే మైసయ్య, మల్లికంటి శశిధర్, ఉపాధ్యక్షులు జిల్ల హుస్సేన్, సెక్రటరీ బాధవత్ సైదులు, గైగొల్లపల్లి గ్రామసర్పంచి బాధవత్ అనూష, బీఆర్ఎస్ వార్డు మెంబెర్స్ వారి ఆధ్వర్యంలో గైగొల్లపల్లి స్కూల్ దగ్గర పార్టీ ఆవిర్భావం పురస్కరించుకొని సోమవారం జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు డిజిటల్ జనగణన సర్వే

ఇంటి లొకేషన్ గుర్తింపు ఇక సులభతరం

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

స్వీయ నమోదు ద్వారా ఖచ్చితమైన సమాచారం ఇవ్వండి

ప్రజలు చురుకుగా పాల్గొనాలి

ఖమ్మం ఏప్రిల్ 27, ప్రభాతవార్త

జిల్లాలో జన గణనను డిజిటల్ విధానంలో సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ తెలిపారు. జిల్లా కలెక్టరెట్ లో జనగణన పై కలెక్టర్ సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ మాట్లాడుతూ..2017 బ్యాచ్ ఐఏఎస్ అధికారి అయిన తాను భూపాలపల్లి, జగిత్యాల, ములుగు జిల్లాల్లో పనిచేసి ప్రస్తుతం ఖమ్మం జిల్లాలో విధులు నిర్వహిస్తున్నానని తెలిపారు. జిల్లాలో ప్రతి ప్రభుత్వ పథకం అర్హులైన వారికి పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.జనగణన ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని, ముఖ్యంగా స్వీయ నమోదు (Self Enumeration) ద్వారా ఖచ్చితమైన వివరాలు నమోదు చేయాలని ప్రజలను కోరారు.జన గణన రెండు దశల్లో జరుగుతుందని, మొదటి దశ హౌస్ లిస్టింగ్ లో స్వీయ గణన ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 2651 హౌస్ లిస్టింగ్ బ్లాకులు గుర్తించామని, ప్రతి బ్లాక్‌లో సుమారు 300 ఇళ్లు, 800 జనాభా ఉంటుందని వివరించారు. ఈ ప్రక్రియ కోసం 2669 మంది ఎన్యుమరేటర్లు, 485 మంది సూపర్వైజర్లను (రిజర్వ్‌తో సహా) నియమించామని తెలిపారు. స్వీయ నమోదు కోసం se.census.gov.in పోర్టల్‌లో కుటుంబంలోని ఒక సభ్యుడు లాగిన్ అయి వివరాలు నమోదు చేయవచ్చని తెలిపారు. నమోదు చేసే సమయంలో అత్యంత జాగ్రత్తగా వివరాలు నమోదు చేయాలని, ఒకసారి నమోదు చేసిన తరువాత సవరణకు అవకాశం ఉండదని సూచించారు. నమోదు చేసిన మొబైల్ నంబర్‌కు 11 అంకెల సంఖ్య వస్తుందని, ఆ సంఖ్యను ఎన్యుమరేటర్‌కు అందజేయాలని తెలిపారు. ఏవైనా తప్పులు ఉంటే ఎన్యుమరేటర్ ద్వారా మాత్రమే సవరించుకోవచ్చని స్పష్టం చేశారు. డిజిటల్ విధానంలో జరుగుతున్న ఈ జనగణనలో డేటా గోప్యతకు పూర్తి భద్రత ఉంటుందని, స్వీయ నమోదు ద్వారా వేగవంతంగా, ఖచ్చితమైన డేటా సేకరణ సాధ్యమవుతుందని చెప్పారు.జన గణన 2027 కోసం జిల్లాలో అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉన్నాయని, స్వీయ నమోదు చివరి తేదీ మే 10 అని తెలిపారు. సాధారణంగా నివసించే ప్రదేశంలోనే ప్రజలు నమోదు కావాలని సూచించారు. ఉప ముఖ్యమంత్రి స్వీయ నమోదు పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం, ప్రజల మధ్య మీడియా వారధిగా కీలక పాత్ర పోషిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు.వేసవి చర్యల ప్రణాళిక అమలు గురించి మాట్లాడుతూ, జిల్లాలో నమ్మర్ యాక్షన్ ప్లాన్ అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రజల కోసం ప్రధాన ప్రాంతాల్లో తాగునీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచామని, వేడి ప్రభావం తగ్గించేందుకు అవసరమైన సూచనలు ప్రజలకు అందిస్తున్నామని చెప్పారు.ఆరోగ్యం, విద్య రంగాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని, సంక్షేమ హాస్టళ్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. ఫీల్డ్ స్థాయి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటా మని పేర్కొన్నారు.జిల్లాలో పెట్రోల్, డీజిల్ సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు లేవని, ఈ రోజు 110 లోడ్లు జిల్లాకు చేరాయని తెలిపారు. సరఫరాను నిరంతరం పర్యవేక్షి స్తున్నామని, లాజిస్టిక్ సమస్యలు రాకుండా అన్ని ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులు అడిగిన పలు ప్రశ్నలకు జిల్లా కలెక్టర్ సమాధానాలు ఇచ్చారు.ఈ మీడియా సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, సీపీఓ, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత లేదు

ప్రజలు తప్పుడు ప్రచారాలను నమ్మవద్దు

జిల్లా కలెక్టర్ అంకిత్

కొత్తగూడెం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

జిల్లాలో పెట్రోల్, డీజిల్ నిల్వలు, సరఫరా పరిస్థితులపై జిల్లా కలెక్టర్ అంకిత్ సోమవారం సంబంధిత శాఖల అధికారులు,రీజినల్ మేనేజర్లు, ఏరియా మేనేజర్లతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంధన సరఫరా వ్యవస్థలో ప్రస్తుత పరిస్థితిని సమీక్షి ంచి, క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన చర్యలపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ... జిల్లాలో పెట్రోల్, డీజిల్ సరఫరా విషయంలో ఎటువంటి సమస్యలు లేవని స్పష్టం చేశారు. అయితే కొన్ని ప్రాంతాల్లో రిటైల్ స్థాయిలో అపోహల కారణంగా అనవసర గందరగోళం ఏర్పడుతున్నట్లు గుర్తించామని తెలిపారు. ప్రజలు తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని, ముందస్తు కొనుగోళ్లు చేయకుండా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ధాన్యం కొనుగోలు ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో వరి కోత యంత్రాలు, రవాణా లారీలు, వ్యవసాయ యంత్రాలకు ఇంధన సరఫరాలో ఎటువంటి ఆటంకాలు కలగకుండా ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి పెట్రోల్ బంక్‌పై క్షేత్రస్థాయి పర్యవేక్షణ పెంచాలని, తాసిల్దారులు బంకుల రికార్డులను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని ఆదేశించారు. ఇండెంట్ బుకింగ్ విధానాన్ని ముందుగానే సమర్థవంతంగా అమలు చేయాలని, అవసరమైన చోట ముందస్తు బుకింగ్ వ్యవస్థను బలోపేతం చేయాలని తెలిపారు. అంతర్రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల ద్వారా ఇతర రాష్ట్రాల నుంచి అధిక మొత్తంలో డీజిల్ కొనుగోలు జరిగే అవకాశం ఉన్నందున అటువంటి కార్యకలాపాలు పునరావృతం కాకుండా పటిష్టమైన నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయాలని సూచించారు.సోషల్ మీడియా, యూట్యూబ్ వంటి వేదికల ద్వారా జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత ఉందని తప్పుడు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుం టామని కలెక్టర్ హెచ్చరించారు. ఇటువంటి ప్రచా రాల వల్ల ప్రజల్లో భయాందోళనలు ఏర్పడి అనవసరంగా ముందస్తు కొనుగోళ్లు జరుగు తున్నాయని, జిల్లాలో ఎటువంటి కొరత లేదని స్పష్టం చేశారు. రిటైల్ అవుట్‌లెట్ల వద్ద నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, పౌరసరఫరాల శాఖతో పాటు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. వ్యవసాయ, పారిశ్రామిక అవసరాల పేరుతో అధిక మొత్తంలో డీజిల్ నిల్వచేసి బ్లాక్ మార్కెటింగ్ లేదా అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలోని అన్ని పెట్రోల్ బంకుల స్టాక్ వివరాలను వెంటనే సమగ్ర నివేదిక రూపంలో సమర్పించాలని జిల్లా పౌరసరఫరాల అధికారి ప్రేమ్ కుమార్ ను ఆదేశించారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ... సరిహద్దు ప్రాంతాల్లో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం ద్వారా ఇతర రాష్ట్రాల నుంచి అక్రమంగా జరిగే పెట్రోల్, డీజిల్ కొనుగోళ్లు మరియు రవాణాను అరికట్టవచ్చని తెలిపారు. రిటైల్ అవుట్‌లెట్లపై పౌరసరఫరాల శాఖతో కలిసి నిరంతర పర్యవేక్షణ అవసరమని అన్నారు . బ్లాక్ మార్కెట్ లేదా అక్రమ రవాణాలో పాల్గొనేవారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

సమ్మర్ కోచింగ్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోండి

జిఎం(పర్సనల్) ఈఈ

ఆర్‌సి ఏజేఎం మురళీధర్‌రావు

కొత్తగూడెం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

సింగరేణి కార్పొరేట్ ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఆధ్వర్యంలో సింగరేణి ఉద్యోగుల పిల్లలకు, పరిసర ప్రాంత 18 సంవత్సరాల లోపు బాల బాలికలకు అథ్లెటిక్స్, బాస్కెట్ బాల్,బాక్సింగ్, ఫుట్ బాల్, వాలీబాల్, ఉషు/కరాటే, డ్రాయింగ్ మొదలగు వివిధ క్రీడా విభాగాలలో ఈనెల 27 నుంచి వచ్చే నెల 21వ తేదీ వరకు జరిగే ఉచిత వేసవి శిక్షణా శిబిరాన్ని సోమవారమున సాయంత్రం ప్రకాశం స్టేడియం నందు జిఎం(పర్సనల్) ఈఈ !! ఆర్‌సి ఏజేఎం మురళీధర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బాల బాలికలు ఎంతో విలువైన ఈ వేసవి సెలవులను వృధా చేయకుండా, మానసిక ఉల్లాసానికి, సృజనాత్మకు,శారీరక ధృడత్వానికి ఎంతో ఉపయోగపడే ఈ సమ్మర్ కోచింగ్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలని, ఈ వేసవి శిక్షణా శిబిరంలో అనుబవజ్ఞులైన శిక్షకులచే అథ్లెటిక్స్, బాక్సింగ్/కరాటే, ఫుట్ బాల్, బాస్కెట్ బాల్, వాలీబాల్, ఉషు క్రీడా శిక్షణ ప్రతీ రోజు ఉదయం 6.00 గంటల నుండి 8 గంటల వరకు మరియు సాయంత్రం 5.30 గంటల 7.00 గంటల వరకు, డ్రాయింగ్ శిక్షణ ఉదయం7.00 గంటల నుండి 8.30 గంటల వరకు నిర్వహించబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్.వి. రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్‌టియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్.పితాంబర రావు, కార్పొరేట్ సిఎంఓఏఐ ప్రతినిధి కె.కమలాకర్, డివై.పిఎం స్పోర్ట్స్ మేనేజర్, హనరరీ సెక్రటరి కే.సునీల్ కుమార్, స్పోర్ట్స్ సూపర్ వైజర్ ఎంసి.పోస్ నెట్, శిక్షకులు, బాల బాలికలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఏఆర్ఎస్సై కుటుంబానికి చెక్కును అందజేసిన జిల్లా ఎస్పీ

క్రైమ్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

జిల్లా ఆర్మడ్ రిజర్వ్ విభాగంలో విధులు నిర్వరస్తూ గుండెపోటుతో ఇటీవల మరణించిన ఏఆర్ఎస్సై ప్రకాశరావు కుటుంబానికి సోమవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తన కార్యాలయంలో చెక్కు రూపంలో లక్ష రూపాయల నగదును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోలీస్ శాఖలో నిరంతరం విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.మరణించిన పోలీసుల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. ప్రభుత్వం తరఫున మరణించిన పోలీసు అధికారుల కుటుంబాలకు అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి, జిల్లా కార్యాలయ ఏవో మంజ్యా నాయక్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

గోమాతను జాతీయ ప్రాణిగా గుర్తించాలి

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:

గోమాత దినోత్సవం సందర్భంగా గోవును జాతీయ ప్రాణిగా గుర్తించాలని, రాజ్యాంగంలో గోవుకు సముచిత స్థానం కల్పించాలని కోరుతూ దేశవ్యాప్తంగా గో ప్రేమికులు, సాధువులు, పీఠాధిపతులు గత మూడు నెలలుగా సేకరించిన సంతకాలను సోమవారం సనాతన హిందూ ధర్మ గో సేవా ప్రచారక్ టి. గోవిందరెడ్డి ఆధ్వర్యంలో తహసీల్దార్ కె ఆర్ కె ప్రసాద్ కి అందజేశారు. వాటిని జిల్లా కలెక్టర్, ముఖ్యమంత్రి, రాష్ట్ర గవర్నర్, దేశ ప్రధాని, రాష్ట్రపతికి ఫార్వర్డ్ చేసే విధంగా రిసీవ్డ్ కాపీలు తీసుకున్నారు. ఈ సందర్భంగా గోవిందరెడ్డి మాట్లాడుతూ గోవును జాతీయ ప్రాణిగా గుర్తించాలని ఆయన పేర్కొన్నారు.గోవధశాలలను పూర్తిగా నిర్మూలించి, కేంద్ర ప్రభుత్వం గోవులను కాపాడాలని కోరారు. ప్రభుత్వాలే గోశాలలు ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.గోమూత్రం, గోపేడలను విదేశాలు ..400 కోట్లకు కొనుగోలు చేసి వ్యవసాయంలో వాడుతున్నాయని అన్నారు. మన ప్రభుత్వాలు కూడా గో ఆధారిత ఉత్పత్తులను ప్రోత్సహించి రైతులకు, ప్రజారోగ్యానికి తోడ్పడాలని , గో ఉత్పత్తుల తయారీకి ప్రభుత్వ ల్యాబ్‌లు ఏర్పాటు చేయాలని,ఎక్కడైతే స్త్రీ , గోవు గౌరవింపబడుతుందో, పూజింపబడుతుందో,

రక్షి ంపబడుతుందో ఆ ప్రదేశం పాడిపంటలతో, సుఖసంతోషాలతో, ఆరోగ్యాలతో తులతూగుతుంది అని ఋషులు చెప్పారు" అని ఆయన గుర్తుచేశారు.హిందువుగా పుట్టిన ప్రతి వ్యక్తి సనాతన ధర్మాన్ని, దేవాలయాలను కాపాడాలని, ప్రతి ఇంట్లో భగవద్గీత, రామాయణం ఉంచుకుని నిత్యం పఠించాలని, పిల్లల చేత చదివించాలని, మన సాంప్రదాయాలు, ఆచారాలు, కట్టుబొట్టు పాటించేలా చేయాలని భగవద్బంధువులకు సూచించారు.ఈ కార్యక్రమంలో టి. గోవిందరెడ్డి, వి. రామారావు, పిచ్చయ్య, నాయుడు, గోవర్ధన్,గో సేవా భక్త బృందం పాల్గొన్నారు.

తెలంగాణ భవన్‌లో ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం..

ఖమ్మం,గాంధీచౌక్,ప్రభాతవార్త,ఏప్రిల్ 27:

ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ఆదేశాల మేరకు జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం, తెలంగాణ భవన్ లో సోమవారం ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యమకారులతో కలిసి, మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ:.. పార్టీ కుటుంబ సభ్యులకు తెలంగాణ ఉద్యమకారులకు కార్యకర్తలకు పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఆవిర్భావమే లక్ష్యంగా ఏర్పడిన పార్టీగా.. తెలంగాణ ఉద్యమంలో ప్రజలను, ఉద్యోగులను, విద్యార్థులను ఏకం చేసి తెలంగాణ చిరుకల కలను సాకారం చేసుకున్నది కేసీఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ పార్టీ మాత్రమే అని తెలిపారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో సాధించుకున్న తెలంగాణను అభివృద్ధి దిశగా నడిపించిన మహత్తరమైన బాధ్యత బిఆర్ఎస్ ప్రభుత్వమే సాధించిందని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ కబంధ హస్తాల నుండి తెలంగాణను మళ్ళీ విముక్తి చేసే బాధ్యత మళ్లీ స్వరాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి నడిపించే మహత్తరమైన కార్యక్రమం భవిష్యత్తులో బిఆర్ఎస్ పార్టీతోనే కేసీఆర్ తోనే సాధ్యమవుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం తెలంగాణ ప్రజల ఆకాంక్షల కోసం నిత్యం ఆలోచిస్తూ తెలంగాణ ప్రయోజనాలే పెద్దపీటగా పని చేసేది కేసీఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వానికే సాధ్యపడుతుందని, కాంగ్రెస్ వైఫల్య పాలన

చూసిన ప్రజలు కేసీఆర్‌ని బిఆర్ఎస్ పార్టీని మళ్లీ అధికారంలోకి ఎప్పుడెప్పుడా తెచ్చుకుందామని ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ కర్ణాటి కృష్ణ, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ మక్బూల్, మాజీ గ్రంధాలయ చైర్మన్ ఖమర్, మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళి, అడ్వకేట్ జేఏసీ బిచ్చాల తిరుమలరావు, మహిళా నాయకురాలు కొల్లు పద్మ, మైనార్టీ అధ్యక్షుడు తాజుద్దీన్, పార్టీ నాయకులు మచ్చ నరేందర్, బంక మల్లన్న, ముత్యాల వెంకటప్పారావు, కార్మిక విభాగం పాష, ఉద్యమకారులు దోకుపర్తి సుబ్బారావు, బొమ్మెర రామ్మూర్తి, పగడాల నరేందర్, కోడిరెక్కల ఉమాశంకర్, దరిపెల్లి వీరబాబు, మరియ కుమారి, షేక్ నాగుల్ మీరా, బురహాన్, ఆసిఫ్, ఈదుల రాజేశ్, ఇతర నాయకులు బలుసు మురళీకృష్ణ, మహమ్మద్ రఫీ, సద్దాం షేక్, ముజాహిద్, చీకటి రాంబాబు, మద్దెల విజయ్, షకీన, ఉస్మాన్, మహమ్మద్ రఫీ, షారుక్ అరఫత్, మునాఫ్, నెమలికొండ వంశీ, తాసిఫ్, ఫిరోజ్, కోడిరెక్క ఫ్రాన్సిస్, ఆరెంపుల వీరభద్రం, మన్నె వెంకటరమణ, షేక్ ఉస్మాన్, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు టియుడబ్ల్యూజే (ఐజేయు) అభినందనలు

- పుష్పగుచ్ఛం అందజేసి మర్యాదపూర్వక భేటీ

ఖమ్మం టౌన్,ప్రభాతవార్త,ఏప్రిల్ 27:

ఖమ్మం జిల్లా నూతన కలెక్టర్ గా సోమవారం బాధ్యతలు చేపట్టిన టీఎస్ దివాకరకు టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్ట్ యూనియన్ నాయకులు, పలువురు జర్నలిస్టులు అభినందనలు తెలిపారు. జిల్లా సమీకృత కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో పుష్పగుచ్ఛం అందజేసి పూర్వకంగా భేటీ అయ్యారు. జిల్లా సమగ్ర అభివృద్ధికి పాటుపడాలని ఆకాంక్షి ంచారు. జర్నలిస్టులు, జర్నలిస్టు యూనియన్ నాయకులకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా అభివృద్ధికి సహకరించాలని, సూచనలు, సలహాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నేషనల్ కౌన్సిల్ సభ్యులు నలజాల

వెంకట్రావు, రాష్ట్ర కమిటీ సభ్యులు మాటేటి వేణుగోపాల్, జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి మైస పాపారావు, జిల్లా నాయకులు వనం వెంకటేశ్వర్లు, తాళ్లూరి మురళీకృష్ణ, ఖమ్మం నగర కమిటీ అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి నంచర్ల జనార్ధన చారి, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నామ పురుషోత్తం, జిల్లా ఉపాధ్యక్షులు మొయినుద్దీన్, సూర్య సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు గోపాల్, సురేష్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం కోటపై గులాబీ జెండా రెపరెపలు

- కాంగ్రెస్ అరాచక పాలనపై పోరాటం సాగిద్దాం

- పగడాల నాగరాజు పిలుపు..

ఖమ్మం గాంధీచౌక్,ప్రభాతవార్త ఏప్రిల్ 27:

భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్లలో బీఆర్ ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళి ప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరై జెండాలను ఆవిష్కరించారు.జెండా ఆవిష్కరణ అనంతరం నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు ఉద్యమమే ఊపిరిగా పదేళ్ల స్వర్ణయుగం లా పాల"60 దశాబ్దాల పాటు

ఆంధ్ర పాలకుల చేతిలో వంచనకు గురైన తెలంగాణను, ప్రాణాలను పణంగా పెట్టి 14 ఏళ్ల సుదీర్ఘ పోరాటంతో సాధించిన ఘనత కేసీఆర్ది మాత్రమే అన్నారు.. స్వరాష్ట్రం సిద్ధించిన తర్వాత 10 ఏళ్ల కాలంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచింది. ఆసియాలోనే అతిపెద్ద ప్రాజెక్ట్ అయిన కాళేశ్వరం ద్వారా సాగునీరు, మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు అందించిన గొప్ప చరిత్ర మనది. అన్ని వర్గాల ప్రజలకు పెద్దపీట వేస్తూ కేసీఆర్ గారు సాగించిన పాలన ఒక స్వర్ణయుగం. అబద్ధపు హామీలతో, అమలుకాని ఆరు గ్యారెంటీలతో ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. నేడు రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోంది. నాడు ఉద్యమ స్ఫూర్తితో రాష్ట్రాన్ని ఎలా సాధించుకున్నామో, నేడు అదే స్ఫూర్తితో ప్రతిపక్ష పాత్రలో ప్రజల పక్షాన పోరాటం చేద్దాం. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను అడుగడుగున ఎండగట్టాలి. పోలీసు కేసులు, నిర్బంధాలు బి.ఆర్.ఎస్ పార్టీకి కొత్తేమీ కాదు. కార్యకర్తలు ఎవరూ అధైర్యపడొద్దు. మనమంతా సంఘటితమై ఈ ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు పోరాడాలి. గౌరవ కేసీఆర్ గారిని మళ్ళీ ముఖ్యమంత్రిని చేసే వరకు విశ్రమించే ప్రసక్తే లేదు అని పిలుపునిచ్చారు:ఈ కార్యక్రమంలో మాజీ సుడా డైరెక్టర్ దొంగల తిరుపతిరావు, సీనియర్ నాయకులు చిలకల వెంకట నరసయ్య, గొట్టపర్తి శ్రీనివాస్, పాపారావు, చిలకల శివ, ఎస్.కె సత్తార్ మియా, ఒకదాని రామనాధం , శ్రీహరి, సత్తి శివ, పాండయ్య ,వెంకటయ్య ,మూర్తి సైదా హుస్సేన్, తడికమల్ల రవి, ఖాసిం, శంకర్ రాజు, స్టాలిన్, వీరబాబు, అంజిబాబు, నగేష్ మేడిదల,శైలజ, కోడి వీరబాబు, పరుశురాం, బత్తుల శ్రీను,బుచ్చయ్య,కవిత ,బేగం,సతీష్ ,రమేష్ ,వినీత్ ,అనుకోలు నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ నిట్ట సుదర్శన్‌కు "దళిత రత్న" పురస్కారం

- కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య చేతుల మీదుగా అవార్డు ప్రధానం

ఇల్లందు అర్బన్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:

ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన దళిత జర్నలిస్ట్ నిట్ట సుదర్శన్ ప్రతిష్టాత్మక దళిత రత్నఖి అవార్డును అందుకున్నారు. సోమవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సుదర్శన్‌ను ఘనంగా సత్కరించి ఈ పురస్కారాన్ని అందజేశారు. 2026 డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో ఈ వేడుక జరిగింది.నిస్వార్థ జర్నలిజానికి గుర్తింపుగత 12 ఏళ్లుగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న దాడులు, అన్యాయాలపై సుదర్శన్ తన కలం ద్వారా నిరంతరం పోరాడుతున్నారు. అట్రాసిటీ కేసుల్లో బాధితులకు న్యాయం జరిగేలా కమిషన్ దృష్టికి సమస్యలను తీసుకురావడంలో ఆయన చూపిన చొరవను గుర్తించి, మాల సంక్షేమ సంఘం సిఫార్సు మేరకు ప్రభుత్వం ఈ అవార్డును ప్రకటించింది. "బాధితుల పక్షాన నిలబడే సుదర్శన్ వంటి జర్నలిస్టులను గౌరవించడం హర్షణీయం. ఈ అవార్డుతో ఆయనపై బాధ్యత మరింత పెరిగింది."బక్కి వెంకటయ్య, చైర్మన్, ఎస్సీ ఎస్టీ కమిషన్కృతజ్ఞతలు తెలిపిన సుదర్శన్అవార్డు గ్రహీత నిట్ట సుదర్శన్ మాట్లాడుతూ.. అంబేద్కర్‌జిమే తన మార్గమని, తన చివరి శ్వాస వరకు ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కోసం, బాధితులకు న్యాయం చేకూర్చేలా పనిచేస్తానని పేర్కొన్నారు. తన సేవలను గుర్తించిన ప్రభుత్వానికి, కమిషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిషన్ సభ్యులు జిల్లా శంకర్, రాంబాబు నాయక్, మాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల రాంప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఉత్తం శ్రీనివాస్, మాల విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నిమ్మ బాబురావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

పినపాక,ప్రభాతవార్త,ఏప్రిల్ 27: మండలంలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం ఆయా పార్టీ గ్రామ,మండల అధ్యక్షుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఏడూళ్ళ బయ్యారం ఎక్స్ రోడ్ లో గల పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల మండల అధ్యక్షులు పగడాల సతీష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి సత్తిబాబు,పార్టీ సీనియర్ నాయకులు,తాజా,మాజీ బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులతో కలిసి పార్టీ జెండా ఆవిష్కరణ చేసి మిఠాయిలు పంచారు.కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని 23 గ్రామ పంచాయతీలలో పార్టీ గ్రామ అధ్యక్షులు స్థానిక కార్యకర్తలతో కలిసి బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు వాసు బాబు భవాని శంకర్ పొనుగోటి భద్రయ్య బుల్లిబాబు, బూర రమేష్,మల్లారం సర్పంచ్ ఇర్ప సాంబశివరావు సింగిరెడ్డిపల్లి సర్పంచ్ ముత్తేష్ రామకృష్ణ పూర్ణచంద్రరావు మోహన్ రావు కిరణ్ బాలకృష్ణ రమేష్ అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

కోట మైసమ్మ దేవాలయ షాపుల బహిరంగ వేలం

కారేపల్లి ఏప్రిల్ 27 ప్రభాతవార్త

సింగరేణి మండలం ఉసిరికాయల పల్లి పంచాయతీ పరిధిలో గల కోట మైసమ్మ దేవాలయ ప్రాంగణంలో గల దుకాణాల సముదాయానికి సంబంధించి ఈ నెల 29వ తేదీన ఆలయ ప్రాంగణంలో సంవత్సరం పాటు షాపుల నిర్వహణకు బహిరంగ వేలం నిర్వహించబడుతుందని దేవాదాయ శాఖ ఈవోవేణుగోపాలచార్యులు ఫౌండరీ ట్రస్ట్ చైర్మన్ హర్ష పట్టాభి రామారావు లు అన్నారు. కోట మైసమ్మ దేవాలయం వద్ద సోమవారం మాట్లాడుతూకోటమైసమ్మ అమ్మవారి దేవస్థానము, ఉసిరికాయలపల్లి గ్రామం, సింగరేణి మండలం, షాపుల లీజు ఒక సంవత్సరమునకు 01052026 తేదీ 30042027 వరకు ఇవ్వనున్నట్లు తెలిపారు దీనికి సంబంధించి ఈనెల. ఏప్రిల్ 29బుధవారం మధ్యాహ్నం 200 లకు బహిరంగ వేలంపాట దేవస్థాన ప్రాంగణంలో నిర్వహించబడును. ఆసక్తిగలవారు డిపాజిట్ చెల్లించి పాటలో పాల్గొనాలని కోరారు.ఈ బహిరంగ వేలం దేవాదాయ ధర్మదాయ శాఖ చట్టం 30/87 ప్రకారం కమిషనర్, దేవాదాయ శాఖ, హైద్రాబాద్ ఆమోదపు ఉత్తర్వులు లోబడి నిర్వహిస్తారన్నారు.ఈ వేలంపాటలో పాల్గొనువారు ముందుగా డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొనవలసి ఉంటుందన్నారు. షాపు నెం.1,2,3,4,5,6 మరియు 7 షాపులను నెల కిరాయికి బహిరంగ వేలంపాట ద్వారా ఇస్తారన్నారు. పై షాపులకు లైసెన్స్ కాలపరిమిది 12 నెలలు మాత్రమే. ఉంటుందని తెలిపారు.షాపు కిరాయి 12 నెలలకు అయ్యే మొత్తం సొమ్ములో డిపాజిట్ నగదు పోను మిగిలిన నగదు వేలంపాట ముగిసిన వెంటనే చెల్లించి తగు రశీదు పొందవలయును. లేనియెడల పాట రద్దుపరిచి హెచ్చు పాటాదారుడు అప్పటివరకు కట్టిన పైకం దేవస్థానం నిధులకు జమకట్టి తిరిగి వేలంపాట నిర్వహిస్తానన్నారు.

6. హెచ్చు పాట దారులు తమ సొంత ఖర్చులతో రూ100/ నాన్ జ్యూడిషియల్ స్టాంప్ పేపర్ పై లీజ్ డీడ్ అగ్రిమెంట్ వ్రాసి రిజిస్ట్రేషన్ చేయవలెను. ఇద్దరు సాక్షి సంతకములు విధిగా చేయవలెను.

మండలంలో ఎరువుల దుకాణాల బంద్

కారేపల్లి ఏప్రిల్ 27 ప్రభాతవార్త

సింగరేణి మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో నడుపుతున్న ఎరువుల దుకాణాలు సోమవారం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు చేపట్టిన బందు విజయవంతమైంది. డీలర్ల సమస్యలతో పాటు రైతుల ప్రయోజనాలే

ధ్యేయంగా ఈ నిరసన చేపట్టినట్లు డీలర్ల సంఘం నాయకులు తెలిపారు. బంద్ కారణంగా మండలంలోని దుకాణాలన్నీ మూతపడటంతో వ్యవసాయ కార్యకలాపాలపై ప్రభావం పడింది. ఈ సందర్భంగా డీలర్లు మాట్లాడుతూ.. ఎరువుల సరఫరాలో రవాణా ఛార్జీల భారం తమపై పడకుండా ప్రభుత్వమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కంపెనీలే నేరుగా దుకాణాలకు సరుకును సరఫరా చేయాలని, అదనపు కిరాయిల భారం లేకుండా చూడాలని కోరారు. ప్రధానంగా ఎరువుల కొనుగోలుకు కంపెనీలు లింకులు విధించడం వల్ల అటు రైతులు, ఇటు డీలర్లు ఆర్థికంగా నష్టపోతున్నారని విమర్శించారు. లింకులు లేకుండా ఎరువులను అందుబాటులో ఉంచాలని, సీజన్కు సరిపడా నిల్వలను ప్రైవేట్ దుకాణాలకు సరఫరా చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎరువుల డీలర్లు సురేందర్ మనీ యార్ సీతారాములు బి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ అభివృద్ధిలో బిఆర్ఎస్ పార్టీ కీలక పాత్ర.

ఏన్కూరులో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వాసిరెడ్డి వెంకటేశ్వరరావు.

ఏన్కూరు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :

తెలంగాణ అభివృద్ధిలో బిఆర్ఎస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వాసిరెడ్డి వెంకటే శ్వర రావు పేర్కొన్నారు.మండల వ్యా ప్తంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా..ఆ పార్టీ నా యకులు..కార్యకర్తలు పార్టీ జెండాలను ఆవిష్కరించారు.ఈ నేపథ్యంలో మం డల కేంద్రమైన ఏనుకూరులోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల అధ్యక్షుడు వాసిరెడ్డి వెంకటేశ్వరరా వు తోపాటు..బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కలిసి జెండాను ఆవిష్కరించి..కేక్ కట్ చేసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వాసిరెడ్డి వెంకటేశ్వరరావు మాట్లాడు తూ..రాబోయే ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖా యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.బిఆర్ఎస్ పార్టీ తెలంగాణలో తిరుగు లేని శక్తిగా మారిందని ఆయన అన్నారు.అభివృద్ధి..సంక్షేమం..అనే పదాలకే కొత్త భాష్యం చెబుతూ దేశానికి మార్గదర్శకంగా నిలిచిందని ఆయన అన్నా రు.రాజకీయ పార్టీల ఆవిర్భావం ప్రస్తుత పరిస్థితుల్లో కులాల కోసం..మతాల కోసం..సామాజిక వర్గాల కోసం..చివరి మజిలీ అధికార కోసం..వీటికి పూర్తి భిన్నంగా నాలుగు కోట్ల ప్రజల దశాబ్దాల ఆకాంక్ష కోసం పుట్టిన ఏకైక పార్టీ తె లంగాణ రాష్ట్ర సమితి ఆయన అన్నారు.మాజీ సీఎం కెసిఆర్ నాయకత్వం లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనతో పాటు..రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి దేశానికి ఆదర్శన పాలన అందించారని ఆయన అన్నారు.ప దవి త్యాగ పునాది మీద తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు ఆకాంక్షతో 2001 ఏప్రి ల్ 27వ తేదీన తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భావించిందని ఆయన అ న్నారు.రాజకీయ ప్రక్రియ ద్వారానే తెలంగాణ వస్తుందని బలంగా నమ్మిన కె సిఆర్..అదే విజన్ తో 13 ఏళ్ల పాటు ఉద్యమాన్ని ముందుకు నడిపించారని ఆయన అన్నారు.26 ఏండ్ల ప్రస్థానంలో 13 ఏండ్లు ఉద్యమ పార్టీగా..ఆ తరు వాత పది ఏండ్ల పాలక పార్టీగా ఎన్నో చారిత్రక ఘట్టాలకు..అభివృద్ధి నమూ నాకు వేదికగా నిలిచింది బిఆర్ఎస్ పార్టీ అని ఆయన అన్నారు.కెసిఆర్ రథ సారథిగా అనంతరం స్వరాష్ట్ర సాధన కొరకై ఏర్పడిన టిఆర్ఎస్ పార్టీ తెలం గాణ రాష్ట్రం సాధించుకొని..ఇటు సంక్షేమములోనూ..అటు అభివృద్ధిలోనూ దేశం లోని అన్ని రాష్ట్రాల కంటే అగ్ర గామిగా నిలపడం అనేది గొప్ప విషయ ము అని ఆయన అన్నారు.ఈ కార్య క్రమంలో శ్రీ రాంగిరి గ్రామపంచాయతీ సర్పంచ్ జారా సాంబయ్య,మాజీ సర్పంచ్ గుగులోతు ప్రసాద్,మేడిపల్లి గ్రా మపంచా యతీ ఉపసర్పంచ్ శివ,బిఆర్ఎస్ మండల నాయకులు అజ్మీర రై లు,పొన్నం హరికృష్ణ,గడ్డం వెంకటేశ్వర్లు,కొంటూ సాంబయ్య,ఇంజం దేవదా స్,కూరాకుల వెంకటేశ్వర్లు,చిట్టిమోతుల నరసింహారావు,చీట్ కోటేశ్వరరావు, ముదిగొండ నాగేశ్వరరావు,వినోద్,సుధాకర్ బాబు,రవి,కార్తీక్, వీరభద్రం,పుల్ల య్య,బుల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

పెట్రోల్, డీజిల్ కోసం వాహనదారులు బంక్ వద్ద నిరీక్షణ

నేలకొండపల్లి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:

పశ్చిమ ఆశయాలో నెలకొన్న యుద్ధం కారణంగా బంక్ లకు పెట్రోల్,

డీజిల్ సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడింది. నేలకొండపల్లి మండలంలో ఉన్న నాలుగు బంక్ లలో పెట్రోల్, డీజిల్ కొరత ఏర్పడింది. దీంతో మండ ల కేంద్రమైన నేలకొండపల్లి లో గల రెండు బంక్ లలో ఒక బంక్ లోను, అమ్మగూడెం, తిరుమలాపురం, చెరువు మాదారం గ్రామాల వద్ద గల బంక్ ల వద్ద నో స్టాక్ బోర్డులు ఏర్పాటు అయ్యాయి. దీంతో నేలకొండపల్లి లోని ఓ పెట్రోల్ బంక్ వద్ద సోమవారం పెట్రోల్, డీజిల్ కోసం వాహదారులు పోటీ పడుతూ గుంపులుగా చేరటం కనిపించింది. కొంత మంది వాహనదారులు పెట్రోల్, డీజిల్ కోసం క్యాన్లు, కాళీ బాటిల్స్ తో గంటల కొద్ది నిరీక్షి ంచారు.

మండల వ్యాప్తంగా ఫెర్టిలైజర్, సీడ్స్ పెస్టిసైడ్స్ దుకాణాల బంద్.!

తిరుమలాయపాలెం,ఏప్రిల్ 27(ప్రభాత వార్త)

ఎరువుల కంపెనీల నిబంధనలు, లింక్ ఉత్పత్తుల విక్రయాల ఒత్తిడిని నిరసిస్తూ, సోమవారం మండల వ్యాప్తంగా అన్ని దుకాణాలను బంద్ చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జిల్లా ఫెర్టిలైజర్ షాప్ రాష్ట్ర అసోసియేషన్ పిలుపు మేరకు, ఎరువులు మరియు ఫెర్టిలైజర్ షాపుల బంద్ నిర్వహించామని, అలాగే మండల కేంద్రంలో మోటార్ సైకిల్ ర్యాలీతో ప్రదర్శన నిర్వహించమని తెలిపారు. మండల డీలర్ల సంఘం అధ్యక్షులు చల్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఎరువులు, పురుగు మందుల విషయంలో ఏదో ఒక లింకు పెట్టడాన్ని స్వస్తి పలకాలని ఆయన డిమాండ్ చేశారు. కంపెనీ లు అవలంబిస్తున్న విధానం తో రైతులపై అధిక భారం పడుతుందని, ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డీలర్లు హనుమారెడ్డి, వీరేశం ఎస్ కే మేర మహేష్, వడ్లమూడి వినయ్, కట్టా సుధాకర్, మల్లయ్య, ఉన్నం శ్రీనివాస్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ కమ్యూనిస్టు చింతలపూడి కృష్ణయ్య.!

సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు.

తిరుమలాయపాలెం,ఏప్రిల్ 27(ప్రభాత వార్త)

తుది శ్వాస వరకు నమ్మిన సిద్ధాంతం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జెండాను బట్టి పార్టీ ఎదురుదెలకు ఎంతో కృషి చేసిన కామ్రేడ్ చింతలపూడి కృష్ణయ్య అనారోగ్యంతో మృతి చెందడం సిపిఐ పార్టీకి తీరలోని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు అన్నారు. మండల పరిధిలోని ఎర్రగడ్డ గ్రామంలో చింతలపూడి కృష్ణయ్య సంతాప సభలో సిపిఐ జిల్లా నాయకులు పాల్గొని కృష్ణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా భాగం హేమంతరావు మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతం కోసం తుది శ్వాస వరకు చింతలపూడి కృష్ణయ్య సిపిఐ పార్టీ ఎదుగుదలకు కృషి చేశారని పేద ప్రజల సమస్యల కోసం ఎన్నో పోరాటాలు చేశారని ఆయన అన్నారు. చింతలపూడి కృష్ణయ్య ఆశయాలను నెరవేర్చేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సిపిఐ రాష్ట్ర రైతు సమితి సభ్యులు మహమ్మద్ మోలానా, ఆంధ్రప్రదేశ్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ప్రసాద్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు దంతాల బాలరాజు, సిపిఐ మండల కార్యదర్శి బత్తుల రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేడు రైతుల పక్షాన జరిగే ధర్నాను జయప్రదం చేయండి.

బిఆర్ఎస్ నాయకులు బిల్లగిరి ధనుంజయ్...

తిరుమలాయపాలెం ఏప్రిల్ 27 (ప్రభాత వార్త)

అధికార పార్టీకి చెందిన నాయకుల పైరవీలతో అధికారులు ఏకపక్షంగా వ్యవహరించి రైతున తీరని అన్యాయం చేస్తున్నారని బిఆర్ఎస్ నాయకులు బిల్లగిరి ధనుంజయ్ విమర్శించారు. పిండిప్రోలు గ్రామంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల వద్ద నేడు రైతుల పక్షాన, ప్రతి రైతుకు సమన్యాయంగా కొనుగోలు చేయాలని, సమన్యాయంగా గోనె సంచులు అందించాలని డిమాండ్ చేస్తూ ధర్నాను నిర్వహిస్తున్నామని ధర్నాలో మండల వ్యాప్తంగా అఖిలపక్ష నాయకులు, రైతులు పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని, ప్రజల పండించిన ప్రతి గింజను మద్దతు ధరతో కొనుగోలు చేసే వరకు మా పోరాటం కొనసాగుతుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెట్టెలపాడు బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు చిర్రా కృష్ణయ్య, మండల నాయకులు, ఉప సర్పంచ్ నారాయణ, వార్డు సభ్యులు అంగడి నరేష్, తుర్రికొండ వెంకటనారాయణ, ఎల్లే ఉప్పలయ్య, ఎల్లే కోటయ్య బిల్లగిరి వెంకటేశ్వర్లు, అంబడిపూడి రంగారావు, తోర్రికొండ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మద్దులపల్లి లో మల్లెబోయిన మల్లమ్మ మృతి

నివాకులర్పించిన సర్పంచ్ నాగమణి ఉపసర్పంచ్ గడ్డం వెంకటేశ్వర్లు

బాధిత కుటుంబానికి రూ.౫౦౦౦ ఆర్థిక సహాయంగా అందజేసిన సర్పంచ్ నాగమణి

కామేపల్లి, ఏప్రిల్ 27 (ప్రభాతవార్త):

కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామం లో మల్లెబోయిన మల్లమ్మ అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు.ఆమె మృత దేహం పై సర్పంచ్

పడిగ నాగమణి, ఉప సర్పంచ్ గడ్డం వెంకటేశ్వర్లు,బిఆర్ఎస్ మండల నాయకులు కాట్రాల రాంబాబు, సామ మోహన్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు.మల్లమ్మ మృతి పట్ల సంతాపాన్ని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.సర్పంచ్ నాగమణి రూ.5000 ను కుటుంబ స భ్యులకు ఆర్థిక సాయం గా అందజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కాట్రాల మల్లయ్య, సామ రామిరెడ్డి,వార్డు సభ్యులు జనపతి వీరన్న,కాట్రల కోటయ్య, కడారి సైదులు,కొమ్మినబోయిన బిచ్చాలు, మల్లెబోయిన వీరన్న,మల్లెబోయిన వెంకటే శ్వర్లు,నూకల రాములు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...

కూసుమంచి, ఏప్రిల్ 27 (ప్రభాతవార్త) :

ఎత్తిన జెండాను దించకుండా పట్టుదల, నిబద్ధతతో ప్రయాణం చేసి, ఎన్నో కుట్రలు, కుతంత్రాలను ఎదుర్కొని, గమ్యాన్ని ముద్దాడి, సాధించిన స్వరాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపిన ఉద్యమ వీరుడు కేసీఆర్ సారథ్యంలో పురుడు పోసుకున్న బీఆర్ఎస్ పార్టీ 25 వసంతాలు

పూర్తిచేసుకుని 26వ వసంతంలోకి అడుగిడుతున్న సందర్భంగా పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల కేంద్రమైన కూసుమంచిలో సోమవారం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ మిఠాయిలు పంపిణీ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఆసిఫ్ పాషా, నాయకులు మల్లిడి వెంకటేశ్వరరావు, బారి రమేష్, ఆడెపు సతీష్, కక్కిరేణి వీరస్వామి, మక్కపల్లి రామకృష్ణ, మంద నాగులు, ఆడెపు వెంకటేష్, అబ్బుల్ అజీజ్, దామళ్ళ ఉపేందర్, గొల్లపూడి శ్రీను, కందుల వెంకన్న, బుర్ర శ్రీను, కొక్కిరేణి గోపి, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రాజుపేటబజార్లో ఘనంగా జెండా పండుగ..

కూసుమంచి, ఏప్రిల్ 27 (ప్రభాతవార్త) :

తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమ పార్టీగా వెలుగొందుతున్న బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండలంలోని రాజుపేట బజార్ గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. సోమవారం సర్పంచ్ భూక్యా శిరీష, ఆమె భర్త రవి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు పార్టీ జెండాను ఆవిష్కరించి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ భర్త రవి మాట్లాడుతూ రానున్న రోజులు బీఆర్ఎస్ వే నని అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పండించిన పంట అమ్ముకునే పరిస్థితి రాష్ట్రంలో నేడు లేదని అన్నారు. ఇప్పటికే గ్రామస్థాయినుంచి రాష్ట్రస్థాయి వరకు ప్రజలలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పై తీవ్రమైన వ్యతిరేకత ఉందని, తేటతెల్లం అవుతుందని అన్నారు. గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీని మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సారథ్యంలో బలోపేతం చేయడమే లక్ష్యంగా పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొలిశెట్టి శ్రీనివాస్, ఉపసర్పంచ్ జవ్వాజి మోనికసీతరాములు, ఇరుగు మైసులు, బీఆర్ఎస్ వార్డు సభ్యులు, గ్రామస్తులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పలు శుభకార్యాలలో మల్లిబాబు యాదవ్ దంపతులు

కామేపల్లి, ఏప్రిల్ 27 (ప్రభాతవార్త):

కామేపల్లి మండలం కొమ్మినేపల్లి పంచాయతీ ఉప సర్పంచ్ మేకల మల్లిఖార్జున రావు నాగలక్షి ్మ దంపతుల కుమారుడు మేకల ముత్తయ్య శైలజ (ఖమ్మం రూరల్ మండలం గుర్రాలపాడు గ్రామానికి చెంది నచంద్రకాని నాగయ్య,నీలమ్మ ల కూతు రు) వివాహ నిశ్చయ తాంబూలాల కార్య క్రమంలో,గుర్రాలపాడు గ్రామానికి చెందిన తీగల వెంకటేశ్వర్లు సుశీల

ల మనవ రాలు కీర్తి ప్రియశ్రీ, ఒణీల అలంకరణ వేడుక, మనవడు విగ్నేష్ కు పంచ కట్టు వే డుకలు గుర్రాలపాడు గ్రామంలో ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమాలలో కామేపల్లి మాజీ జెడ్పిటిసి మేకల మల్లిబాబు యా దవ్ అన్నపూర్ణ దంపతులు పాల్గొని అక్షి ంతలు వేసి నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని చిరంజీవులను ఆశీర్వదించా రు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి షేక్ ఫతే మహమ్మద్, ఏదులా పురం కౌన్సిలర్ బుర్ర మహేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు తోటకూరి శివయ్య, గుజ్జర్లపూడి రాంబాబు, ధనియాకుల హనుమంతరావు, ధనియాకుల మాధవరావు, కొమ్మినేని శ్రీనివాసరావు, మేకల మహేష్,బాదావత్ నాగరాజు, తీగల నాగ రాజు,ధనలక్షి ్మ,కడారి వెంకటేశ్వర్లు లక్షి ్మ, షేక్ రబ్బానీ పాషా, మేకల లక్షి ్మనారాయణ,దేరంగుల రామారావు,ధరావత్ లా లు,బండి ఎల్లయ్య, దేరంగుల తిరపయ్య, బొప్పాల వెంకటప్పయ్య, దొడ్డ శ్రీను,శీలం పుల్లయ్య,చల్ల మల్లయ్య, జక్కంపూడి వెంకటేశ్వర్లు,పాటిబండ్ల ప్రసాద్,బానోత్ రామా, తురక బిక్షం,మంజుల వెంకన్న, బుర్ర ఆశోక్, బొల్లం నాగయ్య, కర్లపాటి భద్రకాళి, బొల్లం వెంకటేష్,తీగల శివరాం, వెంకన్న,సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదం.. రైతుల మొక్కజొన్న పంట దగ్ధం..

కొణిజర్ల ఏప్రిల్ 27ప్రభాత వార్త :

మండల కేంద్రమైన కొణిజర్లలో సోమవారం నాడు పొలాల్లో అగ్ని ప్రమాదం సంభవించి పలువురు రైతుల మొక్కజొన్న పంట,కంకులు కాలి బూడిదైనాయి. గుర్తు తెలియని వ్యక్తులు మొక్కజొన్న దంటుకు పెట్టడంతో మంటలు ఎగిసిపడి పొలాల్లో ఉన్న రైతులకు సంబంధించిన మొక్కజొన్న కంకులు దగ్ధమయ్యాయి.. కొమ్మిన్ని సుధాకర్ కు చెందిన 25 క్వింటాళ్ల కంకులు, సామినేని అనంతరాములు కు చెందిన 25 క్వింటాళ్లు, ఒడ్డ రాములు బొడ్డు రాములకు చెందిన 20 క్వింటాళ్లు కాలిపోవడమే కాక.పొలాల్లో ఉన్న మోటార్ పైపులు, సాగునీరు సరఫరా చేసే పైపులు కాలిపోయాయి.. ఫైర్ ఇంజన్, సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేసింది. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కష్టం చేసి పండించిన పంట చేతికి వచ్చిందనుకునే సమయంలో అగ్ని ప్రమాదం సంభవించి నష్టాన్ని చవిచూడడం జరిగిందని. ప్రభుత్వం ఆదుకోవాలని కోరినారు.

కామేపల్లి లో ఘనంగా బిఆర్ఎస్ పార్టీఆవిర్భావ దినోత్సవ వేడుకలు

పతాకాన్ని ఆవిష్కరించిన కన్నమాల రాంబాబు

కామేపల్లి, ఏప్రిల్ 27 (ప్రభాతవార్త):

మండల కేంద్రమైన కామేపల్లిలో గ్రామ శాఖ ఆధ్వర్యంలో సోమవారం

బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘ నంగా నిర్వహిం చారు.వేడుకలను పుర స్కరించుకొని గ్రామ శాఖ అధ్య క్షులు కన్నమాల రాంబాబు పార్టీ పతాకాన్ని ఆవిష్కరి ంచారు. వేడుకల విశిష్టతను వివరించా రు.తెలంగాణ తొలి సీఎం, పార్టీ అధినేత కెసిఆర్ హయంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని పార్టీ శ్రేణులతో పాటు ప్రజలకు వివరించారు.పండుగ వాతావరణం లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ మండల మాజీ అధ్యక్షులు అంతోటి అ చ్చయ్య,మండల నాయకులు అజ్మీర రాజు, జల్లి రాములు,ముత్తిబోయిన రా మ్మూర్తి,అజ్మీర కుమార్,బుయ్యని వినయ్, మంచాల వెంకన్న,ఎస్ కే పాషా,గంట సంపత్,కురం సుధాకర్,ఆరుద్ర బ్రహ్మం. ఏర్పుల చందు,గండమాల రమేష్,దోమ ల బాల శౌరి,రమేష్,బద్రు, చిప్పలపల్లి, మంద్రు పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

అజీమ్ ప్రేమ్ జీ యూనివర్సిటీకి.. గిరిజన గురుకుల విద్యార్థి..స్వచ్ఛత

కొణిజర్ల ఏప్రిల్ 27ప్రభాత వార్త :

తనికెళ్ళలోని తెలంగాణ గిరిజన గురుకుల సంక్షేమ డిగ్రీ కళాశాలలో మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని పాయం స్వచ్ఛత"కు అజీమ్ ప్రేమ్ యూనివర్సిటీ బెంగళూరు నందు ఎంఏ ఎడ్యుకేషన్ నందు సీటు రావడం జరిగింది.. అందుకు కళాశాల గర్వకారణ మని,ప్రిన్సిపాల్ కె రజనీ సోమవారం నాడు ఓ ప్రకటన లో తెలిపి. విద్యార్థులు ఉన్నతంగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకొని, కళాశాలకు, సమాజానికి మంచి పేరు తేవాలని సూచించారు. అభినందనలు తెలిపిన వారిలో వైస్ ప్రిన్సిపాల్ బి రాజేశ్వరి,కో ఆర్డినేటర్లు డాక్టర్ ఐశ్వర్య, దీప్తి, పలువురు అధ్యాపకులు ఉన్నారు.

ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన ఘనత తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ దే

జిల్లా నాయకులు మూడు కృష్ణ ప్రసాద్

కామేపల్లి, ఏప్రిల్ 27 (ప్రభాతవార్త):

ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన ఘనత తెలంగాణ తొలి సీఎం కెసిఆర్ దేనని బి ఆర్ఎస్ జిల్లా నాయకులు మూడు కృష్ణ ప్రసాద్ నాయక్, కొమ్మినేపల్లి మాజీ సర్పంచ్ మూడు దుర్గాజ్యోతి, మండల నాయ కులు ఆదూరి ప్రసాద్ అన్నారు.కామేపల్లి మండలం పండితాపురం,రుక్కి తండాలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడు కలను సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ పతాకాన్ని ఆవి ష్కరించారు.అనంతరం వారు మాట్లాడా రు.దశాబ్దానికి పైగా అలుపెరగని పోరాటం చేసి తెలంగాణ సాధనలో ప్రజలం దరినీ ఏకం చేసి స్వరాష్ట్రాన్ని సాధించిన గొప్పతనం కెసిఆర్ దే అన్నారు.ఈ కార్యక్ర మంలో రుక్కితండ మాజీ సర్పంచ్ లాకావత్ భీమా, పాలె మధు, వాంకుడోత్ లాలు, కిషన్,ధరావత్ నాగేశ్వరరావు, ఆదూరి శ్రీనివాసరావు,ఆదూరి సత్యవతి,ఆదూరి రాంబాయి పాల్గొన్నారు.